என்பன இளங்கோவடிகள் சிலப்பதிகாரத்தொடக்கத்தே கூறியருளிய வாழ்த்துரைகளாம். திங்களையும் ஞாயிற்றையும் மழையையும் ஆசிரியர் இவற்றிற் போற்றியிருக்கின்றார். நூல் தொடங்கிய வாசிரியர் ஏனைய நூலாசிரியர்களைப் போல வழிபடு கடவுளையோ ஏற்புடைக் கடவுளையோ போற்றுதலின்றித் திங்கள் முதலிய மூன்றினையும் வாழ்த்தியிருத்தல் சிந்திப்பதற் குரிய தொன்றாகின்றது. இவற்றை யடுத்துப்புகாரினையும் ஆசிரியர் போற்றியிருப்பரேனும் புகார்க்காண்டம் தொடங்கிய வாசிரியர் முதலிற் புகாரைப் போற்றியிருத்தல் பொருத்தமேயென அதனைக்கொள்ளலாம். ஆனால் திங்களையும், ஞாயிற்றையும், மழையையும் ஆசிரியர் போற்றக் காரணம் யாதாகவிருந்திருக்கலாம். இவ்வாறு வாழ்த்தித் தொடங்குவது அடிகள் கால இலக்கிய வழக்கெனக் கொள்ளலாமோவெனின் அங்ஙனங் கொள்ளுதலும் குறைபாடுடையதாகவே தோன்றுகின்றது. ஏனெனில் இவர்காலத்தெழுந்த மணிமேகலையுள் இம்முறை காணப்படவில்லை. சிலம்பிற்குக் காலத்தால் முந்திய நூலாகிய திருக்குறளின்கண் இம்மூன்றும் போற்றப்படவில்லையாயினும் வானம், நீத்தார், அறம் ஆகிய மூன்றும் போற்றப்பட்டிருக்கின்றன. ஏற்புடைக் கடவுளாக ஆதிபகவனையும் ஆசிரியர் போற்றியிருத்தல் ஈண்டு நினைவுகொள்ளல் தகும். திருக்குறள், சிலம்பு ஆகிய நூல்களுள் போற்றும் முறையில் ஒப்பிருக்கின்றது; போற்றப்பட்ட பொருள்களில் வேறுபாடு இருக்கின்றது. மணிமேகலையுள் இவற்றின் அடிச்சுவடுதானும் காணப்படவில்லை. எனவே சங்ககால வாழ்த்து முறை இக்கால முறையினும் வேறுபட்டதென்பதும் சங்ககாலப் பிற்பகுதியிலேயே போற்றப்படும் பொருள்களில் கருத்து வேறுபாடு தோன்றத்தொடங்கியதென்பதும் அறியப்படும். திருவள்ளுவர் ஆதிபகவனோடு வானத்தையும், நீத்தாரையும், அறத்தையும் போற்ற இளங்கோவடிகள் திங்கள், ஞாயிறு, மழை ஆகிய மூன்றினையும் போற்றியிருத்தல் கொண்டு இதனைத் தெளிதல்தகும். இங்ஙனங் கருத்து வேறுபாடு கொளற்குரியதாக விருந்தது எது?

புறத்திணையியலுள் தொல்காப்பியர் பாடாண்டிணையை விளக்குமிடத்துக்

கொடிநிலை கந்தழி வள்ளி யென்ற
வடுநீங்கு சிறப்பின் முதலன மூன்றும்
கடவுள் வாழ்த்தொடு கண்ணிய வருமே

எனக் கூறியிருக்கின்றார். கொடிநிலை, கந்தழி, வள்ளி ஆகிய வாழ்த்துக்கள் மூன்றும் கடவுள் வாழ்த்துடனேயோ கடவுள் வாழ்த்துப்போலவோ வருமென்பதாம். கொடிநிலை, கந்தழி, வள்ளி ஆகிய மூன்றிற்கும் பொருள் கோடலில் உரையாசிரியர்களிடையே கருத்து வேறுபாடு நிரம்ப விருந்திருக்கின்றது. இக்கருத்து வேறுபாடு நூலாசிரியர்களிடையும் நிலவிய காரணத்தாற்றான் போற்றப்படும் பொருள்களில் வேறுபாடு தோன்றிற்று. ஆசிரியர்இளங்கோவடிகள் இவற்

றிற்கு ஒருவகையிற் பொருள்கண்டார். கொடிநிலையாவது மேகம். மின்னற் கொடி தோன்றுதற்கிடமாயுள்ளது என்னும் பொருளையுடையது. கந்தழி-பற்றுக் கோட்டினை யழிப்பது-தீ. ஈண்டு ஞாயிறு ஆயிற்று. வள்ளியாவது தண்மைமிகுந்த ஒளியை வழங்கும் திங்கள். எனவே வானையும், ஞாயிற்றையும் வளர்மதியையும் கடவுள் வாழ்த்தினையொப்ப வாழ்த்தித் தொடங்கினர் அடிகளார் தமது நூலை. ஆகவே அடிகளார் வாழ்த்திய முறை தொல்காப்பியர் கண்ட முறையே என்பதறியப்படும்.

திருவள்ளுவர் ஏற்புடைக் கடவுளைப் போற்றியிருத்தலின், அடிகளும் ஏற்புடைக்கடவுளைப் போற்றியிருப்பர் என்பார்க்கும் ஏற்கும் வகையில் அடிகளார் வாழ்த்தினையமைத்திருக்கும் நயம் அறிந்து மகிழ்வதற்குரியதொன்றாம். சோழர்கள் சூரிய குலத்தைச் சேர்ந்தவர்களென்பதும் பாண்டியர்கள் சந்திர குலத்தைச்சேர்ந்தவர்களென்பதும்அனைவரும் அறிந்த செய்திகளாம். சேரர்கள் எக்குலத்தைச் சேர்ந்தவர்கள் என்பதை யறியச் சான்றுகள் கிடைக்கவில்லையாயினும் வான்வழி வந்தவர்கள் அவர்கள் எனக்கொள்ளல் தகும். வானவர்கள் என நூல்களுள் அவர்கள் வழங்கப் படுதலானும், வான் இடையறாது கருணை புரியும் நாடு அவர்களுடைய தாதலானும் சேரர்களை வான்வழி வந்தவர்கள் எனக் கொள்ளலாம். எனவே ஞாயிறும், மதியும் முறையே சோழர்க்கும் பாண்டியர்க்கும் தெய்வமானாற் போல மழைசேரர்க்குத்தெய்வமாயிற்று. எனவே ஏற்புடைக் கடவுளாக முடியுடை மூவேந்தரின் குல முதல்வர்களாகிய ஞாயிறு, திங்கள், மழை ஆகியவற்றை ஆசிரியர் கொண்டு வாழ்த்தியிருக்கின்றார் என்று கொள்ளல் தகும். இப்பொருட்குச் செய்யுள் நின்றாங்கே பொருள் கொள்ளலாம். "திங்களைப் போற்றதும்" —கொங்கலர்தார் என்பதற்கு வேப்பந்தார் எனவும் சென்னி என்பதற்கு முடியெனவும் பொருள்கொண்டு இதனைப் பாண்டியர்க் காக்கலாம். "ஞாயிறு போற்றுதும்"-இதனைச் சோழர்க்காக்கலாம். "மாமழை போற்றுதும்"— நாமநீர் வேலியுலகு என்பதற்குச் சேர நாடெனவும்அவன்என்பதற்குச் சேரன் எனவும் பொருள்கொண்டு இதனைச் சேரர்க் காக்கலாம். அவன் என்பது சேரனைச் சுட்டுமோவெனின் நாமநீர் வேலியுலகுஎனச்சேரநாட்டைமுற்கூறினமையின் சுட்டுமெனக் கொள்க. எனவே குலமுதல்வர் மூவரையும் ஆசிரியர் போற்றியிருக்கும் அழகு இதனான் அறியப்படும்.

நூல் நுதலிய பொருளை அல்லது காண்டங்களின் உட்பொருளை முதற் செய்யுளிலேயே ஆசிரியர் குறித்துச் சென்றிருக்கின்றாரெனக்காட்டல் உரை மரபாகும்! "வானின் றிழிந்து" என வருங் கம்பன் பாட்டில் ஏனைய காண்டங்களின் பொருளும் அமைந்திருப்பதாக உரையாசிரியர்கள் எடுத்துக் காட்டுவதனை ஈண்டு நினைவு கூர்தல் வேண்டும். இம் முறையே நோக்கின் மூன்று கண்டங்களின் உட்பொருளையும் வாழ்த்துக்கள் மூன்றிலும் ஆசிரியர் அமைத்திருக்குந் திறம் அறிந்து போற்றுதற்குரியதாகும். அரசியல் பிழைத்தோர்க்கு அறங் கூற்றாகுமென்பதும் உரைசால் பத்தினியை' உயர்ந்தோர் ஏத்துவர் என்பதும் ஊழ் வினை செய்தாரை வந்து உருத்தும் என்பதும் சிலம்பு நுதலிய பொருள்களாம். இவ்வறங்கள் மூன்றும் மூன்று காண்டங்களின் உட்பொருளாக அமைந்து கிடக்கின்றன. ஊழ்வினை யுருத்து வந்து ஊட்டும் என்பது புகார்க்காண்டம் நுதலியபொருளாகும். கோவலன் "வினைக் கடைக் கூட்ட வியங்கொண்டான் கங்குல்

கனை சுடர்க்கால் சியாமுன்" என ஆசிரியர் புகார்க்காண்டத்தி னிறுதியில் கூறுதல் இதனை வலியுறுத்தும்.

மதுரைக் காண்டத்தின் உட்பொருள் 'அல்லவை செய்தார்க்கு அறங் கூற்றும்' என்பதாம். இதனைப் பாண்டியன்

யானோ வரசன் யானே கள்வன்
மன்பதை காக்குந் தென்புலங் காவல்
என்முதற் பிழைத்தது கெடுக வென்னுயுள்

எனக்கூறி யிறந்தமையால் அறியலாம் தேவர்கள் புடைசூழக் கோவலன் விமானத்தில் வந்து கண்ணகியை யழைத்துச் சென்றமையும் செங்குட்டுவன் முதலியவரசர்கள் கண்ணகிக்குக் கோயில் எடுத்தமையும் பத்தினிப் பெண்டிரை மண்ணவரேயன்றி விண்ணவரும் போற்றுவர் என்பதை நினைவுறுத்தும். இதுவே வஞ்சிக் காண்டத்தின் உட்பொருளாம். எனவே மூன்று நீதிகளும் காண்டங்கள் மூன்றிலும் அமைந்திருத்தலை யறியலாம். திங்கள் மதுரைக் காண்டத்தையும் ஞாயிறு புகார்க் காண்டத்தையும் மழை வஞ்சிக் காண்டத்தையும் குறிக்குமாதலால் காண்டங்களின் உட்பொருள்களாகிய மூன்றினையும் இவ்வாழ்த்துக்களில் ஆசிரியர் குறித்திருக்கின்றார் எனக் கொள்ளல்தகும். எனவே நூல்நுதலிய பொருள்களை இவ்வாழ்த்துக்கள் மூன்றும் உணர்த்திடும் திறம் அறிந்து மகிழ் தற்குரியதாம்.

(தொடரும்)

தேவரின் கற்பனைத் திறம்

by

Vidwan M. P. Ramanatha Chettiar

Lecturer in Tamil

செந்தமிழ் மொழியிலுள்ள பெருங்காப்பியங்கள் ஐந்து. அவை சிந்தாமணி, சிலப்பதிகாரம், மணிமேகலை, குண்டலகேசி, வளையாபதி என்பனவாம். அவற்றுள் இன்றும் உள்ளவை முதலில்உள்ள மூன்றுமேயாகும். பின்னுள்ளவை இரண்டும் காலப்பகைவனால் கைக்கொள்ளப்பட்டன. இன்றுள்ள மூன்று காப்பியங்களுள்ளும் சிந்தாமணி காலத்தாற் பிந்தியதாயினும் சொற்பொருட் சுவையாலும், கற்பனைத் திறத்தாலும் மற்றைய இரு காப்பியங்களைக்காட்டிலும் மேம்பட்டு விளங்குவதாகும். இச்சிறப்பை உட்கொண்டே இந்நூல் காப்பியங்களுள் முதலாவதாக வைத்து எண்ணப்படுகின்றதுபோலும். இச்சிறப்பினை அறிதற்கு 'பானை சோற்றிற்கு ஒரு சோறு பதம்' என்னும் பழமொழிக்கேற்ப ஒரு செய்யுளை எடுத்துக்காட்டாகக் காண்போம்.

சிந்தாமணியை இயற்றிய ஆசிரியர் திருத்தக்க தேவர் என்பவராவர். விருத்தப்பாவினால் காப்பியம் புனையும் வழக்கத்தைத் தமிழ் மொழியில் முதன் முதலாகத் தொடங்கிவைத்தவரே இப்புலவர் பெருமானார்தாம். இவர் காலத்திருந்துதான் விருத்தப்பாவினால் நூல்கள் இயற்றுவது என்பது பெருவழக்காயிற்று. அதற்கு முன்பெல்லாம் ஆசிரியம், வெண்பாப் போன்ற முதற்பாக்களாலேயே நூல்களை யாத்துப் போந்தனர். காலத்தால் சிந்தாமணிக்கு முற்பட்டனவாகிய சிலப்பதிகாரமும், மணிமேகலையும் ஆசிரியப்பாக்களால் இயன்றிருத்தலும், சங்கப்புலவராகிய பெருந்தேவனார் பாரதத்தை வெண்பாவால் யாத்துள்ளமையும் இக்கருத்தை வலியுறுத்துவனவாகும். விருத்தப்பாவினால் காப்பியம்இயற்றும் வழக்கத்தைத் திருத்தக்க தேவர் தொடங்கிவைக்க, கம்பர் அதனை வளர்த்துவிட்டார். பின் வந்தோர் எல்லோரும் அம்முறையையே பின்பற்றினர். இதனால் திருத்தக்க தேவரை விருத்தப்பாவின் தந்தையென்றே கூறலாம். இவர்கட்கு மாறாகப் பிற்காலத்தில் பழைய வழக்கத்தை மேற்கொண்டு வெண்பாவிற் கதைநூல் புனைந்தவர் புகழேந்தி ஒருவரே. அவரும் அப்பாவில் வல்லவராயிருந்த காரணம்பற்றிப் போலும் அங்ஙனம் செய்தது!

இனித்தேவருடையகற்பனைத்திறத்தையும், சிந்தாமணியின் சிறப்பையும் ஒருங்கே விளக்கவல்ல செய்யுள் ஒன்றை ஈண்டுக்காண்பாம்:

சொல்லுதல் வன்மை இல்லாதவர் மிகச் சிறந்த பொருளையும் சாதாரணமாகச் சொல்லிச்செல்வர். ஆனால், அவ்வன்மையுடையோர் மிகச்சாதாரணமான பொருளையும் கற்போர்க்குக் கழிபேருவகை பயக்குமாறு மிகவும் சுவை ததும்பச் சொல்லுபவராவர். வல்லவனுக்குப் புல்லும் ஆயுதம் என்பது பழமொழியன்றோ!

சீவகன் ஒருமலையை அடைந்தான். அம்மலைமீது ஏறுவதற்கு ஒரு வழி இருந்தது. அது மலைமீது அமைந்த வழியாதலின் செல்லச் செல்ல மேலோங்கியே நின்றது. தலையிறக்க மென்பதே அவ்வழிக்கிருந்ததாகத் தெரியவில்லை. அவ்வழியைத் தேவர் எங்ஙனம் விளக்குகின்றார்? செல்வர் மனம் போல இருந்தது என்று விளக்கினார். செல்வர் மனம் எவ்வாறு இருக்கும்? அது செருக்குற்றிருக்கும்; இறுமாந்து மேல் நோக்கியே நிற்கும்; அது இவ்வுலகில் யாரையும் மதியாது; சொல்வதை அறிந்து சொல்லாது; சுற்றத்தார் என்றோ; நண்பர் என்றோ பார்க்காது; எப்பகையையும் வெல்லக் கருதுமேயன்றி, தன்பகை தன்னினும்

வலிதாயிற்றே, அதை வெல்வது யாங்ஙனம் என்று சிறிதும்சிந்தியாது; பகையை மட்டுமா, தீவினைக்கும் அஞ்சாது; தெய்வத்தையே மதித்துப் போற்றாது.

"செல்வம்வந் துற்ற காலைத் தெய்வமும் சிறிது பேணார்
சொல்வன அறிந்து சொல்லார்; சுற்றமும் துணையும் நோக்கார்;
வெல்வதே கருமம் அல்லால் வெம்பகை வலிதென் றெண்ணார் ;
வல்வினை விளைவும் பாரார்; மண்ணின்மேல் வாழு மாந்தர்."

என்று வல்லூர் தேவராசப்பிள்ளை செல்வர் இயல்பை நன்கு சித்திரித்துக் காட்டுதல் காண்க. இச்செல்வர் மனம் போல, மலைவழியும் தருக்குற்றுத் தலை நிமிர்ந்து ஓங்கிநின்றதென்பார், 'செல்வர் மனத்தின் ஓங்கி' என்று உவமை தந்து விளக்கினார்.

அங்ஙனம் உயர்ந்து சென்ற அம்மலை வழியின் இருபுறங்களிலும் உயர்ந்தோங்கிய மரங்கள் அடர்ந்து செறிந்திருந்தன. இருபக்கங்களிலுமுள்ள தழை செறிந்த மரக்கிளைகள் வழியின்மீது கூடாரமிட்டதைப் போன்று பின்னிக்கொண்டிருந்ததாலும், அவற்றின்மீது கருமுகில்கள் படர்ந்து கிடந்தமையாலும் அம்மலைவழி இருண்டு கிடந்தது. அவ்விருளை விளக்கப் புகுந்த ஆசிரியர், செல்வர் மனத்தைப் போல் ஓங்கிக் கிடந்தவழி, செல்வமில்லாத வறிய மக்களுடைய மனம் எத்துணை இருண்டுகிடக்குமோ, அத்துணை இருட்சியுற்றிருந்தது என்கின்றார். வழியின் இருள் மிகுதியை உணர்த்துவார்போன்று வறியவரின் மனநிலையை உணர்த்தும் திறம் மிகவும் பாராட்டத்தக்கதொன்றாகும்.

ஏழை மக்களின் மனம் எப்பொழுதும் தெளிவற்றே இருக்கும். 'இன்றைய உணவுக்கு என் செய்வோம்! நாளைய பொழுதைப் போக்குவதெப்படி' என்பதே அவர்கள் கவலை. கவலையுள்ளவனுக்குக் கற்கவும் இயலாது. அதனால்தான் பவணந்தியார் கற்கத்தகாதவர் வரிசையில் 'ஏழை'யையும் ஒருவனாக வைத்து எண்ணுகின்றார். "இன்றும் வருவதுகொல்லோ நெருநலும்-கொன்றது போலும் நிரப்பு" என்று ஏங்கும் ஏக்கத்திற்கிடையே கல்வி எங்ஙனம்சென்று ஏறும்? இருள்செறிந்த நெறியிலே ஒருவன் இயங்க இயலாமை போல, ஏக்கம் நிறைந்த நெஞ்சிலும் கல்வி ஏறாது என்பது பொருத்தமேயாகும். இத்தகைய மனவிருளை வழியிருளுக்கு உவமையாக்கி "திருவில் மாந்தர் நெஞ்சின் எல்லை இருளிற்றாகி" என்று உரைத்த நயம் எண்ணியெண்ணி இன்புறுதற்குரியது.

இனி, அவ்வழியின்மீது, அதன் பக்கங்களில் வளர்ந்து கவிந்துள்ள மரங்கள் தம் பூக்களிலிருந்து மகரந்தப் பொடிகளைச் சிந்தி, அவ்வழியிலுள்ள பள்ளம், படுகுழி, வெடிப்புகளையெல்லாம் நிரப்பியிருந்தன. அதனால் அவ்வழி பார்ப்பதற்கு இனிதாயும், மேடுபள்ளம் இல்லாததாயும் நடப்பதற்கு மெத்தென்றிருப்பது போன்றும் தோன்றிற்று. ஆனால் உண்மையில் அது நடப்போர்க்கு இன்பம் பயப்பதன்று. மகரந்தப் பொடிக்குள் மறைந்துள்ள அவ்வழியின் மூலமாக மலைமீது ஏறிச் செல்வோர், நல்ல இடமென நம்பித் தம் காலைவைத்த இடம் பள்ளமாகவோ, படுகுழியாகவோ அன்றி வெடிப்பாகவோ இருக்கலாம். அவற்றை மறைத்துள்ள மகரந்தப்பொடி மிகவும் நொய்யதாதலால் அது காலின் வன்மையைத் தாங்கலாற்றாது உள்ளமுழுந்தும். அப்பொழுது அங்கு வைக்கப்பட்ட காலும் பொதுக்கென்று பள்ளத்திற்குள் போம். அதுமட்டுமின்றி, அம்மகரந்தப்பொடிகள் ஒருநாளிலன்றிப் பற்பல நாட்களாகச் சிந்திப் படிந்திருப்பவையாதலின், அந்நாட்பட்ட மகரந்தப் பொடிக்குள் தேள், பூரான், நட்டுவக்காலி, பாம்பு முதலிய நச்சுப் பூச்சிகளும் பதுங்கி இருக்குமாதலின், அவற்றாலும் நடப்போர்க்கு ஆபத்து நேரலாம். இத்தகைய இடர்ப்பாட்டிற்கு எல்லாம்காரணமான வழியின் இன்னாமையை அதில் நடக்கும் பொழுதுதான் மக்கள் நன்கறிவர். பொருட்பெண்டிர் தம் புறத்தோற்றத்தால் இனிமையுடையார்போன்று தோற்றி அகத்தால் இன்னாமை பலவற்றையும் இயற்றுதல்போன்று, இவ்வழியும் புறத்தில் இனிமையுடையதுபோன்று பூந்தாது ஒழுகப்பெற்று, அகத்தில் இன்னாமை பலவற்றையும் அடக்கிக்கொண்டிருத்தலின், உண்மையிலேயே அவ்வழி

இனிமையுடையதன்று; தோற்றமாத்திரத்தால் இனிமை உடையது போன்று காட்சியளிப்பதே என்னுங்கருத்தால் "பூந்தாது இனிதின் ஒழுகி" என்றார்.

வழியின் ஒக்கத்திற்கும், இருட்சிக்கும் ஆசிரியர் ஒவ்வோருவமை கூறியதுபோல அதன் புறத்தினிமையும், அகத்தின்னுமையும் பயக்கும் இயல்பிற்கும் வெளிப்படையாக ஒருவமை கூறிற்றிலராயினும், "இனிதின்" என்னும் ஒப்புப் பொருள் உணர்த்தும் இன்னுருபின்மூலம் உவமையை விரித்துரைத்துக்கொள்ளுமாறு கற்போர்க்கே விட்டிருக்கும் குறிப்பு, உய்த்துணர்ந்து மகிழ்தற்கு உரியதாம். என்னே ஆசிரியரின் சுருங்கக் கூறி விளங்கவைக்கும் மாண்பு!

இங்ஙனம் ஒங்கியும், இருண்டும், இனிதாதல்போன்று பூந்தாது ஒழுகப்பெற்றும் அமைந்துள்ள வழி மலைமீது செல்வதாதலின், அது நேராக அமைந்திருக்கவில்லை; வளைந்து வளைந்து சென்றது. அதனோடு ஆங்காங்கே செடிகொடிகளும் புதர்களும் மண்டி வழியை வேறு மறைத்திருந்தன. பாம்பிற்குக் கொல்லுங் குணமும், வளைந்தும் மறைந்தும் செல்லும் வழக்கமும் உண்டு. அங்ஙனமே இவ்வழியும் தன்னில் நடப்பார்க்குக் கொல்வது போன்ற துன்பத்தைச் செய்தலோடு, வளைந்தும் மறைந்தும் செல்லும் இயல்பினதென்பார், "கொல்லும் அரவின் மயங்கி" என்றார்.

நட்பு, நன்னட்பு தீநட்பு என இரு வகைப்படும். நல்லோரொடு கொள்ளும் நட்பு நன்னட்பு. தீயோரொடு கொள்ளும் நட்புத்தீநட்பு. நல்லோரது நட்பு நன்மை பயத்தலேயன்றி நாளுக்குநாள் வளர்ந்து பெருகலுமுடைத்து. தீயோரது நட்புத் தீமை பயத்தலேயன்றி ஒருகாலைக் கொருகால் தேய்ந்து சிறுகுதலுடைத்தாம்.

"பெரியவர் கேண்மை பிறைபோல நாளும்
வரிசை வரிசையா நந்தும்;—வரிசையால்
வானூர் மதியம்போல் வைகலும் தேயுமே
தானே சிறியார் தொடர்பு."

என்னும் நாலடியார்ச் செய்யுள் இக் கருத்தை உவமையின் வாயிலாக அழகுற விளக்கி உரைத்தல் காண்க.

[கேண்மை, தொடர்பு-நட்பு. வரிசை வரிசையா-படிப்படியாக. நந்தும்-வளரும். ஊர்தல்-தவழ்தல். வைகலும்-நாள்தோறும்.]

இவ்வுவமையிலிருந்து பெரியோரது நட்பு, தொடக்கத்தில் சிறிதாக இருந்து பின் பெரிதாக வளருமென்பதும், சிறியோரது நட்புத் தொடக்கத்திலேயே பெரிதாகத் தோன்றிப் பின்னர்த் தேய்ந்து குறையுமென்பதும் அறியக் கிடப்பனவாகும்.

சீவகன்கண்ட நெறி மலைமீது அமைந்தது. அது கீழிருந்து மேல் நோக்கிச் செல்வது; ஒற்றையடிப்பாதை. ஒருவர் பின் ஒருவராகத்தான் அதில் நடக்க இயலும். சென்னைக்கடற்கரைத் தெருவில் இருவரோ மூவரோ ஒருங்கியைந்து கைகோத்து உரையாடிக்கொண்டு செல்வதைப்போல் செல்ல இயலாது. அவ்வொருவன்தானும் ஒழுங்காகப் பாதையைக் குறிக்கொண்டுதான் நடந்து செல்லவேண்டும். அங்ஙனமின்றிச் சிறிது தவறினும் அவன் பக்கத்திலுள்ள புதரில்தான் அடிவைக்கவேண்டும். அத்துணைக் குறுகலான வழி அது. அவ்வழி மலையின் அடிவாரத்தில் சிறிது அகன்று இருப்பினும், மேலே போகப் போகக் குறுகியே நிற்கும். இந்நிலையில் மலையின் அடிவாரத்திலிருந்து காண்பார்க்கு, எடுத்து நிறுத்தாற் போன்ற இயல்போடு சேணெடுந் தூரத்தில் தோன்றும் அவ்வழி சேய்மையால் தன் அடிப்பகுதியைவிட மேற்பகுதி மிகமிகக் குறுகித் தேய்ந்தே காணப்படும். இங்ஙனம் அடியகன்று நுனிதேய்ந்து காணப்படும் வழியின் தோற்றத்தை உவமைகாட்டி விளக்குவார் போன்று, "சிறியார் கொண்ட தொடர்பின், செல்லச்செல்ல அஃகும் நெறி" என்று, சிறியாரது நட்பின் இயல்பை விளக்கும் நயம் பெரிதும் சுவைத்தற்குரியதாகும்.

இங்ஙனம் ஒரு வழியின் இயல்பை உணர்த்துவார்போன்று, செல்வரின் மனநிலை, வறியவரின் இன்னல், தோற்றத்தால் மயக்கித் துன்புறுத்துவோரின் இயல்பு, கொல்லும் பாம்பின் குணம், சிறியோரது நட்பின் தன்மை யாகியவற்றைக் கற்போர் நெஞ்சத்துக் களிதுளும்பு மாறுகூறியுள்ள தேவரின் கற்பனைத் திறத்தை என்னென்பது!

இனி இத்துணை நயம் அமைந்த அச் செய்யுள் வருமாறு:—

செல்வர் மனத்தி னேங்கித் திருவில் மாந்தர்
நெஞ்சின்
எல்லை இருளிற்றூங்கிப் பூந்தா தினிதின்ஒழுகிக்
கொல்லும் அரவின் மயங்கிச் சிறியார் கொண்ட
தொடர்பின்
செல்லச் செல்ல அஃகும் நெறிசேர் சிலம்பு
சேர்ந்தான்.

[திரு இல்-செல்வமில்லாத. எல்லை-அளவு. தாது-மகரந்தப்பொடி. ஒழுகி-சிந்தி. தொடர்பு-நட்பு. அஃகும்-குறையும். சிலம்பு-மலை.]

நகைப்பும் நாணமும்

by

T. M. KUMARASWAMI, B.C.L. (HONS).

Lecturer in Tamil

உணர்ச்சியாலும் எண்ணத்தாலும், நிறைந்தது மனிதனின் மனம். சத்தும், சுவைமிக்க உணவும் மனிதன் உடலை உரமெய்தச் செய்கின்றனவெனினும், மனத்தில் எழும் உணர்ச்சியும் எண்ணமும் மனிதனை வலிவுறவும், நலிவுறவும் செய்யுமென்பதும் பொருந்தும். இவை உணர்ச்சியையும் எண்ணத்தையும் பொறுத்துள்ளன. தீய எண்ணங்களும், உணர்வும் மனிதனின் நரம்புக்கட்டுகளைக் குலைத்தும், குருதியை விடமாக்கியும், உடலைமெலிவித்தும் இழிவுக்குள்ளாக்குகின்றன. ஆதலின் மனமே யாவற்றிற்கும் அடிப்படையானதென்பதையும் அது தூய்மையாக இருத்தலே அறனென்பதையும் வள்ளுவர் உணர்த்தியதின் சிறப்புப் பொருள் ஈண்டுச் சிந்தித்தற்குரியதாகும். எண்வகை மெய்ப்பாட்டிற்கும் மெல்லுணர்வே காரணமாகுமென்பதை, இலக்கணம் வரைந்த தொல்காப்பியருங் குறிப்பிட்டுள்ளார். அன்பு, அருள் போன்ற மெல்லுணர்ச்சிகளும் மனத்தை நெகிழ்விக்கின்றனவென்பது ஒருதலை. அன்பின் சிறப்பையுணர்ந்த வள்ளுவரும் "அன்பிற்குமுண்டோ வடைக்குந்தாழார்வலர்—புன்கணீர் பூசறரும்" என்ற குறளின் வாயிலாக அதன் நெகிழ்ச்சித்தன்மையைப் புலப்படுத்தியமையும் ஈண்டுக் குறிப்பிடலாம். இனி எள்ளுதற் காரணமாக அமைந்த நாணம் என்னும் மெல்லுணர்வு பெருவீரனாகிய இலங்கை வேந்தையும் கலங்கச் செய்தது என்பதே இக்கட்டுரைக்கண் விவரிக்க வந்த செய்தியாகும்.

கவிஞர்கள் மன இயல்புகளை நன்கு அறிந்தவர்கள்; மெல்லுணர்வுகளைத் தோற்றத்தால் அறிந்து கூறும் திறமிக்கவர்கள்; சிந்தையில் ஆழ்ந்து படிந்துள்ள எண்ணங்களையும் கண்டுணர்ந்து சொல்லவல்லவர்கள். இவ்வகையில் திறமிக்கவருள் கம்பரும் ஒருவரெனில் பொருந்துமன்றோ.

வழிநூலாகிய இராமாயணக் கதையில் வரும் உறுப்பினர்களின் உள்ளங்களில் உதித்த எண்ணங்கள் அளவிறந்தனவாகக் கற்பித்துக் காட்டுகின்ற திறன் ஏனைய புலவர்களினும் இவருக்கே மிகுதியாகவும், சிறப்பாகவும் உள்ளது எனக் குறிப்பிடலாம். ஒரு கதைப்பாத்திரத்தை இன்பச் சூழலிலோ துன்பச் சூழலிலோ நிறுத்தி அப்பொழுது அதன் மனத்தில் தோன்றும் எண்ணங்கள் கணக்கிறந்தன தோன்றுவதாக எல்லையற்ற சிந்தனைத் திறத்தினால் சிந்தித்து விவரித்துள்ளமை நுண்ணறிவுடையோர்க்கும் வியப்பினையும், மகிழ்ச்சியையும். அளிக்குமன்றோ! இராமனைப் பிரிந்து அசோக வனத்தில் துயருற்ற சீதையின் சிந்தையில் உதித்த எண்ணங்களைப் பலகோணங்களிலிருந்து சித்திரித்துக் காட்டியுள்ளமையை ஈண்டுக் குறிப்பிடலாம். உறுப்புச் சிதைவுற்ற சூர்ப்பநகையின் நெஞ்சத்திலும் இராமனைப்பற்றி யெழுந்த இன்பநினைவுகளைக் கம்பர் அவள் வாயினாலேயே பலபட விவரித்து உள்ளமையும் இங்குக் குறிப்பிடுதற்குரியதாகும். இவையாவும் எண்ணுங்கால், கம்பரின் கற்பனைத் திறன் எல்லையற்ற அளவிற்கு விரிந்தும் பரந்தும் சென்றுளது என்பதை உணரலாம். இனி, முதல்நாள் போரினின்று திரும்பிய இராவணன் நிலைமையை விவரித்துள்ளமை காண்போம்.

கம்பர் இராவணனது முடிவிலா ஆற்றலைப் பல்வேறு இடங்களில் குறிப்பிட்டுள்ளார். அத்தகைய பேராற்றலும் போர்க்களத்தில் பயன்பட்டிலது. முதல் நாள் போரில் இராவணன் மணிமுடியிழந்தான். அவன் நிலைமையைக்கண்டு இரங்கிய கோசல நாடுடைய வள்ளல்

இன்று,போய்நாளைவாவென’புகன்றான் அன்று திக்கயங்களோடு போர் செய்த உரமிக்க மார்பு இன்று பயனிலாது போயிற்று ; நாரதமுனிவரால் பாராட்டப் பெற்ற இனிமைபொருந்திய நாவும் இன்று உரையிழந்துபோயிற்று ; ஒளிமிக்க மணிமுடிகள் பத்தும் இன்று சிந்திப்போயின ; சங்கரன் அளித்தவாளும் சிதைக்கப்படுமோ என அஞ்சி உபயோகிக்காமையின்,அதுவும் போர்க்களத்தில் பயன் பட்டிலது; தன் வீரமும் பயன்படாமையின் அதையும் போர்க்களத்திலிட்டு நீங்கினான்; இறுதியில் வெறுங்கையோடு இலங்கை புகும் நிலைமை ஏற்பட்டது இம் மாவீரனுக்கு என்று கம்பர் மிக அழகாக விவரித்துள்ளார்.

இவ்வாறு வெறுமையாக மனை திரும்புங்கால் அவன் மனம் என்னபாடு பட்டிருக்கும்? இந்நிலையில் யாரையாவது காணுதற்கு அவன் விரும்புவானா? நிமிர்ந்த தலையன் இன்று நிலம் நோக்கிச் செல்கின்றான். காரணம் நாணம்-தோல்வியால் ஏற்பட்ட நாணம். ஆகலின், திசை எவையும் கண்ணெடுத்துப் பார்த்திலன்; தன் நகரின் வளத்தையும் நோக்கிலன்; தன்னை வரவேற்கவந்த கடல் போன்ற சேனைகளையும் நோக்கிலன்; தன்னைக் காணவந்த அருமைமக்களையும் நோக்கிலன்; ஆனால், பூதலமென்னும் நங்கையொருத்தியை மாத்திரம் நோக்கி அரண்மனையின்கண் புக்கான்.

கோயிலில் புகுந்தபின்னும் அவன் உள்ளம் அமைதி அடையவில்லை. அப்போது ஆங்குநின்ற மகளிர் கண்களெல்லாம் அவனை வாட்படை போன்று வருத்தின; மைந்தர் கூறும் சொற்களெல்லாம் இராமபாணத்தைப் போல் துன்புறுத்தின. இராமனிடம்தோற்ற அவமானத்தால் மலர்ப்படுக்கையுற்றும் துயில்கொண்டிலன். “எஃகுறத்தொளைக்கை யானைச் சேவகம் சேர்ந்ததென்ன-செறி மலரமளி சேர்ந்தான்” என்று அவன் நிலையைக் கம்பர் அழகிய உவமைவாயிலாக இங்குப்புலப்படுத்தியுள்ளார். அவன் நெஞ்சில் எண்ணங்கள் மேலும் மேலும் கிளர்ந்தெழுகின்றன. எல்லா எண்ணங்களையும்விட அவனை வாட்டியது ஒரே ஒரு எண்ணம்தான்.அதனை நினைந்துநினைந்து எரி கலந்த பெருமூச்சுவிடுகின்றான். கண்கள் துயில்கொள்ளவில்லை; கவலை சுற்றிக்கொண்டது; பெண்நிறை கொண்ட நெஞ்சில் இன்று நாண் நிறை கொண்டதன்றோ ! இவனுடைய வீரமென்ன ! ஆற்றலென்ன ! பெருமையென்ன ! இவையாவும் இன்று வீழ்ச்சியுற்றன. மூன்று கடவுளரும் இவனைக் காணில் ஓடி ஒளிவர். இன்றோ - இராமன் இலக்குமணர்களாகிய சிறுவர்களோடு போரிட்டுத் திரும்பிய இன்றோ - வீரமும்களத்தே போட்டு வெறுங்கையோடு இலங்கைபுக்க இன்றோ - அஞ்சி ஓடிய தேவர்கள் அனைவரும் இவன் தோல்விகண்டு சிரிப்பர்; மண்ணுலகில் வாழ்நரும் சிரிப்பர்: புறமுதுகு காட்டியோடிய பகைவரெல்லாம் சிரிப்பர். எனினும், இவற்றையும் அவன் சிறிதேனும் பொருட்படுத்தவுமில்லை. இவற்றிற்கு நாணவுமில்லை; அவமதிப்பரே என்று எண்ணவுமில்லை. சுருங்கச் சொல்லின் ஆடவர்கள் சிரிப்பதைஅவன் பொருட்படுத்தவேயில்லை எனலாம். பெண் ஒருத்தி-மேலும் அவனால் பெரிதும் விரும்பப்பட்ட ஒருத்தி-மாற்றானது மனைவியான ஒருத்தி-தன்னை மதித்து விரும்பவேண்டும் என்று எண்ணிய ஒருத்தி தன் தோல்வியைக்கேட்டு நகுவள் என்ற எண்ணந்தான் அவனை வருத்தியது.

இராவணன் முன் நடந்த நிகழ்ச்சிகளைச் சிந்தித்துப் பார்க்கிறான். தங்கை வாயிலாகச் சீதையின் எழிலை யறிந்து அவளை அடைய முயன்றதை எண்ணினான். மாயச்சந்நியாசி வேடம் பூண்டதும் மாரீசனைப் பொய்ம்மான் உருவெடுத்துச் சீதையைக்கவரச் செய்ததையும் நினைத்தான். அன்று சீதையுடன் உரையாடிய வீரமொழிகளையும், தற்பெருமையையும் இன்று நினைக்கின்றான். ‘மேருவைப் பறிக்கவேண்டினும் கடல்நீரைக் கலக்கவேண்டினும், பெருநெருப்பினை அவிக்கவேண்டினும், பாரினை எடுக்கவேண்டினும் இராவணனால் முடியாதென்று நினைக்கவேண்டாம்; அவனால் செய்தற்கரியது என்னுளது’ என்று அவள்முன் சொற்றதைத் தோற்ற இன்று நினைந்தான். அப்படிப்பட்ட மொழிகளெல்லாம் பொய்யானதே என்று இன்று இனைந்தான். “இராவணன் வீண்

பெருமையுடையவன்; ஆரவாரம் செய்பவன்; வினையின்கண் வெற்றி பெற இயலாதவன்" என்று எண்ணுவளே என்று மனம் வெதும்பி இருக்கிறான். அவள் வடிவழகை எண்ணுகின்றான். அக்காலை தனது தோல்வியினையும் எண்ணுகின்றான். உடனே அவன் மனம் வாடுகிறது. வேலைத்தோற்கும் விழிகள் அவன் நினைவிற்கு வந்தன. செவ்வாம்பல் ஒத்த அவள் சிவந்த வாயும் அவன் நினைவிற்கு வந்தது; இவ்வழகு பொருந்திய மெல்லியலாகிய சானகி தனக்கு ஏற்பட்ட தோல்வியைக் கண்டு சிரிப்பாளே என்ற நாண உணர்வுதான் அவனை மிகவும் வாட்டியது. ஆடவர் முன்னிலையில் பெற்ற தோல்வியினும் பெண்டிர் முன்னிலையில் பெற்ற தோல்வியே ஒருவனுக்கு மிகவும் நாணம் தரும். இதனினு மிக்க நாணம் தருவது தன்னால் விரும்பப்பட்ட ஒருத்தி முன்னிலையில் ஏற்பட்ட தோல்வியே யாகும். இவ்வுலகியல் குறிப்பைக் கம்பர் உணர்ந்து அதனை இராவணனுக்கு ஏற்றுக் குறிப்பிட்டுள்ளதை மகிழ்ந்து பாராட்டுதற்குரியதாகும். இக்கருத்தமைந்த பாடல் பின்வருமாறு:—

"வான் நகும் மண்ணும் எல்லாம் நகும் நெடுவ
யிரத்தோளான்,
தான் நகு பகைஞர் எல்லாம் நகுவர் என்றதற்கு
நாணான்,
வேனகு நெடுங்கண் செவ்வாய் மெல்லியல் மிதிலை
வந்த
சானகி நகுவள் என்றே நாணத்தாற் சாம்பு
கின்றான்."

இப்பாட்டினுள் பொதிந்த நயமான பகுதிகளைக் காண்போம். சிரித்தல், முறுவலித்தல், நகைத்தல், புன்னகை புரிதல் என்ற சொற்களிடை நுண்ணிய பொருள் வேறுபாடு இருத்தல் ஈண்டு உணரத்தக்கது. நகுதல் எனில் பரிகாசத்தால் சிரித்தல் என்பதாம்.

இதுகாறும் எவ்விடத்தும் வெற்றி பெற்ற ஒருவன் இன்று தோல்வியுற்றதனால், எல்லோரும் சிரிப்பர் என்பதைப் புலப்படுத்த 'வான் நகும்; மண்ணும் எல்லாம் நகும்' என்று கூறினார் போலும். தன்னால் தோற்கடிக்கப்பட்ட பகைவர்களெல்லாம் தோல்வியுற்றதனால், அவர்களும் பரிகசிப்பர் என்று அதற்கும் நாணங்கொள்ளவில்லை என்று குறிப்பிட்ட கம்பர் பின்னர் எதற்குத்தான் நாணினன் என்பதைப் புலப்படுத்துங்காலையே கவியின் காவியச் சுவையழகு வெளிப்படுகின்றது. சீதையின் கண்கள் வேலையும் பரிகசிக்கின்றனவாம். ஒளியிலும் உயிரைக் கொல்லும் தன்மையிலும் வேலுந்தோற்கும் என்பதாம். இனி, வேலையுந் தோற்கடித்து, தோற்ற இராவணனையும் நகைத்துத் தோற்கடிக்கும் விழிகள் என்பதை 'வேனகு நெடுங்கண் என்ற தொடர்வாயிலாகப் புலப்படுத்தியுள்ளார். கண்பார்வையாலேயே நாணத்தை விளைவிப்பவள் வாயினால் தன் இழிவான நிலையை உரைப்பளேயாமாகில் என்னாகுங்கொல் என்று எண்ணுங் குறிப்பினைச் 'செவ்வாய்' என்ற தொடருள் அமைத்துள்ளனர் போலும் இப்படி நாணச் செய்பவள்-உயிரை வாங்குபவள்-வன்மையுடையவள் அல்லள் மிகவும் மெல்லிய இயல்பு வாய்ந்தவள்தான் என்பதைத் தெளிவுபடுத்த 'மெல்லியள்' என்ற சொல்லைப் பயன்படுத்தினர் போலும். இனி, தோற்கடித்த ஒருவனை நினைக்க விரும்பவில்லை இராவணன். மேலும் இராமன் மனைவி என்று சொல்வதிலும் வெறுப்புப் போலும். மிதிலை மன்னன் சனகன் மகள் என்று கூறித் திருப்திகொள்கின்றான். 'மிதிலை வந்த சானகி என்ற தொடரில் இக்குறிப்புப் பொதிந்துள்ளமையைக் காணலாம்.

இனி, முதன் நாட்போரில் இராமன் முன் தோற்றுநின்ற நாணத்தினும். சீதை சிரிப்பளே என்ற நாணந்தான் அவன் நெஞ்சை வாட்டியது. முதல் நாட்போரில்முடியை இழந்தான்; போர்க்கருவிகளையிழந்தான்; ஒளியிழந்தது அவன் முகம்; கவிழ்ந்தது அவன் தலை நாணத்தால் நிலத்தைக் கீறி நின்றன அவன் கால்விரல்கள்; இதனைக் கண்டு அறங்கடந்தோர் செயல் இவ்வண்ணமே யாகுமென உலகத்தார் ஆரவாரித்தனராம்.

இதுகாறும் கூறியவற்றால் எத்தகைய பெருமையும், சிறப்பும், ஆற்றலும், மான

மும் உடையோருக்கும் ஏற்படும் தோல்வி சிறிதேயாயினும் விளையும் நாணமும் வருத்தமும் மிகுதியாகப் புலப்படும். மனத்தில் நின்ற நாணம் இராவணனுக்குச் சுவை மிக்க பொருள்களின் மீதும் வெறுப்பினை உண்டு பண்ணியது. வெல்லப் பாகைச் சுவைத்தாலும், இனிக்கும் அமுதை அருந்தினாலும், அவை யுறைக்காதபடி உலர்ந்த நாவினையுடையவனாயினன் இராவணன் என்று கம்பர் அவன் மனநிலையை நன்கு சித்திரித்துள்ளார். பெண்ணின் பால்வைத்த நேயம் பெருவீரனையும் சிறுமைக்குள் ஆக்கியது. புற உரமும் அகஉரமில்லையெனில் பயன்படாதன்றோ?

இவ்வித சுவைமிக்க பாக்கள் பல இக்காவியத்துள் அமைந்துள்ளமையைக் காணலாம். வாய்ச்சுவையினும் செவிச்சுவை நுகர்ந்து வாழ்கின்றவரே சிறந்தவராவர். இஃதிலார் மாக்கள் என்று கருதப்படுவர். அத்தகையோர் இறப்பினும் என், வாழினும் என் உளது என்ற கருத்தை வள்ளுவர்.

செவியிற் சுவை யுணரா வாயுணர்வின் மாக்கள்
அவியினும் வாழினும் என்

என்ற குறளின் வாயிலாகப் புலப்படுத்தியமை ஈண்டு நினைவுபடுத்திக் கொள்வதற்குரியதாகும். மேலும் இலக்கியச் சுவையை நன்கு நுகர்ந்த மேலை நாட்டவருள் ஒருவரான அக்ஸிலே என்பார். இலக்கியம் சிறந்த இன்பத்திற்குப் பிறப்பிடமாகும் (Literature is the greatest source far refined pleasure) என்று அதன் சிறப்பைக் குறிப்பிட்டுள்ளார். நவில்தொறும் நூல்நயம்போலும் என்ற குறட்கருத்தும் மேற்கூறியதனை வலியுறுத்துவதாகக் கொள்ளலாம். இணையில்லா இன்பச்சுவை நிறைந்த பாக்கள் பலவற்றினைத் தமிழ் நூலில் யாங்கணும் காணலாம்.

ஒன்பது வகைச் சுவைகளையும், தனது கவித்திறனால் கற்போர் மனத்தைக்கவரும் வண்ணம் கம்பர் பற்பல இடங்களில் பாடல்வடிவிலே அமைத்துள்ளமை பாராட்டுதற்குரியதாகும். ஈண்டு நகைப்பில் விளையும் நாணம் என்னும் உணர்வே வன்மையும் வீரமுமிக்க பெருவேந்தனாகிய இராவணனையும் நலியச்செய்தது என்று கம்பர் கூறிய கருத்தின் நயம் சிறிது நேரம் இன்பக்கடலிடை நம்மை ஆழ்த்துகின்றதன்றோ!

———

Department of Telugu:

గేయాలు, ముత్యాలసరాలు

by

VIDWAN, T. KODANDARAMAIAH, B.O.L. (HONS.)
Professor of Telugu.

తెలుగు సాహిత్యక్షేత్రంలో యీనాడు కానవచ్చినంత వైవిధ్యం మరి యేనాడూ కానరాలేదు. ఒక్క వైవిధ్యమే కాదు. మరి యింత విస్తార మయినరచనా సంపద కూడా యేనాడూ ఉండలే దనే చెప్పవచ్చును. ప్రాచీన సంప్రదాయప్రకారము కావ్యములూ, ప్రబంధములూ, శతకములూ మొదలయినవాని రచన ఒకవంక సాగుతూనే ఉండగా-కవితలోను రచనలోను క్రొత్త పుంతలు తొక్కి నూతనప్రక్రియారూపములను చేపట్టిన నవకవుల రచనలు పదింబదిగా వెలుస్తున్నవి. నవలలు, కథలు, కథానికలు, నాటకములు, ఖండకావ్యములు, గేయములు, గల్పికలు, గేయనాటికలు, ఏకాంకికలు ఒకటేమిటి - యిలా యెన్నో ప్రక్రియారూపాలు అవతరించినవి. అవతరించుటతో ఊరుకోక అవి బాగా గట్టిగా కాలు నిలువ దొక్కుకుని తమ ఉనికికి సహృదయప్రజా హృదయములలో సముచితస్థానమును సముపార్జించుకొన్నవి.

ఆధునికాంధ్రసాహిత్యములో తక్కిన సాహిత్యప్రక్రియాభేదములకంటె గేయములు కొంత ప్రముఖస్థానమునే వహించి యున్నవి. అసలు ఆధునికాంధ్రసాహిత్యముయొక్క యావిర్భావమే గేయములతో నారంభమయినది. భావకవిత్వ మని రెండు దశాబ్దాలకు పూర్వం దేశవ్యాప్తంగా ప్రసిద్ధి పొందిన నవ్యసాహితీపరుల కవిత్వసంపద అంతా చాలవఱకు గేయరూపముగానే జాలువాఱినది. గురజాడ అప్పారాయకవి గేయాలు, ఎంకిపాటలు, విశ్వనాథవారి కిన్నెరసానిపాటలు, రాయప్రోలువారి ప్రబోధగేయాలు అన్నవి ఆధునికసాహిత్యంలో ప్రముఖము లయిన గేయరచనలు. స్థూలదృష్టిని యివి అన్నీ గేయధర్మము గలరచనలే అయినా ఆయా రచనలలోని విషయమునుబట్టి మనము వాటిని ప్రబోధగేయములు, కథాగేయములు, భావగీతములు, ప్రేమగీతములు, విరహగీతములు మొదలయిన కొన్ని విభాగాలుగా వింగడించుకొనవచ్చును. ఇతరప్రక్రియలను అభిమానం చేతనో అవసరంచేతనో చేపట్టినా నవ్యసాహితీపరులలో ప్రతికవీ గేయరచన అంతో యింతో చేసినవాడే. ఇట్టి గేయాలను రచించినకవులు మునుపటి తరంలో గురుజాడ అప్పారాయకవి, రాయప్రోలు సుబ్బారావు, బసవరాజు అప్పారావు, అడివి బాపిరాజు, నండూరి సుబ్బారావు, విశ్వనాథ సత్యనారాయణ- నేటితరంలో శ్రీశ్రీ, ఆరుద్ర, దాశరథి, నారాయణరెడ్డి పేర్కొనదగినవారు.

గురుజాడ అప్పారాయకవి ముత్యాలసరాలకు ఆధునికగేయ సాహిత్యంలో ఒక ప్రత్యేకత వున్నది. శ్రీశ్రీ చెప్పినట్లు వేసినదారంట వెళ్లిపోవడం సులభం. అంతే కాదు పదిలం. నలుగురికీ తెలిసిందీ, చిరకాలం నించి నలిగిందీ ఒకదారి సిద్ధంగా ఉంటూనే ఉన్నప్పుడు వేరే ఒక క్రొత్తదారి వెదకడం అవివేకం, ప్రమాదం అని కొందరు అన్నా పురోగమానికి క్రొత్తదారులే రాచబాటలని అంగీకరింపనివా రుండరు. గురజాడ ముత్యాలసరాలు ప్రాచీనసంప్రదాయానికి తిరుగుబాటుగా వెలసినరచన. గురజాడకవి సాహసంతో చేసినఆ తిరుగుబాటు ఎట్టిదో తెలుసుకోడానికి ఆ నాటి సాహిత్యస్థితి తెలియవలసియున్నది. ఆ నాడు తెలుగుదేశంలో పండితులుగా, కవులుగా ఉండినవారు సంస్కృతాంధ్రభాషలను సంప్రదాయపూర్వకముగా చదివినవారు. వారు ప్రాచీన సంప్రదాయమునే తప్ప సాహిత్యములో ఎట్టిమార్పునూ సహింపజాలని ఛాందసులు. అట్టి వాతావరణములో ప్రాచీనఛందస్సంప్రదాయానికీ, గ్రాంథికభాషకీ తిరుగుబాటుగా జరిగినసృష్టి ముత్యాలసరాలు. ఒకానొక శుభసన్నివేశంలో వారికి వచ్చినకవితావేశమే ఆరూపు దాల్చినది. దానికి వారు పెట్టినశీర్షికయే ఆ కవిత ఆకారము దాల్చినఛందోరూపమునకునూ పేరైనది. 1910లో కాబోలు ఒక విందు అనంతరం జాతిభేదాలు నిర్మూలించవలె ననేకోరిక ఫలించి ప్రబుద్ధుడైనఅప్పారాయకవి భావావేశమే ఏనాడో ఒక వేకువవేళ విన్న స్త్రీలపాటలో రూపు దిద్దుకొన్నది. వారికట్టి ప్రబోధము గొల్పిన స్త్రీలపాట 'గుమ్మడేడే గోపిదేవి' అన్న గుమ్మడిపాట అని కొందరి అభిప్రాయం. ఆ పాట నడకలో ముత్యాలసరము ఉన్నమాట నిజమే కావచ్చును గాని ఆ పాటలోని ఛందస్సు అప్పారావుగారి నావేశపఱుపగలినది మాత్రం కాదు. భూపాలరాగంలో స్త్రీలు వేకువజామున పాడేమేలుకొలుపు

పాటయే ఆయన నావేశపఱచిన పాట అని నిస్సందేహముగా చెప్పవచ్చును. కానయితే డాక్టరు గిడుగు సీతాపతిగారు అప్పారావుగారింటిప్రక్క ఒక కిల్లీకొట్టువాడుండేవాడనీ, వాడు కిల్లీ చుట్టుతూ ముత్యాలసరపు నడకవంటి నడకతో ఒకపాట యెప్పుడూ పాడుతుండేవాడనీ,ఆ పాటలోని నడకకు ముగ్ధులై అప్పారావుగారు తమ రచనకా ఛందస్సును స్వీకరించినారనీ చెబుతున్నారు. ఇందేది నిజమో తెలియదు. ఏ శుభముహూర్తాన యీ ఛందస్సు కావ్యోపయోగమును పొందినదో కాని తెలుగుసాహిత్యంలో యిది ఒక నవశకానికి నాంది యైనది. తాము వాడిన 'ముత్యాలసరా'లను గూర్చి వ్రాస్తూ అప్పారావుగారు 'ముత్యాలసరములలో నే చేసుకొన్ననియమ మిది. మొదటిమూడు చరణములలోను సామాన్యముగా పదునాలుగేసి మాత్రలుండును. నాలుగవ చరణమున యేడుమొదలు పదునాలుగువరకు నుండును. విరామము అర్ధానుస్వారముగా చెవి కింపగునట్లు మార్చ యత్నించితిని' అన్నారు. వారే మరొక్కచోట 'ఒకజాతి ఫార్సీగజలుయొక్క నడకను ముత్యాలసరములలో తెచ్చుటకు నే యత్నించితిని' అని వ్రాశారు. అప్పారావుగారి కాలములో హాఫీజ్ వ్రాసిన పార్సీ గజలులను నాట్యకత్తెలును, గాయకులును దర్బారులలో పాడేవారట! అనంతుడు చెప్పిన 'వృషభగతి రగడ' ఛందస్సు ముత్యాలసరమునకు సరిపోవుచున్నది.

ఈ ముత్యాలసరములను రచించి ప్రకటించిన అనంతరం అప్పారావుగారు ఎట్టి గాలి దుమారానికి తట్టుకోవలసి వచ్చిందో వారు తమ్ము విమర్శించిన శతావధానిగారికి ఇచ్చినప్రత్యుత్తరంవల్ల మనకు కొంత బోధపడగలదు. ఆనాడు వారి ముత్యాలసరాలపై వచ్చినఆక్షేపణలు మూడు. ఒకటి - గ్రాంథిక భాషా వ్యాకరణమును పాటించలేదనీ, రెండు-ఛందశ్శాస్త్రమును పాటించలేదనీ, మూడు - పద్యములలో కావ్యగుణములు లేవని. అప్పారావుగారు తమ ప్రత్యుత్తరంలో యీ మూడింటికీ సమాధానం యిచ్చారు. ఛందశ్శాస్త్రమును పాటించలేదనడానికి వారిచ్చిన సమాధానం మనకిపుడు గమనార్హమయినది. 'యూరోపియన్ భాషలలో కవులు కొత్త వృత్తములను కల్పించి భాషాభివృద్ధి చేయలేదో? కొత్త వృత్తములు కల్పించవచ్చునన్నచో నా నేర్పు కొలది నేనొక కొత్తతోవ తొక్కితిని. తప్పేమి? నలుగురూ ఆమోదించిరా? నేను కల్పించిన వృత్తమును అవలంబింతురు. ఆమోదించరా? పరిత్యజింతురు' అని వారానా డిచ్చినసమాధానము నేడెంత నిజమయినది!

ముత్యాలసరములలో అప్పారావుగారు యతిప్రాసములను అలంకారములుగ మాత్రమే ప్రయోగించినారు. అవి భావమునకు ప్రతిబంధకము లగుచో వానిని పరిహరించియే పద్యరచన సాగించినారు. నియమముగా నుంచినయెడల యతిప్రాసములకుగాను తెచ్చి పెట్టుకొన్నశబ్దములు అర్థపటుత్వమును చెఱచి, సందర్భమును తప్పించి యీడ్చుకు పోవును' అని వారి నిశ్చయాభిప్రాయము. దీనితో నేకీభవింపనివా రుండరు. కొందఱు మహాకవుల రచనలలో కూడ యతిప్రాసములకుగాను వ్యర్థపదప్రయోగము మన కనుభవమే.

గ్రాంథికభాషా వ్యాకరణమును పాటింపలేదన్న ఆక్షేపమునకు వారిచ్చిన సమాధానం వ్యావహారిక భాషావాదానికి గట్టిపట్టుగొమ్మ. 'ఆంధ్ర గీర్వాణసాహిత్యములు కలిగి తెనుగు వ్రాయువారు మిక్కిలి యరుదు. దేశములో చాలమంది వుండరని నిశ్చయముగా చెప్పగలను. అంతకు చాలా తక్కువే. సంస్కృతసాహిత్యము లేనివారు కోటానకోట్లు. పత్రికలలోను, నవీననాటకాది గ్రంథములలోను వారి లక్షణస్ఖాలిత్యములు యెన్నవశమా? అట్టి తప్పులు తడకలను వ్రాసి ఆ రాతను గ్రాంథికభాష అనుటకన్న ఇప్పటి నాగరికులును. శిష్టులును వ్యవహరించుభాషనే యేల రాసుకొనరాదు? ప్రౌఢగద్యకావ్యములనూ, పద్యకావ్యములనూ వ్రాయువారు గ్రాంథికభాషలోని యింపగుపదములను తీసికొందురుగాక. సులభసాధ్యమగునవీనగ్రాంథిక భాషాకటి ప్రబలిన యెడల బుద్ధిబలము కలిగియు మూగలై యున్న మనవారెందరు గ్రంథములను వ్రాసి భాషను వృద్ధి చేయుదురు? పుట్టుకవులయి కఠినమగుగ్రాంథికభాషను నేరనివారి కది మహోపకారము కాదు? వాడుకభాష కావ్యరచనకు తగదని శతావధానుల యభిప్రాయము. వాడుకభాషలే కదా కవులు రాయ రాయ గ్రాంథికభాషలైనవి?

అప్పారావుగారు అందులోనే మరొక్కచోట 'తిట్లకెవరు వెరతురు? వాడుకభాష జీవనది. దాని ప్రచారము మహానదీ ప్రవాహము వంటిది. యెవరడ్డగలరు?' అని వ్రాసి వాడుకభాష కావ్యరచనకు తగినదని నిరూపించినారు. కాని అనుభవములో యీ వాడుకభాష గేయములకు మప్పినంతగా కావ్యములకు మప్పి లేదు. ప్రౌఢగద్యకావ్యములనూ పద్యకావములనూ గ్రాంథికభాషలో వ్రాయవలసినదని వారే చెప్పి ఉండడంచేత యీవాడుకభాషయొక్క కావ్యరచనాయోగ్యత గేయములవరకే పరిమితమైనదిగా మనము మన నేటి అనుభవమును బట్టి భావింప వలసియున్నది. ఈ విధముగా అప్పారావుగారి ముత్యాలసరములు భాషలోను, ఛందస్సులోను విప్లవమును సాధించి నూతనకవిత్వావతరణమునకు ప్రాతిపదికయైనది. కృష్ణశాస్త్రిగారు చెప్పినట్లు 'ఆ ఛందస్సు తెలుగువాడి కష్టసుఖాలూ, కథలూ ఎంతో బాగా చెప్ప

తుంది! సామాన్యుల గాథలు తీసుకొని, సామాన్యుల కండేమాటల్లో కవిత్వం చెప్పడం ఆయనలోని గొప్పతనం. ఆయన రచించిన గేయములలో దేశభక్తి, ముత్యాలసరాలు, మనిషి అన్నవీ - కథాగేయములలో పూర్ణమ్మ, కన్యక, డామన్ ఫితియస్ అన్నవీ- చెప్పుకోనదగ్గ రచనలు. కొయ్యబొమ్మకి మెచ్చు కళ్లకు కోమలుల సౌరెక్కునా! అని తన ముత్యాలసరముల నాక్షేపించినఛాందసుల కాయన సమాధానము.

ఛందో భాషా సంప్రదాయములందు అప్పారాయకవి విప్లవము తెచ్చి నవయుగమునకు నాంది పలుకగా నండూరి సుబ్బారావు మరొక అడుగు ముందుకు పోయినాడు. నాయికగా నుండ దగనియెంకిని తనకావ్యానికి నాయికగా చేసి ఆనాటి సంప్రదాయపరులైనవిద్వాంసుల దృష్టిలో నండూరిసుబ్బారావు మహాపచారం చేసినాడు. ఇలా కవిసమయోల్లంఘనం చేయడంతో మాత్రమే ఊరుకోక - అప్పారావుగారివలె శిష్టవ్యవహారికం వాడక మరికొంత ముందుకు పోయి ఎంకి-నాయుడుబావల ముచ్చట్లను వారిభాషలో, వారి భావాలతో మలచి తన కవిత్వానికి ప్రాణమైననిసర్గరమణీయతను సాధించుకొన్నాడు.

గురుజాడవారు తీసిన దారివెంట యింకా ముందుకి వెళ్లి రసభరితము లయినరచనలు వెలువరించినాడు బసవరాజు అప్పారావు. ఆయన విశిష్టతని గ్రహించడానికి ఆయన గీతాలసంపుటం ఒకటే మనకి ఆధారం. ఆయన వ్రాసినప్రతిపాటా ఆయన హృదయంలోంచి ఉబికి వచ్చి పాఠకుల హృదయాలలోకి సూటిగా దూసుకుపోయి లోతుగా నాటుకొంటుంది. దేశిచ్ఛందస్సులకు చేరువైనరకరకాల ఫణితులతో తన హృదయవీణాస్వరాలను వినిపించి గేయరచనకి ప్రాణాలు పోసిన భావకవి సమ్రాట్టు బసవరాజు.

మహాకావ్యాలేవీ వ్రాయక పోయినా భావగీతాలలోనే తనప్రత్యేకతని ముద్రించుకో గలిగినసిద్ధహస్తుడాయన. ఆయన గీతాలన్నిటిలోను తీవ్రమైనభావోద్వేగం కనబడుతుంది. భావమూ, దాన్ని తరుముకుంటూ భాషా పరుగులు తీయటంలో అందమైనమాటలకోసంగాను అలంకారాలకోసంగాను ఆగి వెతుక్కోటం అవుపించదు. కృష్ణశాస్త్రిగారు చెప్పినట్టు, ఆచెప్పకోవడము తొందరలో భావనకు చోటియ్యక, అవి లేనిలోపాలను పాట కనబడనీయదు కనుక పేలవమైనమాటలతోనైనా అనెయ్యడానికి భయపడడు. అందుచేతే బసవరాజు అప్పారావు గేయాలలో అక్కడక్కడా పేలవంగా ఉండడం. కాని దానివల్ల ఇందులో శిల్పమేమీ లేదనిపించేటంత నిరాడంబరమైన అనితరసాధ్యమైన కళాసృష్టి యీయన గేయాలలో కనబడుతుంది. ఆయన గేయాలలో- గుత్తివంకాయ కూరోయి బావా, కొల్లాయి గట్టితే నేమి, నల్లవాడే గొల్లపిల్లవాడే అన్నపాటలు ప్రసిద్ధములు. ఇకపోతే చలిపిడుగును సంబోధిస్తూ ఆయన వ్రాసినపాట కరుణరసాత్మకము.

ప్రళయాంతాఖిలవభో
దళన ఫెళ ఫెళారవముల
చలిపిడుగా! గర్జింపకు
నిలిచి నాదు మనవి వినుము.

ఇత్యాది గేయములలో ఆయన సహృదయుల చేత కన్నీరు జలజల రాల్పించారు. అమరేంద్రగారు చెప్పినట్లు భావగీతాలలో ఇంతశక్తివంత మైన కరుణాత్మకమైనరచనలు తెలుగులో ఎక్కువ లేవు.

గేయములు వ్రాసినకవులలో తరువాత పేర్కొనదగినవారు రాయప్రోలు సుబ్బారావుగారు. వీరి గేయములు చాలవరకు ప్రబోధ గేయములు. జన్మభూమి, సంక్రాంతి మొదలయిన వీరిగేయములు 'ఆంధ్రావళి' అన్న వీరి కావ్యములో ప్రకటింప బడినవి.

ఆడవి బాపిరాజుగారు చిత్రకారులూ, నవలాకారులూ మాత్రమే కాదు. వారు గోదావరి, మెట్లు, గంగిరెద్దు, మొదలయిన గేయాలు కూడ రాశారు. వీరి గేయరచనల్లో లయాన్విత మైనశాబ్దికసౌందర్యము కనబడుతుంది. ప్రధానంగా చిత్రకారులు కావడంచేత - వీరినవలల్లోలాగే వీరు పదముల పౌనఃపున్యంతో భావమును చిత్రంలోవలె పరిస్ఫుటం చేయడానికి ప్రయత్నిస్తారు. కాని వీరి గేయాలలో భావనా, కవితాధర్మము కొంత తగ్గుస్థాయిలో ఉంటుంది.

కృష్ణశాస్త్రిగారి గేయాలలో రహస్యవాదం mysticism ఎక్కువ. వారితో బాటు మన హృదయాలు కూడ ఊహాపథాల్లోకి తీసుకుపోగల శక్తి వారి పదజాలానికి ఉంది. ఆకులో ఆకునై పూవులో పూవునై అన్న గేయము, అబ్బ అన్న గేయము, కన్నీటి కెరటాల వెన్నెలేలా అన్న గేయమూ వారి కవితాభావనకు నిదర్శనాలు.

నేటి గేయరచనలలో ననేక కారణముల చేత ప్రత్యేకత గలకావ్యం విశ్వనాథవారి 'కిన్నెరసాని పాటలు'. తిక్కనకువలె ఈయన కవితలో శబ్దచిత్రములు గీయగలడు. ఈయన వ్రాసినగీతములకు ప్రతిబింబములుగా బొమ్మలు గీయవచ్చును.

నీ నవ్వులు నురుగులుగా
నీ వళు లవి తరగలుగా
నీ కన్నులు మీనులుగా
నీ కరణిని ప్రవహించెదు.

పరువెత్తెడి నీ వేణీ
బంధము పూనితి చేతను
కరమున వేణికి బదులుగ
కాల్వ గట్టె నీటిపారలు.

ఇవి చక్కని శబ్దచిత్రములు. శబ్దపునరుక్తిచే నీ గేయములందు కొన్ని తావుల సితిచిత్రణములు, మఱికొన్ని తావుల బాహుళ్యమును, వేఱొక కొన్ని తావులందు భావస్ఫోరకత్వమును సాధింపబడినవి. శబ్దసమీకరణములోను, ఆ శబ్దములను సమ్మేళనపరుచుటలోను, ఆ శబ్దసంపుటములకు తగినఛందము లల్లుటలోను విశ్వనాథ ప్రదర్శించిన నైపుణ్యము విశిష్టమైనది. కిన్నెర నృత్యములోని పదముల యల్లిక లాతని ధ్వని సౌందర్యమునకు దృష్టాంతములు.

కెరటాలలో నుర్వు
తెరచాలులో నీటి
పొరజాలులో కిన్నె
రటు కదలి యిటు కదలి
చిటితరంగాలతో పొటితరంగాలతో
నటనాలు మొదలెట్టెనే - క్రొన్నిటి
తుటుములా కదలాడెనే.

కిన్నెరను తలపించు పలువరుసల ఫణితులు శబ్దగ్రహణ యంత్రమును మెల్లగా కిన్నెరయొడ్డున జరుపుచు పోయినచో ధ్వనులు పట్టువడునో అవియే ధ్వనింపజేయునట్లున్నవి అని డాక్టరు వెంకటరామనాథంగారు వ్రాసిన వ్రాత ప్రత్యక్షరసత్యం.

తరువాత - అభ్యుదయ కవితాంగణంలోని మరోప్రపంచంపిలుపు విని మహాప్రస్థానం చేదాంరండని సోదర మానవులను గొంతెత్తి గట్టిగా పిలిచే శ్రీశ్రీ కంఠం ఆయన మహాప్రస్థానంలోని గేయాలలో వినిపిస్తుంది. చెలం చెప్పినట్లు మాటల్ని కత్తులూ, యీటెలూ, మంటలుగా మార్చడం అతనికే చేతనవును. హృదయం ఎల్లా కంపిస్తే ఆకంపనకి మాటల రూపాన్ని యివ్వడం అతనికే తెలుసు.

కుక్కపిల్లా
అగ్గిపుల్లా
సబ్బుబిళ్ళా

హీనంగా చూడకు దేన్నీ
కవితామయమేనోయ్ అన్నీ

తలుపుగొళ్ళెం
హారతిపళ్ళెం
గుర్రపుకళ్ళెం

కాదేదీ కవితకనర్హం
ఔనౌను శిల్పమనర్ఘం.

అని సృష్టిలోని ప్రతిసామాన్యవస్తువుకూ కవితావస్వార్హత కల్పించాడు శ్రీశ్రీ. ఆయన మహాప్రస్థానం, మరోప్రపంచం, అద్వైతం, జగన్నాథుని రథచక్రాలు మొదలైన గేయాలు ప్రసిద్ధమైనవి.

కదలేదీ కదలించేదీ
మారేదీ మార్పించేదీ
పాడేదీ పాడించేదీ
పెనునిద్దుర వదలించేదీ
పరిపూర్ణపు బ్రతు కిచ్చేదీ
కావాలోయ్ నవకవనానికి.

అని నవకవనాని కుండవలసినలక్షణాలు చెప్పి తల్లక్ష్యప్రాయంగా కవిత చెప్పిన కవి శ్రీశ్రీ. నేడు ఆరుద్రా, దాశరథీ, నారాయణరెడ్డి గేయాలు యింకా రాస్తున్న కవులు. ఆరుద్రకు మంచి భావనా, కవితాశక్తీ ఉన్నది. దాశరథిది పాతసీసాలలో నింపిన క్రొత్తమద్యం. పదముల కున్నబలమూ ప్రాణమూ తెలిసి శక్తివంతమైన రచన చేయగలధీశాలి. నారాయణరెడ్డి చక్కని భావనా, సంస్కారమూ గలకవి. 'నారాయణరెడ్డి గేయాలు' అన్నగ్రంథంలో సంధానితము లయిన ఆయనగేయాలు రసవంతములు-భావనామహితములు. హృదయానికి జోలపాడేరచనలు ఆయనగేయాలు. ఆయన గేయాలు చదివే తీరు హాయి నిస్తుంది.

ఇంకా అనేకులు గేయరచనలు చేపట్టి రచిస్తున్నారు. ఆధునికాంధ్రవాఙ్మయంలోని గేయరచనల కిది దిఙ్మాత్ర ప్రదర్శకము.

———

భువనవిజయము

by

VIDWAN, T. KODANDARAMAIAH, B.O.L. (HONS.)

Professor of Telugu.

[తెలుగు సాహిత్యచరిత్రలో కవితకు పెండ్లిపందిళ్లు వెలసిన కమనీయకాలం శ్రీ కృష్ణదేవరాయల యుగం. తెలుగుకవి ఆనాడు పొందిన వైభవం మరి యే కాలంలోనూ పొంది యుండ లేదు. అష్టదిగ్గజ కవీశ్వరులను తన ఆస్థానంలో అలంకరించుకొన్న రాయలవారి సాహిత్యగోష్ఠు లన్నీ వారి 'భువనవిజయ' సౌధంలోనే జరిగినవి. భువనవిజయ సభాభవనంలో ఆలనాడు జరిగిన సాహిత్యగోష్ఠి వైభవాన్ని తలపునకు తెచ్చే ప్రయత్నఫలమే యీ నాటిక]

(గతసంచిక తరువాయి)

మూడవరంగము :

పెద్ద : ప్రభూ! సామంత దండనాథులనూ, కవీశ్వరులనూ వెంటనే రమ్మని కబురు పెట్టినారు. కారణం?

కృష్ణ : పెద్దన్నగారూ! నిన్న రాత్రి చతుర్థయామంలో మాకొక స్వప్నం వచ్చింది. ఆస్వప్నఫలం ఏలాంటిదో తెలుసుకుందామనే మిమ్ముల నందరినీ యిక్కడ సమావేశపరిచాము.

తిమ్మ : ప్రభూ! ఆ స్వప్నవివర మెలాంటిదో సెలవిస్తారా?

కృష్ణ : రాత్రి మాకు స్వప్నంలో ఆంధ్రనాయకస్వామివారు దర్శనం అనుగ్రహించారు. ఆహా! ఎంత దర్శనీయమైనది ఆమూర్తి! ఆనందపారవశ్యంలో మేము మైమరిచి ఉండగా స్వామివారు మమ్మల్ని కావ్యరచన కుద్బోధిస్తూ ఇలా ఆనతిచ్చారు.

ఎన్నినుఁ గూర్తు నన్న, విను,
మే మును దాల్చినమాల్య మిచ్చిన
ప్పిన్నది రంగమం దయినపెండిలి
సెప్పుము మున్ను గొంటి నే
వన్ననదండ యొక్కమగవాఁ డిడ,
నేను దెలుంగురాయఁడన్
కన్నడరాయ! యక్కొదువ గప్పు
ప్రియాపరిభుక్తభాక్కథన్.

తెలుగు భాషలో ఆకావ్యం వ్రాసి మాయిలవేల్పయిన శ్రీ వేంకటేశ్వరస్వామివారికి అంకిత మిమ్మని కూడా ఆదేశించారు. దానివల్ల మాకు ఉత్తరోత్తరాభివృద్ధి అవుతుం దట. ఈ స్వప్నఫలం వివరించవలసిందిగా పండితులను అభ్యర్థిస్తున్నాను.

పెద్ద : నిన్న యేలినవారితో కలిసి స్వామి దర్శనార్థం పోయినప్పుడే అనుకున్నాను. ఈ రోజు ఏదో గొప్పవిశేషం జరుగుతుం దని - సరిగ్గా అలాగే జరిగింది. నా అంచనా వృధా పోలేదు.

తిమ్మ : ప్రభూ!

దృశ్యతే భగవాన్ యస్య స్వప్నే సర్వశుభావహః
తస్మి న్నేవ దృఢా భక్తి ర్జాయతే తస్య సంతతమ్

అని శాస్త్రం. స్వామే స్వయంగా దర్శన మిచ్చిన మీ స్వప్నం సర్వశుభావహ మైం దని నా అభిప్రాయం.

పెద్ద : సర్వశుభావహం మాత్రమే కాదు. సద్యః ఫలదం కూడా.

అరుణోదయవేళాయాం దశాహేన ఫలం లభేత్
గోవిసర్జనవేళాయాం సద్యః స్వప్నఫలం లభేత్.

అని శాస్త్రం చెబుతున్నది.

కృష్ణ : మాకు నిన్న స్వామిదర్శనానికి పోయి నప్పటినుంచీ పరమభాగవతురా లయినగోదాదేవి పవిత్రచరిత్రాన్ని ప్రబంధంగా సంతరించా లని సంకల్పం కలుగుతున్నది. కావ్యనామకరణం కూడా పెద్దన్నగారు నిన్ననే చేశారు.

పెద్ద : కావ్యనామకరణం నేను చేశానా? అ దేమి ప్రభూ!

కృష్ణ : ఆముక్తమాల్యద అని మీరు నిన్న ప్రసంగవశాత్తుగా ఆదేవిని పేర్కొన్నారు జ్ఞాపక ముందా? ...విప్రవాక్యం జనార్దనః... అన్నారు పెద్దలు. అదే ఉపశ్రుతిగా గ్రహించి మేము రచింపబోయేకావ్యానికి ఆపేరే పెట్టదలచుకొన్నాము.

తిమ్మ : ప్రభూ! గోదాదేవి వృత్తాంతంలో ఒక మహాప్రబంధంగా తీర్చి దిద్దగలంత వస్తుసంపద ఉన్నదా అని నా అనుమానం.

పెద్ద : ఆమాట వాస్తవమే కావచ్చును. కాని యేలినవారిని నే నొకటి అభ్యర్థిస్తున్నాను. తమకావ్యం వైష్ణవధర్మసర్వస్వంగా రూపొందాలని నాఆశయం. వైష్ణవసిద్ధాంతం ప్రతిపాదించే గ్రంథాలు సంస్కృతంలోనూ, తమిళంలోనూ చాలా ఉన్నవి. తెలుగులో బొత్తిగా లేవనే చెప్పవచ్చు. కనుక అనుషంగికంగా ఇతర వైష్ణవకథలను కూడా జోడించి కావ్యనిర్మాణం చేయవలసిన దని నావ్యక్తిగత మైనఅభ్యర్థన.

కృష్ణ : మేమూ అదే అనుకుంటున్నాము. వైష్ణవపరమభాగవతులలో కావ్యనాయకులు కాదగినవారు చాలామంది ఉన్నారు. ఆ అందరిలోనూ కూడా తాను పాడిన పాటలోని సగం ఫలా న్నైనా ఇయ్య నని బ్రహ్మరాక్షసుడితో చెప్పి కైశికీగానఫలాన్ని లోకానికి చాటిన కురుంగుడి మాలదాసరికథంటే మాకు చాలా ప్రీతి. యామునాచార్య చరిత్ర కూడా ప్రాసంగికంగా చెప్పదగు నేమో ఆలోచించవలసి ఉంది.

పెద్ద : ప్రభూ ! శాస్త్రజన్యజ్ఞానంకంటే మూఢభక్తే భగవత్ప్రాప్తికి ఉత్తమసాధన మని చాటినఖాండిక్యకేశిధ్వజుల వృత్తాంతం కూడా. ఇందులో అనుసంధింప దగు నేమో ప్రయత్నించవలసిన దని నా అభ్యర్థన. వైష్ణవధర్మం లోకంలో నాలుగు కాలాలపాటు నిలదొక్కుకొని ఉండడానికి ఆకథ యెంతైనా ఉపకరిస్తుం దని నానమ్మకం.

తిమ్మ : ప్రభూ ! మా కంటే మీకు లోకానుభవం హెచ్చు. యుద్ధాలకై కదలిపోయి నప్పు డల్లా తమకన్నో కొత్త కొత్త అనుభవాలు కలగడానికి అవకాశం ఉంది. దేశాటనం పండితమిత్రతా చ అన్నారు. తమకు ఈ రెండు సౌభాగ్యములూ ఉన్నవి. మాకో పండితమిత్రత ఒక్కటే. అదీ మీ అనుగ్రహంవల్ల కలిగిందే. అందుచేత తాము పొందిన ఆయా అనుభవాలకు దర్పణంగా ఉండేలాగు తమ కావ్యాన్ని తీర్చి దిద్దవలసిం దని మా కోరిక.

కృష్ణ : మీరు కోరిన యీ లక్షణాలు అన్నీ కలకావ్యనిర్మాణం మాతలకు మించినభారమే అయినా భగవదాజ్ఞగా స్వీకరిస్తున్నాము. ఆముక్తమాల్యదాదేవికి ఆ శ్రీరంగనాథులు అనుగ్రహించినట్లే మా యిలవేల్పు శ్రీ వేంకటేశ్వరస్వామి మమ్ములను కృతార్థులనుగా చేయగల డనే ఆశిస్తున్నాము.

తిమ్మ : సాహితీసవ్యసాచు లయినపెద్దయ్యంగా ర్లుండగా తమకు సంకోచం ఎందుకు ప్రభూ!

కృష్ణ : సవ్యసాచి అంటే జ్ఞాపకం వచ్చింది. మాకు చాలా రోజులనుంచీ ఒక్క తీరనిసందేహం ఉన్నది. దాశరథులు గొప్పవారా ? పాండవులు గొప్పవారా? అని. పరిష్కారానికై ఈ సమస్యను విద్వాంసుల ముందు ఉంచుతున్నాము.

పెద్ద : శ్రీరామచంద్రమూర్తి ఆదర్శప్రభువు కదా! అంచేత దాశరథులే గొప్పవారు.

కృష్ణ : మా అభిప్రాయం దానికి భిన్నంగా ఉంది. దాశరథులు ఈశ్వరాంశలో జన్మించినవారు కావడంచేత వారి కమానుషశక్తులూ, లోకోత్తరయోగ్యతా కలగడం ఒక వింత కాదు. పాండవుల దగ్గర అలాంటి యీశ్వరాంశ యేదీ లేకపోయినా శక్తులలోనూ యోగ్యతలోనూ వారికి దీటు రాగలిగారు కనుక పాండవులే గొప్పవా రని మా తాత్పర్యం.

చాకలి : దేవరవారు జన్మాంతరంలో ఉన్నా పాండవుల మీద పచ్చపాతం మాన లేదు.

కృష్ణ : ఎవరూ? మడివేలూ! నీవేనా యీమాట అన్నది. మాకు చాలా సంతోష మైంది. నీ కేమి కావలెనో అడుగుకోవచ్చు.

చాకలి : తెలనోణ్ణి యేదో నోటికి వచ్చింది వదిరేశాను. క్షమించండి మా రాజా!

కృష్ణ : భయపడకు. మాకు రెండునాలుకలు లేవు. ఆడిన మాట తప్పం. అడుగు.

చాకలి : అలాగయితే దేవరకోట రాజ్యం యిప్పించండి మా రాజా!

కృష్ణ : అపరిమితానందంతో ఇస్తున్నాము. ఇకమీదట నుండీ నువ్వు దేవరకోటకు ప్రభువ్వి.

పెద్ద : మహాప్రభూ! ఈ సందర్భం నా కొక విషయం గుర్తుకు తెచ్చింది. మన తిమ్మన్నగారు ఏలినవారి మీద ఇటీవల కొన్ని పద్యాలు చెప్పారు. ఈ అభిప్రాయాన్నే వారూ అందులో సూచించారు. తమరు ఆజ్ఞ యిస్తే...

కృష్ణ : అవశ్యం చదవవచ్చు. మాకూ సత్కాలక్షేపం. తిమ్మన్నగారూ! ఏదీ, చదవండి.

తిమ్మ : ప్రభూ! చిత్తగించండి.

సీ. యాదవత్వమున సింహాసనస్థుఁడు గామి
సింహాసనస్థుఁ డై చెన్ను మెఱయ
గొల్లయిల్లాండ్రతోఁ గోడిగించుటఁ జేసి
పరకామినీసహోదరతఁ జూప

మఱి జరాసుతునకై మథుర డించుటఁజేసి
పరవర్గ దుర్గముల్ బలిమిఁ గొనఁగఁ
బారిజాతము నాసపడి పట్టి తెచ్చుట
నౌదార్యమున దాని నడుగువలుపఁ
గీ. గోరి తొలుమేనఁ దన కైనకొదువ లెల్ల
మాన్పుకొన వచ్చి భువనైకమాన్యలీల
నవతరించినకృష్ణుఁడౌ ననఁగ మించె
నరసవిభు కృష్ణరాయ భూనాయకుండు.

కృష్ణ: శ్రీకృష్ణభగవానులకంటే మాలో ఆధిక్యాన్ని రూపించి అధికాభేదరూపకం చేశారు. మామీది అభిమానమే దానికి కారణం కావచ్చు. అయినా మీ పోలికలో అతిశయోక్తి యెక్కువేమో నని ఆశంకిస్తున్నాము.

తిమ్మ: అయితే యీ పద్యం చిత్తగించండి. ప్రభూ !

సీ. చక్రవర్తిమహాప్రశస్తి నాఁడును నేఁడు
చెలఁగి ధర్మక్రమస్థితి ఘటించె
సాధుబృందావనసరణి నాఁడును నేఁడు
వంశానురాగంబు వదలఁ డయ్యె
భూభృదుద్ధరణవిస్ఫూర్తి నాఁడును నేఁడు
గోరక్షణఖ్యాతి గుదురుపఱిచె
సత్యభామాభోగసక్తి నాఁడును నేఁడు
నాకల్ప మవని నింపార నిలిపె
గీ. నాఁడు నేఁడును యాదవాన్వయమునందు
జనన మందెను వసుదేవమనుజవిభుని
కృష్ణుఁ డను పేర నరసేంద్రు కృష్ణదేవ
రాయఁ డను పేర నాదినారాయణుండు.

కృష్ణ: మామీద చెప్పినపద్యం అని కాక నిష్పక్షపాతంగా చూచినా శ్లేషానుప్రాణిత మైన యిందలి రూపకాలంకారం కావ్యాలంకారయోగ్యంగా, హృద్యంగా ఉన్నది.

పెద్ద: ఆంధ్రభోజుల ఆదరం అందుకొన్న యీ కవీశ్వరుల కవిత అచిరకాలంలోనే చిగురు దొడిగి కుసుమితం కావాలని ఆశిస్తున్నాను.

కృష్ణ: దేనికీ కాలం కలిసి రావాలి కదా! వసంతకాలంలోనే కదా కోకిల మధురాలాపం చేస్తుంది.

పెద్ద: ఏలినవారి హృదయం చాలా అగాధ మయింది. నిత్యానుభవం ఉన్నవారికి కూడా దానిలోతు అప్పుడప్పుడు అంతు చిక్కదు.

[నేపథ్యంలో గంటలు.]

కృష్ణ: మధ్యాహ్న ఘంటాధ్వనులు వినవస్తున్నవి. మాకు అనుష్ఠానవేళ అయింది. తరువాత సాయంకాలం కలుసుకొందాం.

* * *

నాలుగవ రంగము

నేపథ్యగానము

సీ. తొలుఁదొల్త నుదయాద్రి శిలఁ దాఁకి తీండ్రించు
నసి లోహమున వెచ్చనై జనించె
మఱి కొండవీ డెక్కి మార్కొని నలి యైన
యల కసవాపాత్రు నంటి రాఁజె
నట సాగి జమ్మిలోయఁ బడి వేగ దహించెఁ
గోన బిట్టేర్చెఁ గొట్టానఁ దగిలెఁ
గనకగిరిస్ఫూర్తిఁ గరఁచె గౌతమిఁ గ్రాఁచె
నవుల నా పొట్నూర రవులుకొనియె
గీ. మాడెములు ప్రేల్చె నొడ్డాది మసి యొనర్చెఁ
గటకపురిఁ గాల్చె గజరాజు గలఁగి పఱవఁ
దోకచి చ్చన నార! యుద్ధురతఁ గృష్ణ
రాయ బాహుప్రతాపజాగ్రన్మహాగ్ని.

శా. హిందూరాజ్యరమాధురంధర
భుజాహిగ్రామణీకంచుక
త్కుందస్వచ్ఛయశోగుళు
చ్ఛయవనక్షోణీధవస్థాపనా
మందీభూతకృపాకటాక్షయ
సకృన్మాద్యత్కళింగాంగనా
బందీగ్రాహవిగాహితోత్తరక
కుబ్ధాటీసమాటీకనా!

బట్టు: [మువ్వలకఱ్ఱ మ్రోగించి]
శ్రీమన్మహారాజాధిరాజ
రాజపరమేశ్వర
వీరప్రతాప
వీరావతార
మూరురాయరగండ
పూర్వదక్షిణపశ్చిమసముద్రాధీశ్వర
యవనరాజ్య స్థాపనాచార్య
గజపతి విభాడ
కటకపురీ చూరకార
విజయీ భవ!
దిగ్విజయీ భవ!

అప్పా: మహాప్రభూ! గజపతివిజయంతో భువనవిజయం సాధించి తాము దక్షిణాపథచక్రవర్తు లయినారు. తమ సమరాంగణ సార్వభౌమత్వం ఉదయగిరి మొదలుగా తాము సాధించిన పూర్వోత్తర దిగ్విజయ యాత్రలవల్ల స్థిరపడ్డది. ఇక సాహితీసార్వభౌమత్వమే స్థిరపడవలసి ఉన్నది. ఉమ్మత్తూరును సాధించిన పిమ్మట మనం ప్రారంభించినభువనవిజయదీక్ష ముగిసినందుకు చిహ్నంగా తమ అభిమతం ప్రకారం ఈ భువనవిజయ సభాభవనం నిర్మింపబడ్డది. ఏలినవారి సాహిత్యగోష్ఠులిక ఈసభాభవనంలోనే జరుగగలవు.

కృష్ణ : అప్పాజీ! మా భువనవిజయప్రాసాదం తమ రాజనీతి గట్టిపునాదిమీద నిర్మింపబడ్డది కనుకనే మేము మా సంకల్పంలో అకృతార్థులము కాలేదు. అయినా మాకు తక్కిన అందరినీ జయించడం ఒక యెత్తు-గజపతులను జయించడం ఒక యెత్తు అయింది. తమ రాజనీతిచాతుర్యమే మాకు అండగా ఉండక పోతే మేము గజపతులను సాధించడం కలలోని వార్త.

అప్పా : ప్రభూ! నాభేదోపాయ మటుంచి మీ భుజపరాక్రమమే కదా తుదకు గజపతిని లొంగ దీసింది. తమ యీ విజయాన్ని కవీశ్వరులు వేనోళ్ళ కీర్తిస్తున్నారు.

అప్పలా : నిజమే! కీర్తిస్తున్నారు. కాని యిందులో నా కేమీ అసహజత కనిపించడం లేదు. ఎంచేతనంటే, చిత్తగించండి.

కృష్ణరాయ స్తువంతు త్వాం కవయో న వయం స్తుమః
నరసింహకిశోరస్య కియాన్ గజపతే ర్జయః—

అప్పా : అప్పలాచార్యులవారూ! నరసింహ కిశోరస్య కియాన్ గజపతే ర్జయః—అద్భుతంగా ఉన్న దండీ మీ ప్రశంస.

పెద్ద : అనుష్టుప్చక్రవర్తులు వారు! అద్భుతంగా ఉండ కేం చేస్తుంది?

అప్పలా : ఆంధ్రకవితామహులు మామీద అవ్యాజంగా అనుగ్రహం కురిపిస్తున్నారు.

కృష్ణ : అప్పాజీ! పండితులతో, కవులతో, దండనాథులతో నిండి ఉన్న యీ దండి సభను చూడగా మాకు ఒక కృతిని అంకితం పొందవలె నని కుతూహలం కలుగుతున్నది.

తిమ్మణ్ణ : మహారాజా! తమ ఆస్థానం సంస్కృతాంధ్ర కర్ణాటద్రవిడ భాషాసాహిత్యాలకు శ్రీరంగభూమిగా విరాజిల్లుతున్నది. ఏ భాషలో కృతి పొందా లని తమ తాత్పర్యం?

కృష్ణ : మాకు అన్ని భాషలయందూ సమాన మైనఆదరమే. ఒకటి యెక్కువ ఒకటి తక్కువ అన్నభేదబుద్ధి మాకు లేదు. అయినా తెలుగులోనే కృతి పొందవలె నని మా సంకల్పం.

గీ. తెలుగదేల యన్న దేశంబు తెలుఁగేను
తెలుఁగువల్లభుండఁ దెలుఁగొకండ
యెల్లబాసలందు నెఱఁగిలి బాసాడి
దేశభాషలందుఁ దెలుఁగు లెస్స.

కు. సర: ఒక భాషలో మాత్రమే అంతంతగా పాండిత్యం గడించి భాషాదురభిమానంతో చెప్పేమాటలకంటే ఇంచుమించుగా దక్షిణదేశభాష లన్నిటిలోనూ సమాన మైనఆదరం పాండిత్యం కలరాయలవారినోట వచ్చిన యీ మాటలు మా కందరికీ శిరోధార్యాలు.

కృష్ణ : మాకు పరమపూజ్యులూ, ప్రీతిపాత్రులూ అయిన పెద్దన్నగారిచేతనే కృతి నందుకోవలె నని మా సంకల్పం.

తే. సప్తసంతానములలోఁ బ్రశస్తిఁ గాంచి
ఖిలము గాకుండునది ధాత్రిఁ గృతియ కాన
గృతి రచింపుము మాకు శిరీషకుసుమ
పేశలసుధామయోక్తులఁ బెద్దనార్య!

క. హితుఁడవు చతురవచోనిధి
వతులపురాణాగమేతిహాసకథార్థ
స్మృతియుతుఁడ వాంధ్రకవితా
పితామహుఁడ వెవ్వ రీడు పేర్కొన నీకున్.

పెద్ద : మహాప్రభూ! తమ ఆనతిని కాదనే ధైర్యం నాకు చాలదు. ఏ కథను రచించవలె నని తమ ఆజ్ఞ?

కృష్ణ :

క. మనువులలో స్వారోచిష
మనుసంభవ మరయ రససముంచితకథలన్
విన నింపు కలిధ్వంసక
మనఘ! భవచ్చతురరచన కనుకూలంబున్.

స్వారోచిషమనుసంభవం రచింపవలె నని మా అభిమతం.

అప్పా : స్వరోచి స్వారోచిషమనువును పొందినట్లు ఏలినవారు కూడా అచిరకాలంలో సంతానవంతులు కావలె నని కోరుతున్నట్లున్నది.

పెద్ద : ఏలినవారు వ్యంగ్యమర్యాదగా సూచించారు. అంతే. దానిని వాచ్యం చేస్తే అందులోని సారస్యం చెడుతుంది.

కృష్ణ : తాము కవీశ్వరులు! ఉన్నది లేనట్లు ఎలా చెప్పగలరో, లేనిది ఉన్నట్లు కూడా అలాగే చెప్పగలరు. అప్పాజీ! పెద్దన్నగారికి కర్పూరతాంబూలము లిప్పించండి.

అప్పా : చిత్తం.

పెద్ద : ప్రభూ! మహాప్రసాదం.

* * *

అయిదవ రంగము

పెద్ద : మహాప్రభూ! మన తిమ్మన్నగారిటీవల హరివంశాంతర్గత మైనపారిజాతాపహరణకథను కావ్యంగా సంతరించినారు. తమ సెలవయితే ఒకసారి తమకా కావ్యం వినిపించవలె నని కుతూహల పడుతున్నారు.

కృష్ణ : హరివంశంలో మే మా కథను చదివి వున్నాము. తిమ్మన్నగారు తెలుగులో దాని కెట్టి రూపురేఖలు

తీర్చారో చూడవలెనని మాకూ కుతూహలంగా ఉన్నది. తిమ్మన్నగారూ! తమ కావ్యంనుండి కొన్ని రసవత్తరఘట్టములను చదవండి. మా ఆస్థానదిగ్గజము లా కావ్యంలోని నిగ్గుతగ్గులను చర్చించవలెనని కోరుతున్నాము.

తిమ్మ : మహాప్రభూ! తాము కావ్యశ్రవణానికి అనుమతించడం నాభాగ్యం. చిత్తగించండి.

నారదుడు ఇచ్చిన పారిజాతపుష్పమును శ్రీకృష్ణుడు రుక్మిణికిచ్చినాడని తెలిసి సత్యభామ యీర్ష్యతో కోపగృహం ప్రవేశించింది. అప్పుడు శ్రీకృష్ణుడామె అంతఃపురంలోకి వచ్చి కోపగృహంలో వున్న సత్యను అనునయించినఘట్టంనుండి—

తల వాంచి సుగుడ ముసు గిడెఁ
గొలుకుల డిగజాఱి జాలుకొను బాష్పంబుల్
వల దని చెక్కుల లవలీ
దళపతితమరందబిందుతతిఁ బురుడింపన్.

ఓ ర్పొకయింత లేనివిక
　చోత్పలలోచన చిత్తవీథిఁ జ
ల్లార్పఁగ నీలనీరదశుభాం
　గుఁడు వే చనుదెంచె నంచుఁ గం
దర్పహుతాశను న్వెలికిఁ
　దార్చుసఖుండునుబోలె వేడిని
ట్టూర్పు దళంబుగా నిగిడె
　నున్నమితావరణాంశుకాంత మై.
మానవతి యిట్లు మానని
మానక్రోధములచేఁ గుమారిలి చింతా
ధీనగతి నుండ మదిలో
నూనినప్రేమమున నంబుజోదరుఁ డనియెన్.

ఇందునిభాస్య! మైతొడవు
　లేల ధరింపవు నున్నగావు లీ
వెందును మాన లేవు దెలు
　పేటికిఁ గట్టితి వీటికారుచుల్
కెందలిరాకుమోవిఁ దులకిం
　పఁగఁ జేయక యున్కి యేమి నీ
చందము వింత యయ్యెడు
　నిజంబుగ నా కెఱుగంగఁ జెప్పుమా.
పడతీ! నీ మధురాధరామృ
　తము నీ బాహాపరీరంభమున్
బడయన్ ధన్యుఁడఁ గాక
　యుండిన ననుం బాటించి యొక్కింత నీ
నిడువాలుంగడఁగంటఁ జూడు
　మనుచు న్నిల్లోపమిం బైచెఱం
గొడియం జే విరిదమ్మి ప్రే
　యుటకు నై యుంకించి జంకించినన్.
పాటలగంధి చిత్తమునఁ
　బాటిలుకోపభరంబు దీర్ప నె
ప్పాటను బాటు గామి మృదు
　పల్లవకోమలతత్పదద్వయీ
పాటలకాంతి మౌళిమణి
　పంక్తికి వన్నియ వెట్ట నా జగ
న్నాటకసూత్రధారి యదు
　నందనుఁ డర్మిలి మ్రొక్కె మ్రొక్కినన్.
జలజాతాసనవాసవాది
　సురపూజాభాజనం బై తన
ర్చులతాంతాయుధుకన్నతండ్రి
　శిర మచ్చో వామపాదంబునం
దొలగం ద్రోచె లతాంగి యట్ల
　యగు నాథుల్ నేరముల్ సేయఁ జే
రలుకం జెందినయట్టికాంత
　లుచితవ్యాపారముల్ నేర్తురే.

కోపనపదహతిఁ గుహనా
గోపాలుఁడు గాంచి మెయి గగుర్పొడువఁగ ను
ద్దీపితమన్మథరాజ్య
ప్రాపితుఁ డై పలికెఁ గూర్మి బయలుపడంగన్.

కృష్ణ : ఆహా! పెద్దన్నగారూ! కవిత్వమెంత లలితపేశలంగా ఉన్నది. లాలిత్యం వీరి కవిత్వానికి పెట్టని భూషణమని మా అభిప్రాయం. క్లిష్టాన్వయాలు గానీ, కష్టమయినకల్పనలు గానీ వీరి కవితలో మాకు కానరావడం లేదు. భావము కొత్తదైనప్పుడు భాషలోనో, భాష కష్టమైనప్పుడు భావములోనో లాలిత్యం పొదిగించడమన్నది యీ కవిలో నాకొక విశేషంగా గోచరిస్తున్నది.

తిమ్మణ్ణ : ప్రభూ! రుద్రభట్టు అనేకవి కన్నడంలో జగన్నాథవిజయ మని ఒక కావ్యం వ్రాశారు. అందులో పారిజాతాపహరణకథ కూడా ఉంది. మన తిమ్మన్నగారు ఆ కావ్యం చూచారో లేదో—

పెద్ద : మహాప్రభూ! తిమ్మన్నగారి కావ్యంలో కొన్ని భాగాలు నే నిదివరకే చదివాను. జగన్నాథవిజయ చ్ఛాయలు కూడా వీరికావ్యంలో అక్కడక్కడా లేక పోలేదు.

తిమ్మ : పెద్దన్నగారు సెలవిచ్చింది వాస్తవం. ప్రధానంగా హరివంశంనుండే వస్తువును స్వీకరించినా, ఒకటే కథ కావడంవల్ల ఆ కావ్యం కూడా ఏమైనా ఉపకరిస్తుందేమో నని దాన్ని కూడా చదివి అక్కడక్కడా అనుసరించాను.

కుమా : తిమ్మన్న గారు ఇప్పుడు చదివిన ఘట్టంలో కొంత ఔచిత్యవిచారచర్చ చేయవలసి ఉందని నా అభిప్రాయం.

కృష్ణ : ఔచిత్యం తప్పినట్టు మాకెక్కడా గోచరించడం లేదు. పైపెచ్చు ఆ ఘట్టమంతా వ్యంగ్యప్రధానమై ఉన్నట్టు మాహృదయానికి తట్టుతున్నది.

పెద్ద : కాంతాసమ్మితతయా ఉపదేశయుజే - అని కదా శాస్త్రం. ఉత్తమకావ్యధర్మం కూడా అదే.

తిమ్మ : ఎక్కడ తప్పినదంటారు కుమారసరస్వతిగారూ!

కుమా : మనవి చేస్తాను. చిత్తగించండి. సత్యభామకు శ్రీకృష్ణునిమీద అంత కోపం వస్తే రానివ్వండి. అలా రావడం సహజం కూడా. తిమ్మన్న గారు శ్రీకృష్ణుని చేత ఆమెను బతిమాలింపించినారు. ఆమె కంతకూ కోపం తగ్గ లేదు. తిమ్మన్న గారు ఆ తరువాత శ్రీకృష్ణుడంతవానిచేత ఆమె పాదములకు మొక్కించినారు కూడా.

పోనీ - వాదంకొఱకని అలా మొక్కడం కూడా ఉచితమే అని మనం ఒప్పుకున్నా తిమ్మన్న గారు సత్యభామచేత శ్రీకృష్ణుడి శిరస్సును తన్నించడం అనుచితంగా ఉన్నది. దానినీ ఏదో విధంగా సమరించడానికి ప్రయత్నించారనుకోండి తిమ్మన్న గారు. ఆ తన్నుకు శ్రీకృష్ణుని శరీరం గగుర్పొడిచి ఆయనలో ఉన్న కూర్మి బయటబడ్డదన్నారు. ఇందులో ఔచిత్యం దెబ్బ తిన్నదని నా అభిప్రాయం. ఇలా తన్నించడం ఏమాత్రం ఉచితం కాదు.

కృష్ణ : మాకు మాత్రం ఇందులో ఔచిత్యలోపమేదీ కనిపించడం లేదు. మా ఆస్థానవిద్వాంసులీ విషయం చర్చించవలెనని కోరుతున్నాము.

పెద్ద : కుమారసరస్వతిగారూ! ఇలా వర్ణించడం కవిసంప్రదాయసిద్ధమే కాని అన్యం కాదు. వాల్మీకిరామాయణంలో దశరథుడు కైకేయికి మొక్కినాడు. శాకుంతలంలో మహాకవి కాళిదాసు దుష్యంతుణ్ణి శకుంతల పాదాలమీద పడవేసినాడు. నాయిక పాదాలకు నాయకుడు నమస్కరించడం కవిసంప్రదాయసిద్ధమైనవిషయం. ఇందులో ఔచిత్యలోపమేదీ లేదనే నా అభిప్రాయం.

అప్ప : అమరుకావ్యంలోని యీ శ్లోకం కుమారసరస్వతి గారికి కలిగినసందేహం పోగొడుతుందనుకుంటున్నాను.

సాలక్తకేన నవపల్లవకోమలేన
పాదేన నూపురవతా మదలాలసేన
యస్తాడ్యతే దయితయా ప్రణయాపరాధాత్
సోఽంగీకృతో భగవతా మకరధ్వజేన.

కనుక లౌకికౌచితి వేఱు, కావ్యౌచితి వేఱు అని కుమారసరస్వతిగారు గ్రహించవలెను.

పెద్ద : అంతదూరం పోనక్కర లేదు. అసలు తిమ్మన్న గారు సత్య తన్నినదని చెప్ప లేదనే నాఅభిప్రాయం. తొలగం ద్రోసె లతాంగి అన్నారు. అంతే. దానినే అవసరం కోసం శ్రీకృష్ణుడు నీవు తాచినయది నాకు మన్ననయ అని తాపుగా మార్చుకొన్నాడు. ఇలా చెప్పుకుంటే సరిపోతుందనుకుంటున్నాను. ఇన్ని తర్జనభర్జనలవసరం లేదు. ఏమి కుమారసరస్వతి గారూ!

కుమా : పెద్దన్న గారు సెలవిచ్చినవ్యాఖ్యానం చాలా చక్కగా ఉంది.

పెద్ద : తిమ్మన్న గారూ! ఆశ్వాసాద్యంతపద్యాలు కూడా చదవండి.

తిమ్మ :

క. ప్రతివర్ష వసంతోత్సవ
కుతుకాగతసుకవినికరగుంభితకావ్య
స్మృతిరోమాంచవిశంకిత
చతురాంతఃపురవధూప్రసాదనరసికా!

క. శ్రీసదనలోచనాబ్జద
యాసారమరందపోషితార్థిభ్రమరో
ల్లాసగుణమలయకూట
ప్రాసాదనివేశ! కృష్ణరాయమహీశా!

కృష్ణ : మలయకూట ప్రాసాదనివేశ! చతురాంతఃపురవధూప్రసాదనరసికా!... ఈ సంబోధనలు సాభిప్రాయంగా, సాకూతంగా ఉన్నవి. మాకేదో ఇందులో నిగూఢభావం ధ్వనిస్తున్నది.

పెద్ద : ధ్వనిరుత్తమకావ్యస్య అన్నారు కదా.

కృష్ణ : (కొంతసేపు ఆలోచించి) ఓహో! ఎంత సూక్ష్మమైనధ్వని. తిమ్మన్న గారూ! మీకు చాలా కృతజ్ఞుణ్ణి. లోకానికాదర్శప్రాయుడైననాయకుడుగా చిత్రించారు మీరు మీ శ్రీకృష్ణుణ్ణి. మాకు చాలా సంతోషమైంది. మాబహుమానం ఇది స్వీకరించండి.

తిమ్మ : ధన్యోస్మి. మహాప్రసాదం.

పెద్ద : తిమ్మన్న గారూ! మీ కృషికి తగినఫలితం లభించినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను.

* * *

ఆఱవ రంగము

[పల్లకి మ్రోత-ఉత్సవసంరంభం - జనులకోలాహలం- సన్నాయి మేళధ్వనులూ-మంగళతూర్యరావాలూ - కలకలం- నేపథ్యంలో వినవస్తుండగా]

కుమా : ధూర్జటికవిగారూ! తమ కాళహస్తిమాహాత్మ్యం ఎందాకా వచ్చింది?

ధూర్జ : ఇంచుమించుగా పూర్తి అయినట్లే బాబూ! త్వరలోనే పూర్తి చేసి రాయలవారి సమక్షంలోనే వినిపిద్దామని అనుకుంటున్నాను.

కుమా : రాయలవారు పరమవైష్ణవులు కదా! శైవమత ప్రతిపాదకమైన మీ గ్రంథం వినడానికి అంగీకరిస్తారంటారా ?

ధూ : రాయలవారికి భాషాద్వేషంలాగే మతద్వేషం కూడా లేదు. కళకు ఈ భాషనీ, ఆ భాషనీ, ఈమతమనీ, ఆమతమనీ భేదభావం ఉండరాదని వారి అభిమకళనుతం కళనుగానే ఆరాధిస్తారుగానీ యిలా భాష, మతం అని సంకుచితదృష్టితో అడ్డగోడలు నిర్మించుకోవడమంటే ఆయనకు సుతరామూ గిట్టదు. ఇంతెందుకు ? ఇదే చూడండి. మీరు తమిళ కవీశ్వరులయినా మీమీద వారికేం ఆదరం తక్కువగా ఉంది? అలాగే నేను శైవుణ్ణయినా యెన్నడూ వారు నన్ను గానీ, మా మతాన్ని గానీ చిన్నచూపు చూడలేదు. సర్వసమదృష్టి కలయిలాంటి ప్రభుసత్తములకాలంలో జీవించి ఉండడం నిజంగా మనం చేసుకున్న అదృష్టమే అని నా అభిప్రాయం.

కుమా : యథార్థం సెలవిచ్చారు ధూర్జటిగారూ! సాహిత్యానికి స్వర్ణయుగం అయినరాయలవారి కాలంలో కవిగా పుట్టినవాడు అదృష్టవంతుడు. కవులకు ఇలాంటి ఆదరణ, సత్కారం నభూతో నభవిష్యతి అని నా విశ్వాసం. ఇప్పుడు చూడరాదూ - దక్షిణాపథమునకంతకూ సార్వభౌములయినరాయలవారేమి? పెద్దన్నగారి పల్లకిని స్వయంగా మోయడమేమి? ఎంత భాషాభిమానం లేకపోతే వారీపని చేస్తారు?

ధూ : ఇంతకుమునుపు కవిగండపెండేరాన్ని కూడా స్వయంగానే పెద్దన్నగారి పాదానికి తొడిగారు కదా! కనక సాహిత్యసమారాధనంలో రాయలవారిని మించడం మాట అలా ఉంచి ఆయన సరసను నిలవగలవారు కూడా యెవరూ ఉండరనే నా అభిప్రాయం... ఏదో మాటమీద మాటగా చాలా దూరం వచ్చాము. అన్నట్టు నా కాళహస్తిమాహాత్మ్యములో శైవభక్తాగ్రేసరుడయినతమిళ కవి నక్కీరదేవుని చరిత్రను కూడా చేర్చవలెనని అభిప్రాయపడుతున్నాను. ఆయన మహిమాదికం కాళహస్తిలో భక్తకోటివల్ల విని చాలా ముగ్ధుణ్ణయాను. ఆయన జీవితానికి సంబంధించిన వివరాల విషయంలో తాము కొంత నాకు సాయం చేయవలసిందని కోరుతున్నాను.

కుమా : అవశ్యం. అవశ్యం చేస్తాను. మా తిరువిళయాడల్ పురాణంలోనూ, తిరుక్కాళత్తి మాహాత్మ్యంలోనూ నక్కీరదేవునికథ ఉంది. మనం యిద్దరం కలిసి ఒకమాటు ఆ కావ్యాలను రెంటినీ దగ్గర పెట్టుకుని చూస్తే మీ కెంతో ఉపకారం జరుగుతుందని నా నమ్మకం.

ధూ : అంతకంటేనా? పోదాం పదండి. ఊరేగింపు భువనవిజయం సమీపించినట్టుంది.

* * *

ఏడవ రంగము

అప్పా : ప్రభూ! మనసామంతదండనాథులూ, అమరనాయకులూ మాత్రమే కాక ప్రత్యేకాహ్వానంమీద యిరుగుపొరుగు రాజ్యాల ప్రభువులూ, న్యూనిజ్ మొదలైనవిదేశరాయబారులూ కూడా యీనాటి కృతిసమర్పణమహోత్సవానికి విచ్చేసి ఉన్నారు. సంస్కృతాంధ్ర కర్ణాట ద్రావిడ భాషాకవీశ్వరులు సమావేశమయినారు. పెద్దన్నగారి కృతిసమర్పణానికి అనుమతించవలసిందని మనవి.

కృష్ణ : అప్పాజీ! మా భువనవిజయసభాభవనం ఈనాడు కవిపండితమండలితో నిండి ద్విగుణీకృత శోభతో కలకలలాడుతుండడం చూడగా మాకు బ్రహ్మానందంగా ఉన్నది. సప్తసంతానాలలోఒకటైనసత్కావ్యాన్ని అంకితం పొందడం యీనాడు మా ఆనందాన్ని ఇనుమడింపజేస్తున్నది. పెద్దన్నగారి కావ్యం సాంతం విన్నతరువాత అద్వితీయభుజపరాక్రమంతో మేము సాధించిన యీ సువిశాలసామ్రాజ్యం కాలక్రమాన విచ్ఛిన్నమైపోయినా, యీ కృతివల్లనైనా, మాకీర్తి చిరస్థాయిగా నిలిచిపోగలదని మాకు విశ్వాసం యేర్పడుతున్నది. తెలుగులో విశిష్టమైన ప్రబంధమార్గానికి యీ కావ్యం ఆదర్శప్రాయం కావాలనీ, కాగలదనీ మాఆశయం. పెద్దన్నగారూ! ఇక కృతిసమర్పణ కానివ్వండి.

పెద్ద : సభాయై నమః. మహాప్రభూ! సదస్యులారా! ఇన్ని దినములుగా నా కావ్యం ఆదరంతో విన్నందుకు మీ కందరికి నేను కృతజ్ఞుణ్ణి. విశేషించి యేలినవారికీ, ఆస్థానవిద్వత్కవులకూ నా కావ్యం ప్రీతిపాత్రం కావడం నా అదృష్టవిశేషమే. దీన్ని రాయలు అంకితం గొనడం నా పూర్వజన్మపుణ్యవిశేషం. అంకితాంకపద్యములు చదవడంతో యీ కావ్యం వారి కంకితమివ్వడానికి అనుమతింప వలసిందిగా యిక్కడ సమావేశమైనవిద్వజ్జనులనూ, అశేషప్రజానీకాన్నీ అర్థిస్తున్నాను.

క. అవిరళవితరణవిద్యా
నవరాధేయునకు సజ్జనవిధేయునకున్
కవితాస్త్రీలోలునకున్
కవిటంకనటద్యశోబ్ధికల్లోలునకున్.

క. దిగధీశాసహ్యధగ
దగితేదరుచిప్రతాపతపనస్ఫురణ
స్థగితద్యుమణికి నిమిషా
ర్థగృహీతకళింగరాజతనయాగ్రణికిన్.

క. కరుణాకర వేంకటవిభు
చరణస్మరణప్రసంగసంగతమతి కీ
శ్వరనరసింహమహీభృ
ద్వరనందన కృష్ణరాయధరణీపతికిన్.

అభ్యుదయపరంపరాభివృద్ధిగా, శ్రీమదాంధ్రకవితాపితామహ సర్వతోముఖాంక పంకజాక్ష పాదాంబుజాధీన మానసేందిందిర నందవరపురవంశోత్తంస శఠకోప తాపస ప్రసాదాసాదిత చతుర్విధకవితాల్లసాని చొక్కయామాత్యపుత్ర పెద్దనార్యప్రణీతంబైనమహాప్రబంధంబునందు సర్వంబును షష్ఠాశ్వాసము.

ప్రభూ! నా కావ్యకన్యకను పరిగ్రహింప వేడికోలు.

కృష్ణ : మహాప్రసాదం.

[నేపథ్యంలో మంగళతూర్యారావం]

కృష్ణ : పెద్దన్నగారూ! ఈ చందనతాంబూలములూ, అగ్రహారదానశాసనములూ స్వీకరించండి.

పెద్ద : ప్రభూ! మహాప్రసాదం.

తిమ్మ : ఏలినవారీనాడు సాహితీసార్వభౌములు కూడా అయినారు.

న్యూనిజ్ : ప్రభూ! మీదేశంలో జరిగే యీ కవిసత్కారం, సాహిత్యాదరం చూచి నేనూ నాతోబాటు ఇక్కడ ఉన్న విదేశరాయబారులూ ముగ్ధులమవుతున్నాము. దక్షిణాపథమునంతనూ రాజకీయంగా మాత్రమే కాక సాంస్కృతికంగా కూడా ఏకం చేసిన మీ కృషి ప్రశంసనీయం. ఏ భాషవారైనా, ఏ మతంవారైనా దాక్షిణాత్యులది ఒకే సంస్కృతి, ఒకే సంప్రదాయం అనడానికి భువనవిజయంలోని మీ సాహిత్యపూజ కలకాలానికీ కనువిప్పుగా ఉండగలదని నా విశ్వాసం.

కృష్ణ : న్యూనిజ్! విదేశీయులైనా మీరు మా హృదయం చక్కగా గుర్తించారు. సంతోషం. ఈ భువనవిజయం మా హృదయాన్ని ప్రతిఫలిస్తూ తరతరాలకూ ఆశాజ్యోతి కాగలదు.

[నేపథ్యంలో]

క. భువనవిజయాఖ్యసంస
న్నవరత్నవిభాప్రభాతనలినాప్త! రమా
ధవచరణకమలసేవా
ప్రవణమతీ! వీరరుద్రపర్వతవజ్రీ!

---

* అంజలి

by

VIDWAN, B. BHAVANARAYANA, B.O.L.

Lecturer in Telugu.

నీ నోటినుడులలో నిబిడమై యుండును, హూణసాహిత్యంపు జాణతనము,
చవులూరఁ దనియించు శబ్దమాధుర్యంబు, రసన కెక్కినయిక్షురసముమాడ్కిఁ,
బరిమళించుచు నుండుఁ బల్కుపల్కున నీదు, చతురగంభీరార్థసారభంబు,
ధారయై ప్రవహించి తాండవించుచు నుండు, వాక్యాలవరుస నీ వదనమందు,
ధన్యమయ్యెను ధనకోటి! ధరణియందు, నీదుచరితమ్ము నరయంగ నిక్కువమ్ము
భవ్యమగుఁ గాత మధ్యక్షపదవితోడ, నీ కళాశాల వసుధలో నెమ్మి మీఱ!

* ప్రొఫెసరు టి. ధనకోటి, యమ్. ఏ. గారు ఆదిరాంపట్టణ కళాశాల కధ్యక్షులుగా నియమితు లయినప్పుడు వారి గౌరవార్థము జరగినసభలోఁ దత్ప్రశంసగాఁ జదివినపద్యము.

ఘోషయాత్ర

by

VIDWAN, B. BHAVANARAYANA, B.O.L.
Lecturer in Telugu.

దురాలోచన :

ధృతరాష్ట్రుఁడు పాండవుల కష్టములఁ దలంచుకొని చింతించుటఁ గాంచి దుర్యోధనుఁడు కర్ణశకునులతో నొక్క యేకాంతప్రదేశమునకుఁ జనెను. అంత మిత్రుఁడగు కర్ణుఁ డాతనితో నిట్లనెను. 'రాజా! శౌర్యసంపన్నులైన పాండవు లిప్పు డరణ్యముల పాలయిరి గదా! మున్ను ధర్మజునిచేఁ బెంపొంది కీర్తిగాంచిన యింద్రప్రస్థ మిప్పుడు నీ యధీన మైనది. పశ్చిమోత్తరపూర్వదేశస్థులైన రాజులెల్లరు నీకు సామంతులై కప్పములను గట్టుచున్నారు. మహేంద్రవైభవముగా నీ విశాలభూమి నంతయు నేలికొమ్ము. సమస్తప్రజానీకము హృదయానందముతో నీ శుభోదయమునే సర్వదా కాంక్షించుచున్నారు. నీ సోదరులెల్లరు నీ కనురక్తులై నిన్ను సేవించుచున్నారు. కావున నీ వీ మహదైశ్వర్యముతో సూర్యునిపగిది ప్రకాశించుచున్నావు.

పాండవు లిప్పుడు పరమదుఃఖార్తులై ద్వైతవన సరోవర ప్రాంతమున నున్నట్లు విన్నారము. నీ రాజ్య వైభవము వారి సమక్షమునఁ బ్రదర్శించి వారి దుఃఖముల దుర్భర మొనరింపుము. అప్పుడే మముబోంట్ల మిత్రులకు మోదమును నీ సంపదలకుఁ దగియెడుఫలమును సిద్ధింపఁ గలవు. నీ శత్రువులు నీ భోగభాగ్యములఁ గాంచి నిలువున నీరైననాఁడే నీ సంపద కర్థముగలుగగలదు. నారలు ధరించి ఆకులలములు దినుచు నటవీవాసమున విపద్భారమునొందినఫల్గునుఁడు నీ రాజ్యవైభవములను దిలకించి శోకించుచుండ నాతని గాంచుటే మన కమితానందము గదా! అంతియే గాక ద్రౌపది నీ దేవేరుల నిస్తులభోగభాగ్యములను జూచి యాపాదమస్తము క్రుంగిపోయినప్పుడే నీ సార్వభౌమత్వమునకు సార్థకత'—అని పల్కు నరాధేయునితో సుయోధనుఁడిట్లనెను. 'మిత్రమా! నా యభిమతమును నిట్టిదే. ఐనను మన మాద్వైతవనమునకుఁ బోవుటకు జనకుఁ డంగీకరింపఁ జాలఁడు. అందు పాండవు లుండుటచే వారితో విగ్రహమునకే మన పయనమని మన పూనిక నాతఁడు మన్నింపఁజాలడు. అంతియే కాక భుజబలవిక్రమోపేతు లనియు, మహాతపోనిధు లనియుఁ బాండవులనుగూర్చి సర్వదా తలపోయుచు వారికై నిష్కారణముగ భీతిల్లుచుండును. వే యేల? ఇంత సేపును నాతఁ డా సోదరపంచకమును దలపోయుచుఁ గడుంగడు విచారాయత్తచిత్తుఁ డయ్యెను. విదురుఁ డాతనికిఁ గూర్చుహితుఁడు. జూదంబునాఁటనుండియు నీ విదురుఁడు పాండవపక్షపాతి యై మెలఁగుచున్నాడు. మన యీ ప్రయత్నము సుంతేనియుఁ దెలిసిన నెల్ల విధముల కార్యభంగ మగును. కావున రహస్యముగా నీ విషయము నాలోచించి వృద్ధరాజున కెఱిఁగించుటే శ్రేయము. ఇందు మీ యిరువుర బుద్ధికుశలతయుఁ బ్రదర్శించి నాకుఁ గర్తవ్యము నివేదింపుఁడు. మనము రేపకడ వచ్చి కురుపితామహుఁ డైనభీష్ముని, కురువంశోత్తముఁ డైనతండ్రిని నొడంబఱిచి వెడలుద' మని వారిని వీడ్కొలిపి రారాజభ్యంతరగృహమున కరిగి యా రాత్రి నెట్లో గడపి ప్రాతఃకాలమున మరల మామను మిత్రుని గలిసికొనెను. అంతఁ గర్ణుఁ డా దుర్యోధనున కిట్లనెను. 'సార్వభౌమా! నా కొక యుపాయము దోఁచుచున్నది. ద్వైతవనములో మనగోకదంబము లున్నవి గదా! వాని పరామర్శను గాంక్షించినచో రా జంగీకరింపఁగలఁడు. మనయభీష్టమును నెఱవేరగలదు' అనెను. అందులకు శకునియుఁ గడు ముదమందెను. అంత నా మువ్వురు తక్షణంబే సమంగనామధేయుఁ డైనగోపాలకు నొక్కని రావించి వానికిఁ జెప్పఁదగురీతి బోధించి ధృతరాష్ట్రుపాలికిఁ జని యెట్టకేలకు ఘోషయాత్రకై యనుమతి వడసిరి.

ధృతరాష్ట్రుని మనస్తాపము :

పాండవు లరణ్యవాసముఁ జేయుచుఁ గామ్యకవనమును విడిచి దుర్గమారణ్యములను బెక్కింటిని గడచి ద్వైతవనమును జేరిరి. అంత హస్తినాపురమునుండి సరసకథాకథనకుశలుం డగు బ్రాహ్మణుఁ డొక్కఁడు వారినిఁ జేరి వారి సేమము లారసి మరలి కరిపురమును జేరెను. ధృతరాష్ట్రుఁ డావిప్రుని పాండవుల సేమములనుగూర్చి ప్రశ్నించెను. ఆ భూసురుఁడు ధృతరాష్ట్రునితోఁ బాండవు లనుభవించుచున్న కష్టపరంపరలను విశదపఱిచెను. పరమశోకార్త యైనపాంచాలి యిడుమపాటును వర్ణించి చెప్పెను. ఆ మాటలకు వృద్ధరా జెంతయు వేడినిట్టూర్పు నిగిడించి యిట్లు చింతించెను.

'నేఁ జేసినకీడుచేతను నా తనయుని యజ్ఞానముచేతను బుణ్యశీలు రగుపాండవుల కెన లేనియాపదలు సంభవించినవి గదా! కురుకుల సందీపకుఁ డగుధర్మరాజు విధిచేఁతలకు లోనై కడు దుఃఖముల పాలయ్యెను. స్వచ్ఛమైనగాలి వీచుచుండ మహాసౌధములలో హంసతూలికాతల్పములపై నిద్రించి వేకువ వంది మాగధవైతాళికాది స్తుతిపాఠకులచే మేల్కొల్పఁబడు ధర్మరా జిప్పు డరణ్యములో వట్టినేలపై శయనించి శివారుతంబులచే మేల్కొనుచున్నాఁడు. మత్తగజము పగిదిమదించి కరికరములవలె దీర్ఘబాహుఁ డగువాయునందనుఁడు మహోద్వేగాత్ముఁడై డస్సినయేనుఁగువలె నరణ్యవాస మనుభవించుచుండెను. అన్నలును తమ్ములును భార్యయు దుఃఖవివశులై యుండుటఁ గాంచి ఫల్గునుఁ డగ్రజునాజ్ఞకు లోనై చేయునది లేక నాకుమారుల విపరీతకృత్యముల నెన్నుచు మహోగ్రభుజగమువలె రోజుచు శోకక్రోధములు పెనవైచుచుండ నాత్మలోనే మని చింతించుచుండునో! సుకుమారగాత్రు లగుకవలు విధి విలాసముచే నరణ్యవాస మనుభవించు టెంతయు నాశ్చర్యము!

శత్రుజనభీకరుఁడును నున్నతభుజాగ్రములచే మహాతేజశ్శాలియు నైనపవనతనయుఁ డన్నగారి సత్యపాశములకుఁ గట్టువడి కాలగతి ననుసరించి యిట్టి ఘోరవిపత్తు లనుభవించుచుండెనే కాని వాని మన స్సెంతయుఁ గ్రోధపూరితము. శకునికైతవమును, దుశ్శాసనుని దుష్కర్మమును, కర్ణుని తులువతనమును, దుర్యోధనుని దుర్ణయమును హృదయవిదారకము లగుచుండ, వనవాసాయాసముచే నంతకంతకుఁ గ్రోధాగ్ని ప్రజ్వరిల్లి సర్వాంగముల దహించుచుండ భీముఁడు జేవురించిన మొగముతో ముడివడిన బొమముడితో నవుడుఁ గఱచుచు భీకరాకారుఁడై గోచరించుచుండును. నా పుత్రమిత్రసమూహమున కంతకు నాతఁడే మిత్తి. ధర్మజుని హృదయమున నంతగాఁ గ్రోధము లేదు. విజయుని డెందమునను నంతగాఁ గలుగ దలుక. ఇఁక భీముఁ డన్ననో యనవరతరోషావేశముచే నంతకతుల్యుఁడు. అర్జునానిలప్రేరితమై విజృంభించిన వాయుతనయదావానలము, స్వేచ్ఛావిహార మొనర్చి కర్ణసౌబలసహితమైన నా కుమారశతకాననమును దగ్ధపటలము గావింపక మానదు. కర్మఫలము లనుభవించియే తీరవలయును. విధి దాటరానిది. కౌరవులకుఁ బోఁగాలము దాపురించినది. దుఃఖించినఁ బ్రయోజన మేమి? నేను జూదము వల దని వారించినను నా సుతుఁ డాదుర్ణయమునకే పాల్పడి తుద కీరీతి విధివశమునఁ గులక్షయమునకుఁ గారకుఁ డయ్యెను. సుఖదుఃఖములు రెండును కాలానుసరణముగ దివారాత్రములవలె నొకదాని వెనుక నొకటి వచ్చుచునే యుండును. మేలునుగూర్చి మోద మందునెడ ఆపదలును, ఆపత్సమయములందు సుఖములును బ్రాప్తించుట సహజము. మహామేధావు లెప్పుడు నీ రెండు విషయములందు మేరుసమానధీరులై సర్వకాలము సుఖమునే యనుభవింతురు. ఐశ్వర్యమును గోల్పోయి ఘోరారణ్యములలో వసించి కృశించిన పార్థుఁ డనాయాసముగ నిర్జరుల వరప్రభావముచే మహాస్త్రలాభము నందెను. మేనితో దివి కేగి మరలి భువి కేతెంచెను. మహాద్భుతకర్మము లన నిట్టివే కదా! గాండీవము విల్లును, అర్జునుఁడు విలుకాఁడు నట! ఆతని బాణము లమోఘము లట! వే యేల? శ్రీ భూలలామ లిర్వురు నాతని యధీనలే!'—అని ధృతరాష్ట్రుఁడు పరిపరివిధముల శోకాకులితహృదయుఁ డయ్యెను.

యుద్ధము - బంధవిముక్తి:

కపటమార్గమునఁ దండ్రి యానతి వడసిన దుర్యోధనుఁ డుచితాలంకారమున లలితాంబరాభరణ భూషితుఁడై సమస్తబంధుమిత్రసోదరసహితుఁడై దేవేరుల వెంట నిడికొని మహాసేనాబలసమన్వితుఁడై ద్వైతవనమును బ్రవేశించి యందందు గోపాలురఁ బరామర్శించి గోగణంబుల విలోకించి, కతిపయవినోదములఁ దిలకించి, యనంతరము మృగయావినోదముచేఁ గొండొక ప్రొద్దు గడపెను. అవ్వనమం దొకచో యుధిష్ఠిరుఁడు వన్యము లగుఫలమూలవిశేషములు సాధనములుగా సద్యస్కంద మనుయజ్ఞమును జేయుచుండ నప్పుడు దుర్యోధనుఁ డావనమందలి సరోవరతీరమునఁ బటకుటీరముల నిర్మింప నిజసేవకుల కాజ్ఞ యిచ్చెను. సేవకజనము కుటీరనిర్మాణమునకుఁ గడంగిరి. అంతలోఁ గొందఱు గంధర్వు లా భృత్యజనమును జేరి, 'ఇది చిత్రసేనుఁ డనుగంధర్వపతి క్రీడార్థము కల్పితమైనది గావున మీ రీ కొలను జేరక తొలఁగి చను' డని సముచితరీతినిఁ బల్కిరి. అప్పు డా దుర్యోధనుని సేవకు లా విషయమును దమ యేలికకు విన్నవింప మూర్ఖుఁ డగునా సుయోధనుఁడు రణదుర్మదులైన సైనికులఁ గొందఱఁ బంపెను. వా రా గంధర్వుల విలోకించి, మహాబాహుబల సంపన్నుఁ డగుదుర్యోధనుఁడు ప్రియకామినీసహితుఁడై క్రీడార్థ మీ కమలాకరమునకు వచ్చుచున్నాఁడు. మీ రిం దుండక తొలఁగి పొం' డని పల్కిరి. అందుల కా గంధర్వు లుగ్రులై వికటముగా నవ్వి వారలతో నిట్లనిరి. 'మీరాజు స్వపరబలములఁ దలంపక గర్వాంధుఁడై యున్నాఁడు. మానప్రాణములఁ గోల్పోవ నున్నాఁడు. బుద్ధి గలిగెనేని నూరక మరలుటయే యుచితము' అన. నా రణోన్మత్తులు వెనువెంటనే చని కురుపతి కా పల్కుల తెఱం గెఱింగించిరి. వివేకశూన్యుఁ డగు నా ధాత్రీపతి రోషావేశవివశుఁడై తమ్ములను సైనికులను గాంచి 'మీ మీ బల

ములతోఁ జని గంధర్వుల గర్వమడఁచి సరోవర మాక్రమించుకొనునది. మహేంద్రుఁ డడ్డు పడినను సరకుగొనకుందురుగాక !' యని వారల కాజ్ఞ యిడెను.

అంత దుశ్శాసనాది సోదరు లందఱు సేనాసమూహములను గూర్చుకొని సోదరాజ్ఞఁ బాలింప బయలువెడలిరి. అప్పుడా మహోత్సాహభరితులై వచ్చు కురువీరులను గని కొందఱు గంధర్వులు వారి కడ్డమై నిలిచి ప్రియోక్తులతో 'మాతో నేల విద్వేషించెదరు? సహృదయులై మరలిపొండనిరి. వారి హితోక్తులను పెడచెవినిఁ బెట్టి కురువీరులా గంధర్వులపై శస్త్రాస్త్రప్రయోగముచే యుద్ధరంగమునకు నాంది యొనర్చిరి. కాని ప్రభుభక్తిపరాయణులగు నా గంధర్వులు తత్క్షణమే తొలఁగిచని చిత్రసేనున కంతయు నివేదించిరి. ఆకస్మిక పరిణామమున కా చిత్రసేనుఁ డలిగి యనేక సహస్రసంఖ్యాకంబైన తనసేనను బురికొల్పి యతిరయంబుననే బయల్వెడలి దురహంకారులైన కౌరవులను బట్టి సమయింపుఁడని యాజ్ఞ యిడెను.

అంత నా గంధర్వవీరులు రెట్టించినయుత్సాహముతో నినుమడించిన యావేశమును బురస్కరించుకొని మహోన్నతమైన కార్ముకములను, గదలను, తళ తళలు మెఱయు కత్తులను, గండ్రగొడ్డళ్ళను, సుదీర్ఘములైన శూలములను, అడ్డకత్తులను, మఱి యితర మైనపలువిధము లగు సమరసాధనములను ధరించి కులపర్వతముల కీడైనయాకారములతోఁ బ్రచండ తేజోయుతు లయి శూరత మెఱయ మనోవేగమునఁ బర్వులిడుచుఁ గోయని యార్చుచుఁ గౌరవసేనను గలిసిరి. క్షణములో సంగరము భీకరమై దుశ్శాసనాది కురువీరుల కజేయమై కనుపింప వారు తమతమ సేనాసమూహములతోఁ దొలఁగి కౌరవాగ్రజుని చెంతకుఁ బరుగిడిరి. అంత రాధేయుఁ డొక్కరుఁడ సుసిరుఁడై కదనరంగమునుండి కాలు గదల్పక శత్రువీరుల నిలువఁ బెట్టి జెట్టియై భల్లము, అర్ధచంద్రాయుధము మొదలైన నానావిధ శాతశరపరంపరలచే వారి కాయముల ఖండించుచు నిమిషమాత్రమున గంధర్వవీరుల కళేబరములచే నాహవభూమి యంతయుఁ గప్పివైచెను.

ఇంతలో రారాజు అనుజులను సేనాసమూహమును వెంట నిడికొని ఖండవభూమిని దరిసి కర్ణుని చేరువనే మిత్రసహాయార్థమై యుద్ధ మాచరింపఁ దొడఁగెను. క్షణములో సమరము నిఖిలములోని దండిమగల కుతుకలు త్తరింపఁబడి తల లెల్ల దొరలుచు నేల యంతయు మొండెములతో నిండి పోయెను.

చిత్రసేనుఁ డంత నిజసైనికు లెల్ల మడియుటఁ దెలిసికొని రోషావేశమున గంధగజముపగిది మదాంధుఁడై కౌరవానీకముతోఁ బోరి మాయాసంగరమునకై పూనుకొని మాయాస్త్రజాలముచే సూర్యరశ్మియుఁ దెలియకుండునట్లును వాయుచలనమునకు సైతము మార్గము లేకుండునట్లును గప్పివైచిన రథములు భగ్నములై, గజయూథములు చెల్లాచెదరై అశ్వవ్రాత మంతయు మడిసెను. పదాతివర్గము నేలఁ గూలెను. అంత నా గంధర్వవీరులెల్లరు రెట్టించిన వీరవిజృంభణముఁ జేయుచు శాత్రవవీరులను జేఁ జిక్కినవారి చిక్కినట్లు చిత్రవధ చేయసాగిరి. అప్పుడా కురురాజసైన్యము వియచ్చరుల వీరవిహారమునకు బెదరి చెదరి ధర్మరాజున్నయెడకుఁ బరుగిడిరి. రాధేయుండు మాత్రము సమరరంగమును విడువక ధైర్యస్థైర్యహిమాద్రియై గంధర్వులు గురియుశరవర్షమున మునుంగుచుఁ దన శక్తికొలఁది పెనఁగుచుండెను. కౌరవాగ్రజుఁడు సోదరసౌబలసహాయుఁడై సూతనందనున కండయై నిలిచి రణ మొనర్చుచుండెను. ఇంతలో మహాదృఢగాత్రులైన గంధర్వవీరు లనేకులు వారి చుట్టును జేరి రాధేయుని రథాశ్వములఁ గూల్చి, రథచక్రములఁ దుత్తునియలు చేసిరి. కేతనమును, నాతపత్రమును నాశన మొనర్చి, ఱెప్పపాటులో రాధాతనయుని విరథునిఁ గావించిరి. కర్ణుఁ డంత వికర్ణు రథ మెక్కి సమరాంగణము వీడి చనియెను. సుయోధనుఁ డా యుద్ధభూమిని వీడక పరబలమును మార్కొని పెనగఁ దొడఁగెను. చిత్రసేనుఁ డా యదను గ్రహించి రాధేయునట్ల సుయోధను విరథునిఁ జేయించి వాని కేశాకర్షణమునఁ బుడమిపైఁ ద్రోయించి పెడకేలు గట్టి సింహనాదంబు గావించెను. తక్కిన గంధర్వవీరులును ద్విగుణీకృతోత్సాహులై దుశ్శాసనాది కౌరవసోదరులను, వారి వారి కుమారులను, అమాత్యవర్గమును, వనితాజనమును బట్టి బంధించి చిత్రసేనున కొప్పించిరి. ప్రాణములపై నాసగొనిన కొందఱు కురుసైనికులు నమాత్యులు పరుగిడి యుధిష్ఠిరుని శరణుఁ జొచ్చి యిట్లు ప్రార్థించిరి. 'రాజోత్తమా! బాహుబల దుర్నివార మహిమోపేతు లగు గంధర్వవీరులు దుర్యోధనుని నాతనిసోదరులను కాంతాజనసహితముగా బంధించుకొని పోవుచున్నారు. కరుణామయుఁడవై వెంటనే నీ సోదరులను రక్షింపు—'అని బద్ధాంజలులై పలుకుచున్న వారిని జూచి మరున్నందనుఁడు ప్రహసితాననుఁడై ధర్మతనయున కిట్లనెను. 'అగ్రజా! మన మొనర్పవలసిన పనిని గంధర్వులే తీర్చి మనకెంతయుఁ గార్యభారమును దొలఁగించిరి. కష్టపడకయే జయము మనలను వరించినది. పుట్టుఁగల్లరి, పాపములకుఁ బుట్ట, లోకనింద్యుఁడు నగు నిట్టి నికృష్టజీవికిఁ దగిన శాస్తి యొనర్చి విధాత తన సామర్థ్యమును బ్రకటించెను. విధివైపరీత్యమున ఘోరారణ్యములఁ జేరి దుఃఖములపాలైనమనలను గర్వాంధతచేఁ బరాభవింప వచ్చిన ధార్తరాష్ట్రుఁ డమాత్యసహితముగ దోషకృత్యమునకుఁ

దగినఫల మనుభవించినాఁడు. వానికై జాలి చెంద నక్కఱ లేదు' అనిన, ధర్మజుఁడు వాయునందనునితో 'నిది పరుషవాక్యములకు సమయము గాదు. శరణన్నవాని పట్ల కరుణ వహించుటయే ధర్మము. జ్ఞాతిజనులు దాయ చేఁ జిక్కి పరిభవింపఁ బడినప్పు డొప్పరికించుట న్యాయము గాదు. దుర్యోధనుఁడు దుర్నీతుఁడైనను పరులచేతఁ బట్టువడియె. శరణాగత రక్షణము రాజ ధర్మము. అందును నీయట్టి బాహుబలసంపన్నునకీ కార్య మవశ్యాచరణీయము. కావున నీవును నీ తమ్ములును రథారూఢులయి సుయోధను బంధవిముక్తుని గాఁ జేయు' మనఁ బవననందనుఁ డయ్యగ్రజునితో, 'నీట ద్రోయించుటయు, విషాన్నముఁ బెట్టించుటయు, లక్క యింట నుంచి కాల్పించుటయుఁ, గపటద్యూతమున రాజ్యహరణ మొనరించుటయుఁ, బాంచాలి నవమానించుటయు మఱవ రానిదుర్ణయములు. అట్టివానియం దీవు కరుణ వహించుట మనకు హానికాదా!' అని పూర్వవైరమును స్మరించుకొనిన భీమున కజాతశత్రు విన్విధమునఁ బలికెను. 'ధృతరాష్ట్ర తనయుఁడు మీ బలపరాక్రమము లెఱిఁగినవాఁ డగుటచే నవశ్యము తన్ను రక్షింతురని యాసగొనియుండు. మఱియు నిది మనకుఁ బుణ్యంబును గీర్తిని సంఘటింపఁ జేయగలదు. కావున తత్క్షణంబ చని నా యాజ్ఞ నెఱవేర్చునది. అన నాసోదరులు నల్వురు వివిధాయుధహస్తులై రథము లధి రోహించి గంధమాదనమునకై చనుచున్న గంధర్వ వీరులఁ గూడ ముట్టిరి.

పాండునందను లావిధమున వెన్నంటినంతనే గంధర్వులును వెను దివియక వారితోఁ దలపడిరి. అంతఁ గిరీటి వారితోఁ బ్రియవచనముల, మీరు మాతో నేల పోరెదరు? ధర్మజు నాజ్ఞఁ బూని కౌరవరాజును విడిచి పుచ్చ నేతెంచితిమి. స్నేహభావమున ధర్మతనయుని మాట లాదరించి సుయోధనుని విడిపింపుఁడు. మా యగ్రజు నాజ్ఞ మీకును దాటరానిదే' అనిన నా గంధర్వులు 'యుధిష్ఠిరుఁడు మాకుఁ బ్రభుఁడు కాఁడు. ఆతని యాజ్ఞ మే మేల పాటింపవలయును? అనిమిష నాథుఁ డొక్కఁడే మాకుఁ బ్రభువు. తదన్యు లెవ్వ రైనను మా కేమి లెక్క?' అని గర్వోక్తులాడ విజయుఁ డెంతయు రోషావేశపరవశుఁడై యుద్ధముననే కార్య సాధన కావలయు నని యా వియచ్చరానీకముపై నిశిత విశిఖములఁ బ్రయోగించెను. గంధర్వులును వానితోఁ దలపడిరి.

ఇట్లు బహుసంఖ్యాకమైన గంధర్వవీరులతో నా సోదరచతుష్టయమున కాజి యనివార్య మయ్యెను. గంధర్వు లంత విజయుని రథము భగ్న మొనర్పఁ దలంచి యాతని చుట్టును గ్రమ్మిరి. పురందరతనయుఁ డా వీర సమూహమును తనదివ్యశరానలముచే భస్మీపటలముఁ గావించెను. ఆతని శరాసనంపు గుణధ్వని రోదసీకుహర మంతయు వ్యాపించి దిక్కులు పిక్కటిల్లునట్లు ప్రతి ధ్వనించెను. కవలును మరుత్తనయుఁడును వీరావేశులై తమతమ తీవ్రనారాచములచే శత్రువ్రాతమును దునుమ నా సమరస్థల మంతయు రక్తప్రవాహముచే మడువులై నిండెను. గంధర్వులు ప్రాణములకుఁ దెగించి దుర్యోధ నాదుల నెట్టైనను గొంపోవ గగనమున కెగసి త్రోచి పోవ నుంకించిరి. రణకోవిదుఁ డగుసవ్యసాచి వారి ప్రయత్న మెఱిఁగి దిక్కులను నభోమార్గమును తన బాణ జాలముచేఁ గప్పివైవ నగ్గగనచరులు వలలోఁ దగు ల్కొన్న పులుఁగులవలె నెటు పోవ నేరనివా రయ్యు నా సోదరులపై వివిధాయుధములఁ బ్రయోగించిరి. కిరీటి యా బాణజాలమును దునుమాడి దుర్నిరీక్ష్యరోషాభీలుఁడై నిశితభల్లాయుధముల నావియచ్చరసమూహముపైఁ బ్రయోగింపఁగా ఖండితశిరములును మొండెములును మింట నుండి గుభిల్లు మని కూలుచు రుధిరధారలు గురిసెను. దానితో గంధర్వులకోలాహల మణఁగి నిశ్శబ్దము ఘనీభ వించెను. అప్పు డర్జునప్రయుక్తమైనవహ్నిబాణ మొండు గంధర్వనివహమును బూదిసేయఁ దొడంగఁగా చిత్రసేనుఁ డెంతయుఁ గుపితుఁడై పార్థునిపై గదాదండమును బ్రయో గించెను. శూరశిఖామణి యగుపాండవమధ్యముఁ డా దండ మును రెండు తునియలు గావించెను. అంతఁ జిత్రసేనుఁడు మాయావియై యంతరిక్షమునుండి యా నల్వు రన్నదమ్ము లపై నుజ్జ్వలశరవర్షములఁ గురిపించుచు మేఘముమాడ్కి గర్జిల్లుచుఁ దన విక్రమాతిశయమును జూపెను. వివ్వచ్చుఁ డామాయావి కుతంత్రమును గ్రహించి శబ్దవేధు లయిన శరాలిచే నా చిత్రసేనుగాత్రమును భేదించి వాని పూనిక తుదముట్టించెను. అంత చిత్రసేనుఁడు సంగరసంరంభ మును విడిచి క్రీడి యున్నప్రదేశమునకుఁ జని యవ్వీరోత్త ముని యెదుట నిలిచెను. పృథాతనయుఁడును నత్యాదర మున గంధర్వపతికి స్వాగత మొసఁగి సంధించినబాణము నుపసంహరించుకొనెను. వృకోదరాదులును సమరవిరా మము నొందిరి. వా రందఱు నొండొరుల సేమము లార యుచు ముద మందిరి. అప్పు డర్జునుఁడు చిత్రసేను నుద్దే శించి సుయోధనుని భ్రాతృకళత్రసహితముగా విడిచి పుచ్చుమని కోరెను. అందులకా గంధర్వపతి యిట్లనెను.

ఈ దుర్మార్గుఁడు మిమ్మవమానింపఁ దలచి యాద్వైత వనమునకు వచ్చి యుండుట శచీవల్లభుఁ డెఱిఁగి వీనిని బంధుమిత్ర పరివారముగాఁ బట్టి తెమ్మనినఁ దీసికొని చనుచున్నవాఁడఁ గావున వారింప వల' దని ప్రార్థింప, నీ దుర్యోధనుఁడు మాకు సోదరుఁడు. వీనిని విడిపించు టయే మాకుఁ గర్తవ్యము. అయ్యది ధర్మజునకుఁ బ్రమో దమైనకార్యము. అమరనాయకుని యాజ్ఞ యెట్టిదైనను నిప్పుడు ధర్మజుని సమక్షమున నెఱింగించి యమ్మహా

నీయుని సమ్మతి వడయుమ' దని ఫల్గునుఁ డన చిత్రసేనుఁ డందుల కంగీకరించి పాండునందనుల ననుసరించి యయ్యజాతశత్రుని కడకుఁ జనెను. ధర్మజుఁడు చిత్రసేనున కుచితసత్కారములఁ గావించి, యీ సుయోధనుఁ డనుజసహితుఁ డై మీ వలనఁ బ్రాణములు గోల్పోవ కునికి మా కెంతయు సంతోషము. మా వంశమున కే హానియుఁ గలుగ దయ్యె. ఈతఁ డెట్టి యపకృతి యొనర్చినను సహించి మాకుఁ గా వీనిని విడువఁ గోరెద' ననఁ జిత్రసేనుఁ డట్టులే యని దుర్యోధనాదుల విడిచి దివి కేగెను. యుధిష్ఠిరుఁ డిట దుర్యోధనునకు బంధవిముక్తి గావించెను.

దుర్యోధనుని శీలము :

దుర్యోధనుఁడు రారాజు. సోదరశతములో నగ్రజుఁడు. ధర్మరా జనుభవించి కీర్తి గాంచినయింద్రప్రసమును నైవసమొనర్చుకొని రారాజ జలితవైభవముతో రాజ్యము నేలుచు సామంతరాజులచేఁ గప్పములఁ బొందుచు నిఖిల జలధిశైల కాననద్వీప విశాల మైన మహికి నాథుఁ డై యొప్పియుండెను. మఱియు నిస్తుల భోగభాగ్యసమగ్రమహిమాతిశయముచేఁ బ్రకాశించుచుండెను. దురభిమానదురహంకారుఁ డయ్యును దుర్యోధనుఁడు తండ్రి న్యాయదృష్టిని మాత్రము గ్రహించెను. మిత్రుఁ డైనకర్ణుఁడు ద్వైతవనమున కేగి తమ యైశ్వర్యభావమును పాండవులకుఁ జూపి వారి దుఃఖము నినుమడింపఁ జేయవలయు నని కోరఁ గాఁ గౌరవాగ్రజుఁ డిట్లనును—

'అందుఁ బాండవు లుండుట యాంబికేయుఁ
డెఱుఁగు మన మవ్వనంబున కేగుటయును
గడఁగి పార్థులతో డివిగ్రహముకొఱక
యని యవశ్యంబు వారించు నతఁడు మనల'—

ఇం దాతని కపటమును ధృతరాష్ట్రుని న్యాయశీలతయు గోచరించుచున్నవి. కర్ణశకును లిరువురు నాతని కుడియెడమ భుజములు. శకుని కైతవమును కర్ణుని దుర్మంత్రమును దుర్యోధనుని కమృతతుల్యములు.

ఘోషయాత్రకై బయలుదేరినంతనే సార్వభౌము ననుగమించినరథగజతురగపదాతిదళము బహుసహస్రసంఖ్యాకము లై మించినవి. విటవిదూషక వందివైతాళికాది జను లనేకు లా చక్రవర్తి యడుగుజాడల నడచిరి. ఇది యాతని మహదైశ్వర్యమునకుఁ బ్రబలనిదర్శనము. ఘోషమ్ము లున్నవనమ్ములో గోబృందములఁ గాంచి సుయోధనుఁ డమితానందభరితుఁ డయ్యెను. పశుగణాభివృద్ధికి మిక్కిలి సంతసించెను. అర్హరీతి నా గోగణరక్షణకై యర్హజనముల నియోగించెను. గోపబాలు రిచ్చినగోక్షీరముల నాస్వాదించి వారి నుచితరీతి నాదరించెను. ఘోరారణ్యమం దుండియు నారారాజు వంది మాగధ గాయక నర్తకాది కళోపాసకుల నెంతయు సమ్మానించెను. ఇది యాతని లలితకళాభిమానమునకును గళారాధనకునుఁ బ్రత్యక్షసాక్షీభూతము.

దుర్యోధనుఁడు మహాబలశాలి. అత్యంత పరాక్రమోపేతుఁడు. కావుననే యా కానలో గజయూథముల బంధించి, యుగ్రసింహముల ఖండించి, శార్దూలాది క్రూరమృగములను దునుమాడి మృగయావినోదముచే నానందించెను. మఱియు నా మహీపాలుఁ డా విపినములోని ప్రకృతిరామణీయకములను గాంచి ముగ్ధుఁ డయ్యెను.

దురహంకారమూఢత్వము లాతనికిఁ బుట్టుకతోడనే యబ్బిన వగుటచే నాత్మపరతత్త్వముల తారతమ్యమును గ్రహింపఁజాలకపోయెను. గంధర్వుల మాటలను లెక్కింపక కయ్యమునకుఁ గాలు దువ్వి ప్రబల సేనాసమూహముల నారణరంగమున కాహుతి యొనర్చెను. మిత్రసహాయార్థ మై తాను స్వయముగా వచ్చి మహోగ్రుఁ డై రణ మొనర్చెను. కాని మాయాసంగరకోవిదుఁ డగుచిత్రసేనుఁడు కురుబలమును బీభత్స మొనర్చుటయే కాక కర్ణుని నిరాయుధునిగను నిస్సహాయునిగను జేసి రారాజు నాతని నుండి వేఱు చేసెను. దుర్యోధనుఁడు చిత్రసేనునిచేఁ బరాభవింపఁబడెను. తుదకు బంధితుఁ డయ్యెను.

దుర్యోధనుని దుశ్చరిత మంతయు భీముఁ డాడిన యీ పల్కులలో నిమిడి యున్నది—

'పుట్టుఁ గల్లరి యై పాపములకు నెల్ల
దిట్ట యై లోకములచేతఁ దిట్టువడిన
కట్టడికి నిట్టి కష్టంబుగా నొనర్చి
తగ విధాతృఁడు చతురుఁ డై నెగడె నేఁడు'—

దుర్యోధనుని పరాభవమునకు భీముని శరీరము పొంగి యాతని యాత్మ పరిమళించినది. అట్లా కుంతీసుతమధ్యముఁ డానందించుటకుఁ గారణము లేక పోలేదు. దుర్యోధనుఁ డా భీముని జలములఁ ద్రోయించెను. విషాన్నమును బెట్టించెను. సోదరులతో నాతనిని లక్కయింట నుండ గృహదాహ మొనర్చెను. కపటద్యూతమున రాజ్యము నపహరించెను. పాంచాలిని సభలో నవమానించెను. ఇయ్యవి రారాజు మోహాంధుఁ డై యొనర్చినసాహసకృత్యములు. ఘోషయాత్ర యొక నెపమే యైనను బ్రకృతి ధర్మకవచమువంటి దగుటచే మహేంద్రుఁ డాదుర్యోధనుని దుస్తంత్రము నెఱిఁగి చిత్రసేనున కాతని బంధింప నాజ్ఞయిడెను. విధి యనుల్లంఘనీయ మై కురురాజు నిజసతీసోదరసహితముగఁ జెఱఁ గొనఁబడెను. తుదకు ధర్మజు నాతని భీమార్జునుల సాయమున బంధవిముక్తుఁ డయ్యెను.

పరాభవాగ్ని మహాదారుణ మై రారాజును నిలు వెల్ల దహించుటం జేసి యాతఁడు ప్రాయోపవేశముచేఁ బ్రాణ

ములఁ గోల్పోవ నిశ్చయించుకొనెను. పగతురచే శిరస్తాదనము, భీమార్జునులచే బంధవిముక్తియు నా స్వాభిమానికిఁ దలవంపు లయ్యెను. పదుగురిలో నాతఁడు తల నెత్తుకొని తిరుగఁగలఁడు? భీష్మ ద్రోణ కృపాది మహావీరులకుఁ దన మో మెట్లు చూపఁగలఁడు? కావున నే కర్ణునితో నిట్లు పలుకును—

విను దుర్వినయాత్మకుఁ డగు
జనుఁ డుజ్జ్వల మైనసిరియు సద్విద్యయుఁ గ
ల్గిన నందు మెలఁగ నేరక
చెనఁటి తెఱంగునకుఁ జొచ్చి చెడిపోవుఁ దుదిన్.

అకటకట! యిట్టి కష్టము
నకు వచ్చితి నయ్యొ యేనునన్నటె వైరి
ప్రకరము లనిఁ బట్టినఁ గృప
నొకరుఁడు విడిపించె దైవ మోపదె యెట్లున్.

మానము సెడియును నిమ్మై
మేనం బ్రాణంబు లెట్లు మేదినిఁ దాల్తుం
గాన యిది నిశ్చయముగాఁ
బూనితి నా తెగువ మాన్పఁ బోల దొకనికిన్'—

మఱియు దుర్యోధనుఁడు దుశ్శాసనునిఁ జూచి వానితో రాజోచిత మైనకార్యములఁగూర్చి విశదపఱచి భూవలయ మంతయు నింద్రుఁడు స్వర్గము నేలిన ట్లేలుకొమ్మని హిత బోధ గావించెను. దుశ్శాసనుం డాయగ్రజుని పాదముల పైఁ బడి యాక్రందించెను. దుర్యోధనుఁ డశ్రుధారలఁ గురిసెను. తుదకుఁ గర్ణుని పరామర్శచే దుర్యోధనుఁ డూఱడిల్లెను.

దుష్యంతుని శీలము

by

VIDWAN, B. BHAVANARAYANA, B.O.L.

Lecturer in Telugu.

అభిజ్ఞానశాకుంతల నాటకమున దుష్యంతుఁడు ధీరోదాత్తనాయకుఁడు. ఇతఁడు పూరువంశ సంజాతుఁడు. హస్తినాపురాధీశ్వరుఁడు. వంశగౌరవమునకై తనశీలము నంకితముఁ జేసినమహాప్రభావసంపన్నుఁడు. పూరువంశము జగత్ప్రసిద్ధ మగుటచే నా వంశమునకుఁ గళంకము రాకుండుటే దుష్యంతుని యాజన్మవ్రతము. సమయము దొరకినప్పు డెల్లను నీ సార్వభౌముఁడు పూరువంశ ప్రతిష్ఠను గూర్చియే నొక్కి వక్కాణించెను. లోకము సయితము నట్లే గుర్తించినది.

మృగయావినోదియై దుష్యంతుఁడు పరివారసమేతముగా హిమవత్పర్వతప్రాంతారణ్యమునకు వచ్చి యొకానొకలేడిచే నాకర్షింపఁబడినవాఁడై యధిజ్యకార్ముకుఁడై రథారూఢుఁడై యా లేడినిఁ దఱుముకొనుచుఁ గణ్వాశ్రమప్రాంతమునకు వచ్చెను. అంతలోఁ గొందఱు కణ్వశిష్యు లా రాజును గాంచి, 'యిది మా యాశ్రమ మృగము, చంపకు' మని హెచ్చరికఁ జేసిరి. దుష్యంతుఁడా పల్కు లాలించినంతనే తనబాణము నుపసంహరించుకొనెను. అంతఁ గణ్వశిష్యులలో నొక్కఁడైన వైఖానసుఁ డిట్లు పలికెను. 'ఇది పూరువంశప్రదీపకుండవగు నీకే చెల్లినది'—

> 'ధరఁ బూరువంశజుం డగు
> దొరకుం దగు నీక యిట్టి దొడ్డగుణంబుల్'

కులక్రమాగతమైనసత్ప్రవర్తన, ధర్మాచరణము, న్యాయపరిశీలనము, దుష్యంతునకు సహజముగ వచ్చిన సుగుణములు. ఎట్టి కార్యాచరణకుండైనను దూరదృష్టిని పాఱఁజూచుటయే యీ సార్వభౌముని ప్రత్యేకగుణము. శకుంతలపై నాతని మనస్సు లగ్నమై యుండ విదూషకునితో నామెను గూర్చి చెప్పఁ బూనుకొనెను. అంత నా విదూషకుఁడు రాజుతో 'ఓ మిత్రుఁడా! ఇప్పుడు తాపసకన్యను సహితము కామించుచున్నట్లు కనఁబడుచున్నావే?' అనఁగా, రాజు '—సఖా! పరిహార్యవస్తువుమీఁదికిఁ బౌరవుల మనస్సు పోదు' అని తన వంశాధిక్యము నుగ్గడించెను.

కణ్వాశ్రమప్రాంతమున నున్నదుష్యంతునిఁ గాంచి కణ్వశిష్యు లిరువు రాతనినిఁ దా మొనరించుయజ్ఞరక్షణార్థము కొన్నిరాత్రులు సారథితోడను, నాయుధములతోడను, నయ్యాశ్రమమందే యుండి యా యాశ్రమమును సనాథమును గాఁ జేయుఁ డని కోరిరి. అందులకు రా జంగీకరించి నదోవారికునితో ధనుర్బాణసహితముగా రథమ్మును గొని ర మ్మని సారథితోఁ దన యాజ్ఞను దెలుపునట్లు పలికెను. అప్పు డా ఋషికుమారు లిర్వురు హర్షముతో—

> 'వినుము పూర్వుల మార్గంబు ననుసరించు
> నీకు నియ్యది యుక్తంబు నిక్కువముగ;
> నవని నాపన్నరక్షణయాగమందు
> దీక్షితులు గారె పౌరవుల్ ధీవిశాల!'

అని పూరువంశమును గొనియాడుచు నాతని యాభిజాత్యమును ధ్వనింపఁజేసిరి.

దుష్యంతునిఁ గాంచినది మొదలు విరహవేదనచే శుష్కించినశకుంతలచే నామె కోర్కెను జెప్పించుకొనిన యామె చెలికత్తియలలో నొకర్తె యగుప్రియంవద అనసూయతో 'ఇఁకఁ గాలహరణమున కోర్వఁజాలదు. ఈమె మనసునం దగిలినవాఁడు పూరువంశభూషణుఁడు. కాబట్టి యీమె యభిలాష కొనియాడఁదగినదే' యని న్యాయపరిశీలనచేఁ బూరువంశగౌరవమును దలపోసికొనిరి.

దుర్వాసమహర్షి శాపముచే దుష్యంతుఁడు తన వివాహవిషయమునే మఱచి శకుంతలను భార్యగా నంగీకరింప నిచ్ఛగింపకుండెను. ఆమె చెప్పెడి విషయము లన్నియు నాలకించుచు నేమియుఁదోఁచనివాఁడయ్యెను. తుదకాతఁడా శకుంతలతో, 'ఓకల్యాణీ! దుష్యంతుని నడత యందఱకుం దెలిసినదే. అయినను నే నిది తెలియఁజాలకున్నాను' అనెను. అందులకా సాధ్వి 'మేలు! పూరువంశజుఁ డనునమ్మకముచేత నాలుక తేనెయు హృదయము విషము నైనవానిచేతఁ బడి నే నిక్కడ స్వచ్ఛందసంచారిణిగాఁ జేయఁబడితిని'—అని వాపోయినను బూరువంశపు ఘనత చదువరులకు స్ఫురింపక పోదు. మఱియు శార్ఙ్గరవుఁడు శకుంతలను మందలించుచు నామె యొనర్చినస్వతంత్రకార్యమునకు లోక మనుభవించెడివైరమును సాదృశ్యముగాఁ బల్కి రాజును జూచి—

'అన్యవంచనమే విద్య యట్లు నేర్చు
వారెపో సత్యవాదులు వసుధ మీఁద'—

అని బల్లెమువంటి మాటచే రాజును నొప్పించెను. అప్పుడు దుష్యంతుఁ డా ఋషికుమారునితోఁ దాను చేసినది వంచనయే యని యొప్పుకొనినను నందుమూలమునఁ దన కేమి లాభ మని యడుగ శార్ఙ్గరవుఁ డందుమూలమునఁ బాపమే లాభ మని నిర్భయముగా బదులు వలికెను. అందులకు రాజు, 'ఓయీ! పౌరవులు పాపమును గోరుదురనుట నమ్మఁదగినది కాదు'—అని లోకమునకే తమ వంశ మాదర్శ మనునట్లు ధైర్యసాహసములతోఁ బల్కెను. కావున నకలంక మై విశ్వవిఖ్యాతి గాంచిన పౌరవవంశసంజాతుఁ డగుదుష్యంత ధరణీతలేశ్వరుఁ డట్లు సాహసమునఁ దన వంశమునుగూర్చియే పదేపదే చెప్పికొనుట యాతని శీల చిత్రణమునకుఁ బ్రబల నిదర్శనము.

దుష్యంతుఁ డెంతటి పరాక్రమోపేతుఁడో యంతటి ప్రశాంతచిత్తుఁడు. ఎంతటి ధీరుఁడో అంతటి వివేకి. అసమానసౌందర్యరూపి యయ్యు నిగర్వి. ప్రకృతిదృశ్య సౌందర్యవీక్షణయం దాతని పిపాస అనివార్యము. ఆతని లోకానుభవము ప్రౌఢాతిప్రౌఢ మైనను నెడనెడ నాతని భావము లత్యంతముగ్ధములు. ఆతని కామతృష్ణ నిరవధిక మైనను అత్యంతపవిత్రము. అతఁడు రసికాగ్రగణ్యుఁడు.

కణ్వాశ్రమారణ్యమున సారంగమును దఱుముచుఁ బోయినదుష్యంతధరాధినేత తన సారథి దృక్పథమున 'యజ్ఞమృగమును వెన్నంటి యరుగునట్టి యలపినాకపాణి' యయ్యెను. అందుచే నీ రథికుని ధనుష్కౌశా పాండిత్యము నిత్యపరిచితుఁ డైనసారథినే ముగ్ధునిగాఁ జేసినది. నిజముగా నప్పటి దుష్యంతుని యాకృతి మహాగంభీర మనిన నతిశయోక్తి కాఁజాలదు. అంతియే కాదు. ఈతని యాకృతి పుట్టుకచేఁ దపస్వికన్య యైనప్రియంవద దృష్టి కెట్లు విభ్రాంతి గొల్పినదో పరిశీలించినఁ దేటపడఁగలదు. రాజును గాంచినప్రియంవద (రహస్యముగా) 'అనసూయా! ఈయన యెవరు? చతురగంభీరాకారంబున, మధురప్రియవాక్యంబులం బలుకుచు రాజువలెఁ గానవచ్చుచున్నాఁడు'—అని యా కన్య కేవల మాశ్చర్యమునే ప్రకటించెను. కాని అనసూయ యంతరంగము తరంగమే యయి యనివార్య మగుటచే నిట్లు ప్రశ్నింపఁ జేసినది. రాజును జూచి యామె, 'తమచే నే రాజర్షి వంశ మలంకరింపఁ బడుచున్నది? ఏ దేశమందు జనులు దేవర వియోగమునకుం గుందుచున్నారు? సుకుమార మయ్యు నీ శరీర మెందు నిమిత్తము తపోవనగమన పరిశ్రాంతి పాలు సేయఁబడినది?' వీరి యిర్వుర చిత్తముల నతిక్రమించి శకుంతల హృదయ మారాటమును జెందినది. కావుననే శకుంతల హృదయ మారామును తాత్కాలికముగా నణచుకొనినది.

యాగారము సాయ మరింపఁ దలఁచి వచ్చినఋషికుమారులకు సయిత మాతని మూర్తి యించుక సమయము రెప్పపాటు లేకుండఁ జేసినది. అందు ప్రథముఁ డాతని గాంచి, 'అహో! ఈయనమూర్తి తేజోవంత మయ్యును విశ్వసనీయముగా నున్నది!' అని సంభ్రమాతిశయమునఁ బలికెను. ద్వితీయుఁడును—'పుర పరిఘాతి దీర్ఘ భుజముల్ గల యీతఁడు శ్యామలాబ్ధి యావరణము గాఁగఁ గల్గు మహిభారము నొక్కఁడె పూనుటబ్రబమే?' అని యాతని భుజోన్నతిని శ్లాఘించెను. ఆతని పరాక్రమాతిశయమునకుఁ దాపసాశ్రమమునఁ గణ్వశిష్యుఁ డనుభవించినమహదానందమునకు మేరయే లేదు

'భయదహుంకారమో యనఁ బరఁగు వింటి
నారి శబ్దము చేతనె దూరమునను
విఘ్నములఁ బాఱఁ దోలుచు వెలయు నతఁడు
బాణసంధానకథ యేల వలయు నింక?'—రాజాశ్ర

మమునఁ బ్రవేశించినంతనే వారి కర్మానుష్ఠానములు నిరపాయముగాఁ జెల్లినవఁట! నిజముగా దుష్యంతుఁ డార్తులను గావఁ బుట్టినవాఁడే. 'ఆర్తులను గావఁ బుట్టినయట్టివాని శరము నిరపరాధులమీఁదఁ జనఁగఁ దగ' దని ఆశ్రమమృగము విషయమున నుపసంహరింపఁబడెనే కాని—ప్రాణమిత్రుఁ డగుమాధవ్యున విషయమున—'ఆర్తుల భయంబు నడుప బాణాసనంబు పూనుదుష్యంతుఁ డిపుడు నిన్ బ్రోచుఁ గాక!' అని యాతనిని రోషావేశపరవశునిఁగాఁ జేసినది.

మహేంద్రుఁ డంతటివాఁడు కూడ దుష్యంతుని రణసహాయునిగాఁ గోరి యీతని మూలమునఁ బ్రబలమన శ్శాంతినే వడయఁ గల్గెను. ఇంద్రునివలన నేది పొందనర్హుఁడవు కావు? చూడుము—

'సౌఖ్యపరుఁ డైనయింద్రుని స్వర్గమునకు
నసురకంటకోన్మూలన మయ్యె రెంట—
నిపుడు భవదీయబాణసమృద్ధిచేతఁ
దొల్లి నరసింహు క్రొవ్వాఁడిగోళ్ళచేత'

దుష్యంతుఁ డీ విధమునఁ బురాణవీరులను గూడ నతిక్రమించి నిజభుజపరాక్రమముచేఁ బ్రకాశించెను.

ఇఁక నాతని భక్తి వినమ్రతను విలోకించినచో నాతని నిగర్వము నెవ్వరు శ్లాఘింపకుందురు. వైఖానసమునీంద్రు నాజ్ఞానుసారము సారంగము నేయ సాహసించి సంధించినబాణము నుపసంహరించుకొనుటయే కాక రాజాతనికిఁ బ్రణమిల్లి యతని యాశీర్వాదమును సైతము వడసెను. కణ్వుఁ డాశ్రమమున లేఁ డని తెలిసియుఁ దొలుత రాజు తన భక్తి నమ్మహర్షికిఁ దెలుపఁ

గలవ్యక్తి యందుండుటచేతనే యా యాశ్రమమునఁ బ్రవేశించెను. తపోవనవాసులకు బాధ కలుగరాదని యెంచి దుష్యంతుఁడు రథమును దూరముననే నిలిపి వినయవేషమునకుఁ దగినట్లుగ విల్లు మొదలుగాఁ గలయాయుధములను, నాభరణములను దీసి సూతున కిచ్చి తా నొంటరిగాఁ బాదచారియై యాశ్రమప్రవేశము గావించెను. కణ్వాశ్రమములోఁ బ్రవేశించిన యడవియేనుఁగు వృత్తాంత మాలకించిన రాజు—'అయ్యో! నేను తపస్వుల కపరాధము చేసినవాఁడ నయితిని!' అని చింతిల్లుటయే కాక శ్రవణానంద మగు ననసూయా ప్రియంవదల ప్రియవాక్యములను, నేత్రోత్సవ మగు శకుంతలా దర్శనభాగ్యముల సయితము లెక్కింపక ధర్మాచరణయందే పూనిక గలవాఁడై తత్క్షణ మావన్యగజమును నివారించుటకై బయలుదేరెను.

ఇఁక దుష్యంతుని ప్రణయఘట్టమువఁ గల్గినపరిణామముల నించుక పరిశీలించినచో నాతని పవిత్రప్రేమ జీవన మెంతయు సజీవమై గోచరింపక మానదు—

'మున్నెఱుంగకయు మది నంటుపూర్వజన్మ
భవ్యసఖ్యముల్ స్మరణకు వచ్చుఁ గాన
జనుఁడు సుఖితుఁ డయ్యు సురూపచయముఁ గనియు
సుస్వరంబుల వినియు నుత్సుకతఁ గాంచు'—

అని హంసపదిక గావించినగీతాలాపములోని వ్యంగ్యార్థమే. దుష్యంతుని జీవితములోని యొక్కొక్క ఘట్టమునకు సాక్షీభూతమై ధ్వనించుచున్నది—

రాజు తొలుదొల్త కణ్వాశ్రమములోనికిం జనుచు నిమిత్తమును సూచించి—

'ఇది ప్రశాంత మౌనాశ్రమపదము చూడ
నదరెడు భుజంబు, ఫల మెట్లు లాదవు నిందు ?—

అని తన యాశ్రమప్రవేశమునకును దన భుజ మదరుటకును గలసంబంధ మెట్టిదా యని వితర్కించుకొనెను కాని యుత్తరక్షణముననే-అట్లనఁగ నేల? 'భాగ్యంబులమర నున్నకాలమందు సర్వత్రమార్గములు గలుగు' నని తాత్త్వికసిద్ధాంతముచేఁ దృప్తిపడెను. శుభసూచనకుఁ దగినట్లుగనే యందుఁ దాపసకన్యలను గాంచెను. మఱియు వారివంకఁ బాఱఁ జూచి, 'ఓహో! వీరి దర్శన మెంత మనోహరముగా నున్నది?' అని నివ్వెఱపడెను. హరిణముచే నాకర్షింపఁబడి యాశ్రమప్రాంతమున కీడ్వఁబడిన రాజిప్పుడీ హరిణాక్షులచే నాకర్షింపఁబడి యామనోహారిణుల వృత్తాంత మరయఁగోరి యందలి చెట్లనీడల వారికిఁ గనఁబడక నిలువ వలసినవాఁ డయ్యెను. ఇందుల కాతని పూర్వజన్మసంబంధమే యనుటలో సందియ మేమి? ఉద్యానవనలతలకు నీళ్లు పోయుచున్న శకుంతలను గాంచినంతనే రాజునకు ఆమె శరీర లావణ్యసౌకుమార్యములపైఁ గల్గినయభిమానముకొలఁది అతనికి పూజ్యుఁడైన కాశ్యపునియం దవివేకము స్ఫురించెను. మాధవీలత యామూలమును మొగ్గ దొడుగుటచేఁ బ్రియంవదా అనసూయలు శకుంతల పాణిగ్రహణ సూచకమయిన నిమిత్తమని సిద్ధాంతీకరించిరి. ఆ పల్కు నాలించినదుష్యంతుఁడు తన హృదయవీణాతంతువును బిగించి శ్రుతి చేసి,—సందేహింపఁ బనిలేదు—

'నృపపరిగ్రహయోగ్య యీ నెలఁత నిజము,
కాక, నామది నిర్దోష మీకె నెట్లు
దవులు ? నెందు సందేహవస్తువులయందు
నాత్మగతులె ప్రమాణంబు లార్యులకును.'

గానాలాపము గావించికొనెను. అనంతరము కొంతసేపటికీ చెట్ల మఱుగునుండి బయల్పడిన దుష్యంతునిఁ గాంచి శకుంతలయుఁ దనలో నాలోచించి—'ఇది యేమో కాని యీయనం జూచి తపోవనంబులం గానరాని యొక వికారంబునకు లో నయినదానను'—అని జన్మాంతర సంబంధ బాంధవ్యంపు వాసనను జవి చూచినది. అందుచే నుభయుల చిత్తములు వికారదశ నొందినవి. అంతియే కాక వారి సంభాషణా సందర్భమున శకుంతల మనస్సులోఁ దన యస్వతంత్రతకుఁ జింతిల్లుచు రాజును గాంచుచుఁ గదల లేకున్నతఱి — దుష్యంతుని యూహ ఱెక్కలు దాల్చి విశ్వవిహార మొనర్ప మొదలు పెట్టినది. రాజు శకుంతలను జూచి మనస్సులో—'ఈమె మీఁద నాకెట్లున్నదో యీమెకును నా మీఁద నట్లే యున్నదేమో! ఏలాగున నైన నా కోరిక కవకాశమున్నది' అని తన వాంఛితార్థము సఫల మయినట్లే భావించుకొనెను—అటుపిమ్మట శకుంతలకు నడవఁగా శ్వాడకుండుటయు, రాజునకు నిట్టూర్పులును సంభవించెను. నిట్టూర్పులకుఁ దోడు ఆశానిరాశాతరంగములలో డోలాయమానముగ రాజాందోళితస్వాంతుఁ డయ్యెను. తుద కాతఁ డిట్లనును—'శకుంతలావ్యాపారమునుండి నా డెందమును మరలింపఁ జాలకున్నాఁడను—

'నడచుచున్నది ముందుకు నా శరీర,
మాత్మ పరుగు వాఱెడు వెన్క కవశ మగుచు,
మంచిగాలికి నెదురుగఁ గొంచుఁ బోవు
ధ్వజమునకుఁ గట్టుపట్టువస్త్రంబువోలె'—

మఱియు దుష్యంతునకుఁ బ్రియురాలు సులభగాఁ గానిపింపక పోయినను ఆమె భావముఁ గని యాతని మది యాసపడినది. అంతియే కాక యుభయులకుఁ గోర్కె లానంద మొసఁగుచుండె నట! ఆనందములో సందియములును గల్గుచు నాతఁడు—

'........................
....

..............,మహాశతపుణ్యఫలంబుఁ బోలు నా
భాసురగాత్రి సోయగ మెవండు భుజింప విరించి
వ్రాసెనో !'

అని ప్రయత్నసాఫల్య మంతయు విధిపైఁ బడవైచి యామె పరాధీనతకే చింతించెను. అట్లయ్యును మనసు నా లలనమీఁదినుండి మరలించుకొనఁ జాల కుండెను. తుద కారాజు వలరాజు బారికిఁ జిక్కి శీతకరుని హిమాంశుపాళిచే నిప్పులఁ బొరలవలసి వచ్చెను. వేయేల? ఆతని దృక్పథ మంతయు శకుంతలారూపమయ మయ్యెను. ఆ సమ్మోహముచేఁ జేయునది లేక దుష్యంతుఁడు మాలినీ తీరమునకుఁ జని తనతో సమానముగా విరహబాధ ననుభవించుకణ్వాతనయను గాంచెను. అయిన రాజు సాహసించి యీమెచెంత కరుగక చెలికత్తెలచేఁ బరామర్శింపఁబడుచు నామె దేహస్థితికి భయభ్రాంత లై ఆమె మనోగర్భిత మైనవాంఛితము నారయ వారి సంభాషణ వినుచుండెను. తుద కాతన్వి తన తనులత వాడుట కైన కారణములఁ దెల్పి రాజుపైఁ గలగాఢానురాగమును వ్యక్తపఱచెను—ఆ సమయముననే యవకాశమును బురస్కరించుకొని రాజు చటుక్కున నామెచెంతఁ జేరి —

'ఉవిద ! మరుఁడు నన్ దపియింపుచున్న వాఁడు,
కాన సరిగ నన్ దహియింపఁగానె చొచ్చె,
దివస మల్ల శశాంకు బాధించునంత
తీక్ష్ణముగఁ గుముద్వతిని బాధించు నెట్లు ?'—

అని తనబాధ యామెబాధను మించిపోయినట్లు పల్కెను. క్షణములో వారి సంభాషణ శకటచక్రములవలె గిఱ్ఱునఁ దిరిగెను. ఓదార్పులు అభయహస్తములు నొకదానివెంట నొకటిగాఁ బ్రకటింపఁబడెను. శకుంతలయే తన పట్టపురాణి యను నౌదార్యంపు వాగ్దత్తమునకు ప్రియంవదా అనసూయలు తమ దేహములను మఱచిరి. మఱియు వారు తమ లోకజ్ఞానమును బ్రదర్శించుతలంపుతో శకుంతల నా రాజుచెంతనే యుంచి తల్లి నెడఁబాసిన యొకలేడిపిల్లను దాని తల్లితోఁ గూర్ప వలయుననుమిషతో నా ప్రదేశమును వీడి చనిరి.

అనాయాసముగ లభించిన యీ యవకాశమునకు రాజుప్పొంగి యామె శరీరస్థితికి జాలినొందినవాఁడై యామెకుఁ బరిచర్యయుఁ దన మనోరథమున కనుజ్ఞయు వేడికొనెను. ఇంచుక బలవంతముతో నామెను మరల్చుటయు సంభవింప, శకుంతల పరాధీన యగుటచేఁ దన సౌశీల్యమును గాపాడు మని రాజును ప్రార్థించెను. దుష్యంతుఁ డామెకు గాంధర్వవివాహవిధుల సప్రమాణముగా బోధించెను. తుద కామె యధరసుధాపానముచే నైనను హృదయశాంతిఁ జేసికొన నిశ్చయించి యట్లొనర్పఁ బ్రయత్నించుచుండ విధి బలీయ మయ్యెను.

గౌతమిరాకచే నా రంగమున వారి విప్రలంభ శృంగారము తాండవము సలిపెను.

దుర్వాసమహర్షి శాపముచే దుష్యంతుఁడు శకుంతలను గాంధర్వవిధిచేఁ బరిణయ మైనవిషయమునే మఱచెను. ఆతఁ డొక్క వివాహవిషయమునే కాక పూర్తిగా వేఱొక ప్రపంచమున విహరించుచున్నట్లును నాతనికి చిత్తవిభ్రమము గలిగినది. హంసపదిక గీతాలాపముచే వసుమతీదేవి విషయమును, గీతార్థము స్ఫురించిన కొలఁదియు నాతనికి ప్రియజనవియోగము లేకయు నేమియుఁ దోఁపనియ ట్లయోమయ మయ్యెను.

శకుంతలను వెంట నిడికొని కణ్వశిష్యుల ప్రవేశముతో నాతని పరిస్థితి యగ్నిపరీక్షకు గుఱి యయ్యెను. ఎంత చింతించినను ఆతనికి శకుంతల తన యర్ధాంగి యను మాటయే తోఁచ లేదు. గ్రహణ మావేశించిన చంద్రుని పగిది రా జుక్కిబిక్కిరి యయ్యెను. తుద కొక కాంతిపుంజము శకుంతలను అప్సర స్తీర్థమున మింటికిఁ గొనిపోయినట్లు విని రాజు వేత్రవతితో, 'నామనస్సు వ్యాకులముగానున్నది. పడకగదికి మార్గము చూపుము'—అని దీనాతిదీనముగాఁ బలికెను. మఱియు రాజు—

'ఏ నిరాకరించిన తాపసేంద్రసుతను
దారనుగ నెంతమాత్రంబుఁ దలఁప నేను;
డెంద మట్లయ్యు సంతాప మొందు చిపుడు
ప్రత్యయము పుట్ట బోధించుపగిది నుండె'— ఇది

యాతని యంతరాత్మలో జరుగుచున్న సంకులసమరము. సత్యశీలుఁడు, ధర్మకార్యరతుఁడు, న్యాయపరిశీలనాదక్షుఁడు గావుననే యా రాజేంద్రున కనిర్వచనీయమగుమానసికవ్యాకుల ముద్భవించి సమీపించుచున్న యథార్థరంగమునకు నాంది గావింపఁబడెను.

అంగుళీయక దర్శనముచే నాతని తిమిరరాశి పటాపంచ లైనది. ఆతని కావేశమును దుఃఖావేగమును గల్గి రాచకార్యములయందే విరక్తుఁ డయ్యెను. కావుననే వసంతోత్సవమును గూడ మాన్పించి నాఁడు—ఆతని పశ్చాత్తాపఫలితముగా రాజు—

'ఒల్లఁడు రమ్యవస్తుతతియున్,
గొలు వియ్యఁడు మంత్రికోటికిన్
దొల్లిఁటియట్ల ప్రత్యహము,
దొర్లుచుఁ బాన్పున నిద్ర లేక వ
ర్తిల్లును రాత్రు, లంతిపురిఁ
ద్రిమ్మరు, కొమ్మల పేరు మార్చి రం
జిల్లు, సదర్థవాక్యములు చెప్పి
కడున్ వెఱగొందు లజ్జచేన్'

పౌరకార్యములను విచారించినచో వానిని బత్రిక యందు వ్రాసి పంపు మని మంత్రి యైన పిశునునితోఁ జెప్ప నట్లుగా నాజ్ఞాపించెను. ప్రియురాలిని తలంచుకొని హతాశుఁ డయ్యెను. తుద కాతన్వి చిత్రపటమును జూచుచు డెందమును వినోదింపఁ జేసికొనియెనే కాని యదియు నెండమావుల నాశించినట్లుగనే భావించెను. చిత్రపటమును గాంచుచుఁ దన్మయావస్థయు, దర్శన సుఖమును ననుభవించియు బాష్పాకులిత నేత్రుఁడయ్యెను. సంతానవిహీనుఁ డగుటచేఁ దన పితృదేవతల దురవస్థను దలంచుకొని బిట్టు మూర్ఛిల్లెను.

దుష్యంతుని హృదయము శోకసంతప్తముచే నిగ్గుదేరి నది. విధి యింకను నాతని బాధించుట యన్యాయమే. ఇంద్రకార్యార్థము దివి కేగి మరలి చనుదెంచునప్పు డాత నిని పావన కాశ్యపాశ్రమమునకుఁ గొనివచ్చెను. ఇచ్చట రాజునకుఁ గల్గినభుజసంచలనమున కాతఁడుబ్బి తబ్బిబ్బు కాలేదు. కాని యే పుత్రసంతతికై దుఃఖించి శోషిల్లెనో యా పుత్రదర్శనముచేఁ బ్రియురాలినిఁ జేర గల్గి మహర్షి కశ్యపునిచే శాపవృత్తాంతమును దెలిసికొని తన నిర్దోషిత్వమునకు సర్వవిధముల సంతసించెను. తుదకు శకుంతలా భరతులను జేరఁదీసి రాజధానినిఁ బ్రవేశించెను.

मेरा गाँव

by

K. Rajagopalan, B.A., B.O.L.

Lecturer in Hindi

हमारे भारत देश में लाखों गाँव हैं और ज्यादा-तर गाँव की दशा संतोषजनक नहीं है। न तो वहाँ सफाई पर ख्याल किया गया है न ईश्वर की ओर श्रद्धा दिखाई जाती है। देहाती लोग तो दरिद्रता, बीमारी, बेकारी, अकर्मण्यता, अंधविश्वास आदि के शिकार बन कर निस्सार जीवन बिता रहे हैं। हर्ष की बात है कि स्वतंत्रता के मिलने के बाद लोगों का ध्यान इन गावों पर आकृष्ट हुआ है। गाँव की उन्नति और किसानों के सुखमय जीवन पर चर्चा की जाती है और जहाँ-तहाँ ग्रामोद्धार का प्रचार हो गया है। राष्ट्र-पिता प्यारे बापू जी का सपना फलीभूत होता नजर आता है।

मेरे गाँव में भी कुछ देश-प्रेमियों और सुधारकों की अथक परिश्रम और सेवा के कारण बहुत सुधार हो चुका है। यह दिनों दिन सभी दशाओं में उन्नति करता जाता है। तो आप हमारे गाँव के बारे में जानना चाहते हैं न? संक्षिप्त रूप में बताऊँगा, सुनिये।

मेरा गाँव तंजाऊर जिले में कावेरी नदी के किनारे बसा हुआ है। इसका नाम है "पुदूर" जिसका अर्थ होता है 'तमिल' में 'नया गाँव'। असल में तो यह बहुत पुराना गाँव है। लेकिन कुछ साल के पहले पुराने खंडहरों के बीच एक नया आदर्श गाँव बन गया है जिसे देखने केलिए दूर दूर से लोग आते रहते हैं।

मेरे गाँव के घर मिट्टी के होने पर भी हवादार हैं और ऊँची जगहों में बने हैं। प्रत्येक घर के चारों ओर बाग-बगीचा है जिसमें फूलवाले पौधों के अलावा, केले, आम आदि फल देने-वाले पेड भी लगाये गये हैं। यहाँ की सडकें पक्की हैं और काफी चौड़ी भी हैं। पंचवर्षीय योजना के सिलसिले में यहाँ ठोस काम किया गया है। गाय-बैल बांधने केलिए अलग स्थान होते हैं जिन्हें 'गोष्ट' कहते हैं। गोबर कूडा-कर्कट आदि को गाँव से कुछ दूर पर छोड देते हैं जो बाद चल कर खेतों केलिए अच्छी खाद बन जाता है। आस पास के गड्ढों में मिट्टी डाल कर समतल बनाया गया है ताकि बरसात के समय पानी निकल जाय। कहीं भी कीचड या गंदगी नजर नहीं आती। इसलिये यहाँ मच्छर या मक्खी नहीं होती।

यहाँ के ज्यादातर लोग कृषक हैं जो खेती-बाड़ी करके अपने जीवन का निर्वाह करते हैं। नदी के पानी से खेतों की सिंचाई होती है और यहाँ धान ही अधिक पैदा किया जाता है। फिर भी ऊँची जगहों में तरकारियों की भी उत्पत्ति होती है। इस गाँव में लोहार, सोनार, बढ़ई, नाई, जुलाहे आदि भिन्न भिन्न पेशेवाले भी होते हैं जो किसानों की बड़ी मदद करते हैं। ये पेशेवाले तो पासवाले शहर में अकसर जाकर काम-काज करके पैसा कमाते हैं।

यहाँ के बालक बालिकाओं की शिक्षा का भी उचित प्रबंध हुआ है। यहाँ एक प्रारंभिक स्कूल चलता है जिसमें करीब सौ विद्यार्थी पढ़ते हैं। पाठ-शाला का मकान ईंट-गारे का बना हुआ है जिसके बनाने में गाँव-वासियों ने सरकार को काफी सहयोग दिया था। रात के वक्त बालिगों केलिए एक वर्ग

चलता है जिसमें गाँव के बड़े बूढे आकर शिक्षा पाते हैं। पाठशाला का मैदान काफ़ी बड़ा है और यहाँ व्यायाम और खेल-कूद का भी प्रबंध है। मदरसे के पास एक वाचनालय भी है जिसमें शाम-सबेरे गाँव के लोग आकर समाचारपत्र आदि पढ़ते हैं।

यहाँ की दूकानों में करीब सभी चीज़ें मिलती हैं। सहकारी समितियों के द्वारा यहाँ के लोगों को बहुत फ़ायदा मिलता है। खेती के उपकरण, गाय-बैल या बीज खरीदने केलिए किसानों को कम ब्याज पर कर्ज़ दिया जाताहै। गाँव के पूरब दिशा में तालाब के सामने शिवजी क एक मंदिर है। इस के बाजू में जो मठ है उसमें गाँव वाले शनिवार के दिन आकर भजन-गान करते हैं। यहाँ के लोग मिल-जुल कर रहते हैं। गाँव के साधारण झगडे तो पंचायतों के द्वारा निबटा दिये जाते हैं और देहातियों को कचहरी की धूल न फोंकनी पड़ती है। गाँव साफ़-सुथरा रखा गया है। यहाँ के लोग नीरोग हैं। वे दिन-रात मेहनत करते हैं और खुली हवा में काम करते हैं। इसलिए यहाँ कोई बीमार नहीं पड़ता। अगर बीमारी आ भी जाय तो जल्द ही रोकी जाती है, वह फैलती नहीं है। पासवाले शहर से हफ़्ते में एक बार अस्पताल की मोटर-गाडी आती है और बीमार लोगों की उचित चिकित्सा की जाती है। यहीं एक छोटा सा अस्पताल खोलने का भी विचार हो रहा है।

हाल ही में यहाँ बिजली आ गयी है। तो, क्या 'घर घर मे दीवाली'। गाँव के एक मील पर एक डाक घर है जहाँ से डाकिया यहाँ रोज़ आता है, लेकिन यहाँ के लोग डाक-विभाग का ज्यादा उपयोग नहीं करते! इसलिए कि इस गाँव में सब तरह की सुविधायें हैं, अभी बहुत से लोग यहाँ आकर बस जाना चाहते हैं। उनकेलिए नये नये घर बन रहे हैं। सरकार की तरफ़ से यहाँ के घरेलू-धंधों और गृह-उद्योगों केलिए काफी प्रोत्साहन दिया जा रहा है। इसलिए यहा क लोग खुशहालहैं और सरल जीवन बिताते हुए सानंद रहते हैं। हमारा गाँव आदर्श गाँवहै न?

EQUATION TO A LOCUS

by

K. RAJAGOPAL NAIDU, M.A., L.T., DIP. ECON.,
Professor of Mathematics.

‘ఇలాంటి తెలివిమాలిన ప్రశ్న లెన్నో అడిగారు. అన్నిటికీ జవాబు చెప్పాను. కాని ఆఖరున ఒకవెధవ ప్రశ్న వేసేసరికి వుడికెత్తి పోయాను’

‘అయితే ఇక ఆవుద్యోగం దొరకటం కల్ల అన్నమాట. అస లేమడిగారో చెప్పరాదూ ?’

‘ఏమడిగారు? వాళ్ళబొంద.ను వ్వెందు కీవుద్యోగంలో చేరాలనుకున్నావ్’ అని ప్రశ్నించారు. ఇంతకన్న వెధవ ప్రశ్న లోకంలో వుంటుందా ? అంచేతవుడికిపోయాను. మీ రెందుకు వుద్యోగం చేస్తారో అందుకే అన్నాను. అంతే. వాళ్ళు మళ్ళీ పెదవి కదపలేదు.’ ముగించాడు మూర్తి.

‘ఎక్కడికివెళ్ళినా మీ కోపాన్నివదిలెయ్యరుకాబోలు. ఇంతకోపమైతే పెద్ద వుద్యోగాలెలా దొరుకుతాయండీ?’

‘దొరకా లని ఎవ డేడిశాడు ? ఉన్నవుద్యోగంచాలు’

‘మ రెందుకు వెళ్ళారు ?’

‘ఆశ అందరికీ వుంటుందికదూ ?’ అన్నాడు.

‘మరి నాకు లేదే’ అందావిడ.

‘పాపం. యోగినివి కామోలు. కాస్సేపటికి మును పేకదూ పిల్లలు కావా లన్నావు ? ఇప్పుడు అక్కర్లేదా ?’ కొంటెగా ప్రశ్నించాడు.

‘మీరలా అంటే నాకు సిగ్గేస్తుంది’

కాస్సేపు ఇద్దరూ మాట్లాడుకోలేదు.

‘నాచీరలసంగ తేవిటీ ?’

‘అక్కడకొన్నానుగాని, ఫ్రెండ్ ఇంట్లో వుంచేశాను. మొన్న వుత్తరం రాసేను. నేడో రేపో పార్సెలులో వస్తుందిలే’ అన్నాడు.

‘సార్ !’ పోస్టుజవాను కేక విని కమల వీధిలోకి వెళ్ళి వచ్చింది. ‘ఇక నీకోరిక తీరిం దన్నమాటే’ అనిమూర్తి ఆపార్సెలు ఆమెచేతికిచ్చాడు.‘మీకో లెటరుకూడ వచ్చిందండీ’ అని అందిచ్చాడు పోస్టుజవాను. ఇద్దరిముఖాల్లోనూ ఆనందరేఖలు వ్యాపించాయి, కమల సిల్కుచీరెలను చూచి మురిసిపోయింది. మూర్తి ఆవుత్తరం చదువుకొని ఎగిరి గంతేశాడు. ‘ఒసేవ్ నీకో నయావార్త చెబుతారా’ అన్నాడు

కమల దగ్గరి కొచ్చింది.

‘నన్ను సెలెక్టు చేశారు. ఇక పదిరోజుల్లో మనం అసిస్టెంటు మేనేజరు’

‘ఓస్. ఇంతేనా ? దీనికన్నా మించినయావార్త విని పిస్తాను’ అంది కమల. ‘ఏమిటది ? కొంప దీసి మీఅమ్మ, నాన్న ఇక్కడికి రావటంలేదు గదా ?’ అనడిగాడు.

‘కాదు. నేనే మా అమ్మదగ్గరి కెడుతున్నాను’

‘వెళ్ళటానికి వీల్లేదు. నువ్వెడితే నా భోజనం ఏలా ?’

‘రోజూ హోటలుకి మరో రూపాయి యిచ్చుకోండి. కాని నేను వెళ్ళి తీరాలి’

‘ఏం ?’

‘చెప్పను’

‘చెప్పి తీరాలి’

‘మనింటికో నయా మెంబరు రాబోతున్నాడు’ అంది చిలిపిగా.

‘ఎప్పుడు ?’ చాల ఆదుర్దాతో ప్రశ్నించాడు మూర్తి.

‘ఇకనవమాసాల్లో’ అని కొంటెగా అతన్ని చూచింది.

మూర్తిసంతోషంపట్టలేక ఆమెను దగ్గరకు లాక్కోటానికి ప్రయత్నించాడు. కాని ఆమె నయాకోపం అభినయిస్తూ తప్పుకుంది.

* * *

ప్రేమ లేఖ

by

'ALIVELUMANGA'

ఎద దోచినప్రణయినీ !

నీ అధరం ఒలికే
దరహాసం
అరవిరిసిన విరులకు
పరిహాసం

నీగమనం చిందే
వయ్యారం
ఇభరాజుతొ ఆడే
సయ్యాటం

నీ గాజుల గల్గల
శబ్దం
నానచ్చిన మంజుల
గీతం

అగుపించును నీలో
స్నిగ్ధత్వం
అగు నేమో అది నా
ముగ్ధత్వం

అనుక్షణ యౌవన
విజృంభం
అందుచేతనా
యీ భంగం ?

నీ రూపం నిక్కం
లలితం
తప్పక జన్మం
ఫలితం

నీ అందం పరులకు
పూజ్యం
నీ వుండనిలోకం
త్యాజ్యం

అణువణువును నీలో
సుధామయం
లేదు లేదు నీకొక
ఉపమానం

నీయం దున్నది
మధురం
వచ్చితి నే నొక
మధుపం

ఎఱిగించితి ఎదలో
భావం
కరుణించవ దేవీ !
భిక్షం !

కలం ఆగింది!

by

MUDDA CHITTI BABU, I-B.A.

కవిత శిల్పం
మెరిసిపోయే
కార్యభారం
మీద వేసుకు
కలం పట్టీ
ముఖం వంచీ
సరకు దించీ
పోతు పోతూ
ఎందుకో మరి—
ఒక్క—దిక్క—న
టక్కు నాగాను!–

దీని కంతకు
మూలకారణ
మేమై వుం
టుంది?–అంటూ
ముఖం అట్టే
పైకి ఎత్తి
చూడగానే,
ఎదురుగుండా
పొగలు గక్కుతు
కాఫీ దేవత
కానిపించింది.

కలం ముడిచీ
కప్పు కాఫీ
గుట్టుగాను
గుటుకు మనిపిం
చేసి—నేను
కలం తెరిచీ
రాయటానికి
పూనుకుంటే—
కలం కూడా
కాఫీకోసం
పేచి పెట్టింది!–

కలం ముందుకు
సాగకుండా
బ్రేకు పడ్డా
బండిలాగా
నడ్డి విరిగిన
గొడ్డులాగా
ఎదురు తిరిగీ
కదల నంటే
కదల నంటూ
భీష్మించుకు
బైఠయించింది!!–

సరేనంటూ
సిరా పోసి
దొర్లి పోయే
ఐడియాలను
ఒక్క—పరుగున
కలుసుకుంటూ
నాలో నేనే
నవ్వుకుంటూ
చక్క—గా ఒక
చిన్ని గేయం
'కలం ఆగిన
కారణం!'అని
నామకరణం
చేసి, వెంటనె
వెలుగు చూపాను!

———

రామరాజభూషణుని వర్ణనాసామర్థ్యము

by

J. Sivannarayana, IV Class.

ఆంధ్రభాషయందు ప్రబంధకావ్యములలో మిక్కిలి వన్నె కెక్కినది వసుచరిత్రము. రాయల ఆస్థానమునందు అష్టదిగ్గజములలో నొకడని వన్నె గాంచినభట్టుమూర్తి యని పేరు పొందినరామరాజభూషణుడు రచించెను. ఇది శృంగార ప్రబంధకావ్యము. ఈ కావ్యమునందు రామరాజభూషణుడు, తెలుగుభాషయందుగల శబ్దములను క్రోడీకరించి, ఇంతవరకు ఎవరును త్రొక్కిచూడనటువంటి నూత్నమార్గము, వింతవింత ముద్దుసుద్దులతో, అతిమృదుమధుర భావములతో రచియించెను. వసుచరిత్రమునకు మూలము. మహాభారతమునందలి, ఆదిపర్వములోని యుపరిచరవసుచరిత్రము.

వసురాజును ఉద్యానవనమున చూచిననాటినుండియు గిరికాదేవి విరహబాధకు ఓర్వజాలకుండెను. ఆమెయవస్థ నంతయు నెఱిగించి, ఆ మనుజచంద్రుని హృదయము కనుగొని వచ్చెద నని పల్కి మంజువాణి యను నామె చెలికత్తె బయలుదేరి పోయివచ్చి వసురాజశేఖరు డిచ్చిన ముద్రికను ఆ లతాంగి కిచ్చి, తన ప్రయాణమును వర్ణించి చెప్పెను.

ఆమనుజేంద్రచంద్రు హృదయము నెఱిగివచ్చుట కామె వెంటనే అంబరోత్పతన కౌశల మందెను. ఆకాశమునం దెగురునపుడు, భూమి పర్వతములతో పైకి నెగిరి వచ్చుచున్నట్లు కన్పించినది. పైనగాలియొక్క బిట్టుతాకిడిచేత ఆకాశము బోరున అరచినట్లుగా కన్పించినది. సమస్తజగతులును, తెర దీయగానే యెదురుపడినట్లు కన్పించినవి. ఇంకను పైకిపోగా చంద్రునియొక్క దేహము వృద్ధి బొందినట్లు కన్పించినది. కొండలు అచ్చనగాయలవలెను, నిండుచెఱువులు అద్దపుముక్కలవలెను, నేర్లు ముత్తియపుసరు లైనట్లును, అరణ్యము లెల్ల నారు పోసినమొక్కలవలెను కన్పించినవి. పట్టణములు, కోటలు, శిబిరములు, వెలిపేటలు, పల్లెగ్రామములు భూమిమీద కుప్ప పోసిన విధముగా నుండుటచే ఆవసుక్షమాపతియొక్క నగరమును కనుగొనుటకు, ఆకాశమునందు కొంతసేపు నిశ్చలముగ నిలుచుండెను. ఆమె భూమిమీదికి దిగుచుండగా, బంగారు మేడలమీది కెక్కములు పురలక్ష్మియొక్క కిరీటములోని పూదండలో యనునట్లుగాను, గృహోపరిభాగములం దుండు కలశసమూహములు గృహాధిదేవతలయొక్క ఔదలలయందు ఒప్పుచున్న తామరమొగ్గలో యనునట్లుగాను, ప్రాకారములు వీరలక్ష్మికి వాసయోగ్యము లైన వనజాతదళములవలెను, బహిర్ద్వారములు భూకాంతయొక్క వజ్రగ్రంథులో యనునట్లుగాను, సాముగరడీలు చేయు ప్రదేశములు, అభినయవాటికలు, కరితురంగశాలలు, సుగంధద్రవ్యముల మ్మెడువీధులయొక్క మొగదలలయందు నిలుపబడినమణిపుత్రికలచే ఆనగరము విరాజిల్లుచుండెను. అట్టియంగళ్లయందు కర్పూరము, కస్తూరి, శ్రీగంధము, కుంకుమపువ్వు మొదలయినవానియొక్క సువాసనలచే శోభాయమానముగా నుండెను. ఆపట్టణము పూర్ణసమాధివలె ప్రశాంతమయ మై యుండెను. ఆపట్టణమునందలి వెలయాండ్రు, పావురములకు మదనమంత్రరహస్యములు నేర్పుచుండిరి. కొందఱుతరుణులు, పండువెన్నెల యనకను, చంద్రకాంతపురాలనీరును, రతనపుజ్వాలలను, తలారులను సరకుసేయక ప్రియులను సంకేతస్థలములందు కలిసికొనుటకు పోవుచుండిరి. ఆపట్టణమునందలి భవనములన్నియు దేవేంద్రునిభవనముతో సమానమైనవి, హరితమణులచే నిర్మింపబడినవి, విచిత్రము లైన ధ్వజములు కలవి, బంగారుప్రాకారములు గలవి. ఒకభవనమునందు యక్షులు వాద్యములతోను, పన్నగులు మణులతోను, చారణులు చటులవాగ్వైచిత్రితోను, గంధర్వకాంతలు సుకంఠనినాదాతిశయమును కొల్పుచుండిరి. ఆ భవనదార్వము ఏనుగులయొక్క మదజలమును ఆస్వాదించుటకై వచ్చినతుమ్మెదలయొక్క ఝుంకారధ్వనిచే నిదుర పోవునటువంటి ఏనుగులయొక్క ఘీంకారముచే ప్రతిధ్వనించుచుండెను. ఆరాజుయొక్క సభాస్థలమును సున్న మొనర్చుటకు వజ్రములును, చాదు పూయుటకు శర్కరాశ్మములును, నీరు చల్లుటకు చంద్రకాంతపుఱాలును, అలుకుటకు అందమయినమరకతమణులును, వింతగా నున్నయెఱ్ఱజాజు ఘటించుటకు పగడములును, ముగ్గులు పెట్టుటకు ముత్తెములును, వన్నెవన్నెల పరదాలు వేయుటకు వైడూర్యములును, దీపములు పెట్టుటకు కెంపులును, చకచకమని మెఱయుపుష్యరాగమణులే ఆకాశమునందు మేలుకట్లు కట్టుటకుఁ జాలును. బంగారపు కేళీగృహములు, పానీయశాలలు, భోజనశాలలు, కెంపులచే గప్పబడిన సాముగరడీలు చేయుశాలలు, నెలకట్లును, భువనేశ్వరములు, ఉజ్జ్వలజలయంత్రధామములు మొదలగువానిని చూచెను.

రామరాజభూషణుడు ఈ కావ్యమును మిగుల రమ్యముగ రచించెను. ప్రబంధకావ్యమున కుండవలసిన

అష్టాదశవర్ణనములం దుండవలసినవానిలో పురవర్ణనము నొకటి. రామరాజభూషణుడు బహుశః ఇతర మార్గ మేమియు స్ఫురింపక, మంజువాణిచే, తా నేవిధముగా ప్రయాణము చేసినది చెలికత్తెలకు వర్ణించుచున్నట్లు చెప్పెను. ఇందు, కవి, ఆకాశమునందుండి క్రిందకు చూచి నపుడు ఏవస్తువు లేవిధముగ కన్పడునదియు, వసురాజు యొక్క పురసౌభాగ్యమును, రాత్రులయందు పట్టణదశ యును, ఆ పట్టణమునందలి వెలయాండ్రయొక్క నేర్పరి తనమును, ఆ పట్టణమునందలి స్త్రీలు ప్రియులను కలిసి కొనుట కెటువంటి ధైర్యమును అవలంబించెదరో, పట్ట ణములోని భవనములను మొదలగువానిని హృదయంగమ ముగ చిత్రీకరించెను. దేవేంద్రు డిచ్చినవిమానమహిమచే దేవతలు గొల్చుటయు, తద్వారా వసురాజుయొక్క వైభవము, శక్తి, దేవతలతో సమాను డనియు వర్ణించెను. మంజువాణి దూత్యమునందు మాత్రము ఈ పురవర్ణనము కొంచె మస్వాభావికముగా నున్నది. గిరిక, వసురాజు యొక్క హృదయము నెఱుగునాతురతయం దున్నది. అట్టి సమయమునం దీ ప్రయాణవర్ణనముచే కలుగుఆలస్యము ఓర్వ లేనిస్థితియం దున్నది. తా నేవిధముగా ప్రయాణము చేసినది వర్ణించుటచే మంజువాణియొక్క పాండిత్యము, వర్ణనాసామర్థ్యము తేటతెల్లముగా వ్యక్త మగుచున్నవి. ఈ వర్ణనాసామర్థ్యము, ఆమె శీలమునకు గీటురాయి వంటిది. ఆమె దూత్యము సఫలము గావించుటయు, వసు రాజునకు మణిపుత్రికరూపముననుండి గిరికాదేవియొక్క శోచనీయస్థితిని, వెలది దూతికదూతలు తెల్పిన విధము పరిశీలించినచో ఆమెయొక్క దూత్యనిపుణత్వము విశ దము కాగలదు. రామరాజభూషణుడు రాయల సమ కాలికుడు, ఆస్థానకవి యనుటచే, వసురాజు కాలమునం దిట్లుండినను, ఉండక పోయినను, విజయనగరసామ్రాజ్య వైభవము మాత్రము ప్రస్ఫుట మగుచున్నది.

ఈ విధముగా రామరాజభూషణుడు, భారతము నుండి మూలకథను మాత్రము గైకొని, తన స్వయంప్రతిభా శక్తిచేతను, వర్ణనాసామర్థ్యముచేతను మంజువాణి దూత్యమునందు వర్ణనమును రమ్యముగా చిత్రీకరించెను.

.... నేర్చుకో !

by

G. MUNIKRISHNUDU, CLASS III, GROUP I.

ఇంపు సొంపుల తేనెసోనల తెనుగుభాషను నేర్చుకోవోయ్
ముచ్చటగ మురిపాలబాటలో తెనుగుతేటను తెల్పవోయ్
తెలుగుమొలకను ఇలను నాటిన తేజమూర్తిని తెలుసుకోవోయ్
అచ్చతెనుగును పోత పోసినతిక్కనను తిలకించవోయ్
నీతిసూక్తుల నెత్తి చాటిన యెఱ్ఱనార్యుని యెఱుగుమోయ్
చమత్కృతి చవి చూపగలిగిన శ్రీనాథుని మెంచుమోయ్
భక్తిరసమును బయట పెట్టిన పోతనను గురుతించవోయ్
జిలుగుతెలుగును దిద్ది తీర్చిన 'అల్లసాని'ని మించవోయ్
తెలుగు లెస్సని భువిని చాటిన వీరరాయల పోలుమోయ్
ముక్కుతిమ్మన ముద్దుయేడ్పులు మురిపముగ నుతియింపవోయ్
రామకృష్ణుని చిలిపిచేష్టలు రమ్యముగ చాటించవోయ్
త్యాగరాజుల తెంపుపాటలు నిశితముగ పరికించవోయ్
యోగివేమన చిట్టిగీతల గట్టినిజమును తేర్చుకోవోయ్
చిట్టిపాపల దిట్టపఱచే సుమతిసూక్తుల నేర్చుకోవోయ్
దిట్టతనమును తట్టి లేపే 'గురజాడ' గీతిని పాడవోయ్
వేయిపడగలు విసరినట్టి విశ్వనాథుని మరువకోయ్.

రైలులో....

by

N. LAKSHMINARAYANA, I B.A., BRANCH IV.

కలకత్తా మెయిలు చీకట్లో దారి వెతుక్కొంటూ వేల కొలది ప్రయాణికులను ఓర్పుతో తీసుకు వెళ్తోంది. కొంత మంది ప్రయాణికులు కూర్చుని విగ్రహముల లాగున నిద్ర పోతున్నారు. కొందరు బెంచీలమీద క్రింద నిద్దుర పోతున్నారు. మొత్తముమీద ప్రయాణీకు లందరూ నిద్రాదేవత ఒడిలో పడి ఊగుతున్నారు.

1956 వ సంవత్సరము, మార్చి మాసములో S.S.L.C. పరీక్షలు అయిపోయి వేసంగి సెలవులు ఆరంభ మయ్యాయి. ఎల్లాగునో కష్టపడి చదివి, పరీక్షలు వ్రాసి, చెఱనుండి విడుదలైనఖైదీలవలె, ప్రశాంతముఖములతో స్వగ్రామములకు వెళ్తున్నారు. విష్ యు గుడ్ లక్ లతో, విడువరాని మనసులతో ప్రాణస్నేహితులను విడిచి వెళ్తున్నారు.

అలా వెళ్ళేవారిలో నే నొకణ్ణి. నేను మా పిన తల్లితో కలసి స్వగ్రామానికి వెళ్తున్నాను. మేము థర్డు క్లాసులో ప్రయాణము చేస్తున్నాము. మామూలు రోజుల లోనే కిక్కిరిసి ఉంటుంది. ఇప్పుడు సెలవులు కాబట్టి చాలా అవస్థ ఏర్పడినది. వేరే నరకము చూడక్కర లేదు. మాకు ఎల్లాగో స్థలము దొరికినది. బండి బయలు దేరింది.

నాకు నిద్దుర రాలేదు. కాబట్టి ప్రయాణీకులను పరీక్షించడం మొదలు పెట్టాను. మొట్టమొదట నా కళ్లు ఒకమూల పెట్టెలపై కూర్చున్న పిల్ల ... కాదు ... అమ్మాయి మీద పడ్డాయి. అందులో తప్పు లేదు. మగవాళ్ల సహజము. ఆ అమ్మాయి అందమైనద నే చెప్పాలి. వయస్సు 16, 17 దగ్గరలో ఉంటుంది. మనకవులు వర్ణించినట్లు ... వనజాక్షి ... మెఱుపుతీగ ... అనదగిన ట్లుంది. పాపం! స్థలం లేక బాధపడుతోంది. నాకు జాలి వేసింది. నాకే కాదు. నా స్థలములో, ఆ పరిస్థితిలో నున్న వారికి ఎవ్వరికైనా జాలి వేస్తుంది అమ్మాయి గనుక ... వెంటనే, నిష్కల్మషహృదయంతో నేను ప్రక్కన కూర్చో మన్నాను. ఏమాత్రం సందేహించకుండ వచ్చి కూర్చుంది. ఇదంతా మా పినతల్లి చూస్తూనే ఉంది. అసలే స్థలము లేక ఇరుకు. ఈమె ఎల్లాగో నన్ను ఆనుకొని కూర్చుంది. శరీరము తగులగానే పది నిముషాలు ఎలక్ట్రిక్ షాక్‌తో నా వాళ్లంతా నిండిపోయింది. అప్పుడు మాకు ఈ క్రింది సంభాషణ జరిగింది.

'మీ పేరు ఏమిటండీ?'

'సుశీల' అన్న దామె లేనిసిగ్గుతో.

'ఏం చదువుతున్నారు'

'ఇంటరు మొదటి సంవత్సరము పూర్తి అయింది. అన్న దామె.

'మీ గ్రూపు ఏమిటి?

'బి. పి. సి.' అని 'నువ్వేం చదువుతున్నావు?' అంది'

మర్యాద యిచ్చి మర్యాద పుచ్చుకోవా లన్న సంగది తెలియదు కాబోలు! చదువులోను, వయస్సులోను పెద్దదైనా నేను మర్యాదగా మాట్లాడినప్పుడు ఆమె ఏక వచనప్రయోగం చేసింది. కోపం వస్తే మాత్రం ఏం చేస్తాం... ఆడది. ఏమైనాఅంటే పెట్టెలోనివా రందరూ ఆమెపక్షం చేరుతారు. కాబట్టి కోపము అణచుకొన్నాను.

'ఏఊరు వెళ్తున్నారు' ప్రారంభించాను.

'పెద్దాపురం'

పెద్దాపురం వేశ్యలకు చాలాకాలమునుంచి ప్రసిద్ధి కెక్కినది.

'నువ్వేవూరు వెళ్తున్నావు?' మళ్ళీ మామూలే.

'కాకినాడ' అన్నాను.

ఇంతలో ఏం పరివర్తన కలిగినదో చాలా, నామటుకు, అసభ్యంగా ప్రవర్తించింది. ఏమని చెప్పను? వ్రాయడానికి కూడ సిగ్గేస్తోంది. ఆడవాళ్లు ఇంత ధైర్యవంతులా అని ఆశ్చర్యం వేసింది. నా వీపునకు ఆమె యొక్క ...వక్షస్థలం...ఆనుకొని కూర్చుంది. పేరేమో సుశీల. పేరుకు తగినపిల్ల కాదనుకొన్నాను. దేముడి దయవల్ల అందరు నిద్దుర పోతున్నారు. నా ప్రాణం గిలగిల కొట్టుకొంది. మా పినతల్లికి మెలకువ వచ్చి, మా పరిస్థితి చూచి ఆశ్చర్యపోయి 'అదేమిటి పిల్లా! వాడిమీద అల్లా అనుకున్నావు!' అన్నది. ఆ అమ్మాయి కాస్తతప్పుకొంది. నాకు మాత్రంపినతల్లి ఎందుకు చూచిందా అనిపించింది. కొంత సేపు మధురమైనబాధ అనుభవించాను. మాపినతల్లి

నిద్దురపోగానే మళ్ళీనా కానుకోని తూగడం ప్రారంభించింది. మనస్సుకు బాధగానే వుంది కాని తప్పుకో మనడానికి ధైర్యం చాలదు. అదీ కాకుండా తప్పుకో మనడానికి నాగరికత అడ్డు వస్తుంది. అదంతా సోషల్ గా మూవ్ అవడ మన్నమాట.

'నువ్వేం చదువుతున్నావు?' అంది.

'S. S. L. C.

'ప్యాసైనతరువాత ఏం చదువుతావు'

'అప్పుడు ఆలోచిస్తాను'

'ఇంటరులో B. P. C. యే తీసుకో' అని చెప్పి తను ఎన్ని కప్పలను కోసిందో, ఎలా కోయాలో వర్ణించింది. అప్పుడు అర్థ మైంది కప్పలు కోసే కోర్సు అని. నాకు కూడా చదవా లనిపించింది.

'ప్యాసైతే కదా' అన్నాను.

'తప్పకుండా ప్యాసౌతావు' అంది జ్యోతిష్కురాలి లాగ. 'మంచిది' అన్నాను.

అప్పుడు వేళ అర్థరాత్రి. పన్నెండుగంటలు. రైలు తనపని నిర్వర్తించుకొంటూంది. మేము మాత్రం నిరల్లరించటము లేదు. నాకు నిదుర వస్తోంది కాని ఆమె మాటలు వింటూంటే నిద్ర చెల్లాచెదరు అవుతోంది. ఏకాదశి అయితే పుణ్యమైనా వస్తుంది. కాని ఈ మాటలవ్వ పుణ్యం లేదు. పురుషార్థం లేదు. నిద్రాభంగం.

'నాకు నిద్దుర వస్తోంది' అన్నాను.

'నిద్దురపో' అంది.

మర్నాడంతా వీపు సలుపుతూనే ఉన్నది. ఆమె మాత్రం పరుపుమీదలాగున నా వీపునకు ఆనుకొని సుఖంగా నిద్ర పోయింది. ఆవిడ కేమి తెలుసు నేను పడ్డ బాధ. మర్నాడు విడిపోయాం.

గాలి మేడలు

by

K. JAGANMOHANARAO, I B.A., BRANCH IV.

'ఇన్ని సంవత్సరాలు కష్టపడినదానికి ఫలితం నేను రాసిన పరీక్షలలో కనిపిస్తుంది. అబ్బ! రాత్రింబవళ్లు కష్టపడి చదివి, చదివి బాగా వ్రాశాను. పరీక్షలందు నాకు ఫలితం ఖాయం అనుకున్నాను.

రాత్రిళ్లు చమురు ఖర్చుపెట్టినదానికి; ఎవరెవరి కాళ్లో పట్టుకుని బ్రతిమాలి చందాలు సంపాదించికొని జీతం కట్టి చదివి రాసినదానికి ఫలితం; నాతలితండ్రుల మనసున కానందకలితం; దానిలో నాసంగీతమిళితం.......'అనుకుంటూ నిద్రపోయాడు చదువుతున్న రామం.

తూర్పు తెల్లవారింది. కిటికిలోంచి చప్పుడైంది. అదిరిపడ్డాడు. దొంగేమైనా చినిగినచొక్కాను దొంగిలిస్తున్నాడేమో నని' గబాలున లేచి చూచాడు. కిటికిఅవతల దభీలు మని దూకినధ్వని వినిపించింది. తటాలున రూము వాకిలి తెరచి చూచాడు.

మట్టి దులుపుకుంటూ లేస్తున్నాడు పరమేశం, చేతిలో పేపరు, ఏడుపుమొఖం.

• 'ఏంరోయ్? జూలియట్ పోయిన రోమియోలాగుంది నీముఖం? పృచ్ఛించాడు రాము.

'రోమియో నీతాడు. నా పరీక్ష పోయిందోయ్?' ప్రశ్నార్థకంగా మొఖం పెట్టాడు రామం.

పేపరు విప్పి తననెంబరు చూపించాడు పరమేశం 'నీవు తప్పించుకొన్నావురా? రామం, నాకు ఆఫీసిక్సులోనే పోయి వుంటుందిరా? నాకు బాగా తెలుసు. ఏందిరా నాకసలు సబ్జక్టు అర్థమైతేకదూ?' దీర్ఘం తీశాడు పరమేశం.

'పూర్తిగ అర్థమైంది. రామునకు తనకష్ట ఫలితం తనకే దక్కింది. ఆహా భలే.

'ఇంతేనటోయ్? ఏమో అనుకున్నాను. certificate రానీ చూద్దాం. దేన్లోపోయిందో? నాకుమాత్రం ఎక్కువ మార్కులు వచ్చివుండవోయ్, బార్డర్లో పాస్ అయి వుంటాను?

'అది కాదులే? నీ నంబరు ఫస్టుక్లాసులో వుంది. నీవెందుకు బార్డర్లో పాస్ అవుతావు? సరేనోయ్. నేను వస్తాను. చావువార్త చల్లగ చెప్ప మన్నారు. కావున మెల్లగ మా అమ్మకు చెప్తా, ముందు, మా నాన్నకు చెప్పానో? మనపని క్లోస్. ఆ వస్తానురా.

'చెయ్యరా' క్రొత్తగ నేర్చుకొన్నాడు మద్రాసులో చదువుతున్న రామం. పరమేశం వెళ్లిపోయాడు. రామం రూములోనికి వచ్చాడు.

'అబ్బ? క్రింద మీదపడి ప్యాస్ అయ్యాను. ఇక ఏమి చేయాలి. ఇంకా చదవాలా? వుద్యోగము చేయవాలా? లేకుంటే నాన్నదగ్గఱకు పోయి వున్న ఎకరం పొలం చేసుకోవాలా? ఏది ఆలోచన పాలు పోలేదు. తటాలున లేచి నాన్నకు ఒక కార్డుముక్కగీకి పారేశాడు పాస్ అయ్యానని, ఉద్యోగంకు అప్లికేషన్ వేస్తానని.

ఠీవిగ లేచాడు. ఠీవిగ వాకిలికి బీగం వేశాడు. ఠీవిగ నడుస్తున్నాడు వీధిలో. గ్రాడ్యుయేట్ రామం. మామయ్య రామయ్యర్ హోటల్లో గర్వంగ అడుగుపెట్టాడు రామం. గబగబ రెండిడ్లీలు, ఒక కప్పుకాఫి సప్లయిచేశాడు పొట్టలోకి. ఇంతలోకి యముల్లాగ ప్రత్యక్షమైంది వానర బృందం. ఏమోయ్ మాకు ఈవేళ టీపార్టీ చేయంది వదలం తెలిసిందా' అంటూ.

తప్పింది కాదు రామంకు. వదిలింది రెండురూపాయలు పాపం: తప్పు తప్పు. రెండువందలు నయాపైసలు?...

నాలు దినాలు గడచిపోయింది సంతోషముగ. కాలేజికి సర్టిఫికెట్లు వచ్చాయన్నారు. కొందరు వాయువేగులు. పరిగెత్తాడు రామం కాలేజీకి.

కాలేజీలో అడుగుపెడ్తూనే, దుర్వార్త తెచ్చాడు దిగంబరరావు. 'తటాలున నీవు ఫైలయ్యావు అనేశాడు. పాపం, రామంమూతి నయాపైస అంతైంది. కాళ్లు నీరసించాయి. మొఖం నల్లగ అయింది. అయితే ప్రక్కనే వున్న ఏకాంబరం పట్టుకున్నాడు.

'కంగ్రాచ్యులేషన్స్ బ్రదర్' అబ్బ వీపు మాడేటట్లు కొట్టాడు' కదిరవేలు.

'ఏంటి ఇది? ఇప్పుడు ఫైలయ్యావన్నాడు దిగంబరం. నీవు పాసయ్యావంటావు నాకేం తెలియలేదు' అగమ్యగోచరంగ ప్రశ్నించాడు రామం.

'ఏమి? నీవుద ఫైలని దిగంబరు చెప్పింది. వాడిదిద పోయింది. నీవు దానే మన Class లో first Class లో pass అయితివి. పండ్లికిలించాడు కదిరివేలు.

'ఏం టన్నావ్, నేను నేరుగా చూశాను రాము నెంబరు 111 పేపర్లోలేదు. Guarentee నొక్కి చెప్పాడు దిగంబరం.

చొక్కామడతల్లోంచి పేపరు బయటికి తీశాడు ఏకాంబరం. ఒక్క దూకుడులో నలుగురు పేపరు చూశారు. First class లో వున్నవి నాల్గు నెంబర్లు. అందులో మొదటిది 111. అబ్బ రామం మూతి రూపాయంతైంది. దిగంబరం మూతి దిగదుడుచుక పోయింది.

గబగబ ఆఫీసులోకిపోయి అరగంటకు చేతిలో సర్టిఫికేటుతో బయట బడ్డాడు గొప్ప యుద్ధములోనుండి వచ్చిన వీరునిలాగ రామం. గబగబ చూచాడు. అరరె అన్నిటిలో ఇన్ని మార్కు లొచ్చాయి. అన్ని 60,70 లు అబ్బ మానాన్న చూస్తే ఎంత సంతోషిస్తాడు.

తర్వాత ఒక్కగంటకు రూము చేరుకున్నాడు. రామం, అప్పటికే రెండు జాబులు రూములో పడి వున్నాయి. మొదటిది అమ్మ దగ్గఱనుండి, చదువయింది గాబట్టి ఇంక పెండ్లి విషయం ప్రయత్నం చేస్తున్నా నని. మంచి కోకిలలాంటి పిల్ల వుందని వ్రాశింది. రెండవది నాన్న రాసినది. ఈయన నేరుగ రమ్మని వ్రాశాడు. తక్షణం పెట్టె బేడ సర్దుకున్నాడు రామం. ఆవాడు సాయంత్రం బయలుదేరబోయే పాసింజరులో ప్రయాణమయ్యాడు రామం.

జెఱ్ఱిలాగ గబగబ ప్రాకిపోతూంది రైలుబండి. కీచురాళ్లు మేమింకా వున్నామని బుజువు చేసుకొనుచున్నాయి. వాయువేగంతో పోతున్నాది ధూమశకటము. రామం మనస్సు కూడ రైలులాగే పరుగెడుతూంది. ఇంటికి పోతాడు. అమ్మ ఒక మాంచి అమ్మాయిని చూసి పెండ్లి చేసి పెడ్తుంది. భలే నేనొక యింటి వాడ్ని కాబోతున్నాను, తెలుసా? అని అందరితో చెప్పా లనుకున్నాడు. కాని అందఱిలో ఒక్కరన్నా తెలిసినవారుంటే కదూ? ఛ, ఛ, రామం కడు పుబ్బిపోతూంది. ఈ విషయం ఎవ్వరితో నన్నా చెప్పాలి. లేకుంటే యింకెట్ల? రామం పొట్టపగిలిపోదూ? హఠాత్తుగ మాంచి ఆలోచన వచ్చింది. గభాలున తల కిటికిలోంచి బయటికి దూర్చాడు. వడివడిగ పోతూన్న రైలు యింజనువంక చూసి. 'ఒసేయ్ నేను పెండ్లాడ బోతున్నాను, తెలుసా? అని అనేశాడు. రైలు జవాబిచ్చినట్లు ఒక గర్జన చేశింది.

పెండ్లికూతుర్ని తను పెండ్లాడబోతున్న అమ్మాయిని చూడా లని రామం చాల అవసరపడుతున్నాడు. నేనూ తొందరగ పోతున్నాను. అన్నట్లు పోతూంది రైలు. వేగంగా పోతూంది రైలు చాలా, చాలా, హా-వేగంగా పోతూంది.

'ఢాంooo...' ఏంటది. అరెరె. పైనున్న పెట్టె నా మీద పడుతున్నాదే. అరెరెరె నా ఎదురుగ ఉన్నాయన క్రిందకు దూకాడేంటి,' అబ్బా, నా తల పగిలిందేంటి? ఇంతకు రైలుకేం ప్రమాదం రాలేదుకదా? అయ్యయ్యో; ఇదేంటి మా పెట్టెలోకి నీళ్లొస్తున్నాయ్ ....

అంతే రామం అనుకున్న దంతా అక్షరాలా నిజం అయింది. నది వంతెనపై పరుగిడుతున్న రైలు హఠాత్తుగ ప్రమాదానికి గురైంది. అందులోనే వున్నాడు మన నాయకుడు రామం. పాపం, ఏ మయ్యాడో ???...?

వారంరోజుల అనంతరం రామంకు వళ్లు తెలిసింది. 'అబ్బ ఇదేంటి నన్ను కట్టేశారు. నా తలకు ఒకకట్టు వుందే? నే నెందుకు ఇక్కడికొచ్చాను? అబ్బా? ఔను? నేను రైలుప్రమాదంలో తగుల్కొన్నాను కదూ? ఆ మాదిరి ఆలోచించుకొంటూ పడుకొని వున్నాడు ఆసుపత్రిలో రామం.

రోజూ నర్సు కోమల వచ్చి ఆహారం, మందు నోట్లో పోసి పోతుంది. కోమలను చూసినరాముకు, రాముని చూచిన కోమలకు మనసులు చలించాయి. ఒకరి నొకరు కండ్లతో పలకరించుకొన్నారు. వారి హృదయ కుసుమాలు వికసించాయి. పిల్లగాలుల్లో చల్లగా ఉయ్యాలలూగాయి.

రెండునెలల అనంతరం రామం ఆసుపత్రినుండి డిస్ఛార్జి అయినాడు. మరుసటిదినం కోమలను పలుకరించాడు. వారి ప్రేమ మొగ్గనుండి పూవయింది. కోమలనొప్పించి వెంబడి తీసుకపోయాడు తన తండ్రిదగ్గఱకు.

అబ్బాయొచ్చా డన్నసంతోషంతో వళ్లు మరచిపోయింది తల్లి. ఈ అమ్మాయెవర్రా? అని ముక్కుపుటా లెగరేసేడు తండ్రి. రామం అన్ని విషయాలు పూసగ్రుచ్చినట్లు చెప్పాడు. చివఱ అమ్మాయిని పెండ్లి చేసుకుంటాను అని ముగించాడు. ఒక పూపున.

'ఇక్కడ ఒకగొప్ప కుటుంబంలో ఒక అమ్మాయిని నిశ్చయం చేసినతర్వాత ఈమాదిరి చేస్తావురా? నా పరువు నలుగురిమధ్య మట్టిపాలు చేస్తావా? అప్రాచ్యుడా? ఏదో ఆ రెండక్షరాలు అయ్యాక మమ్మలను ఉద్ధరిస్తా వనుకున్నాం గాని ఈ విధంగా మమ్మల దుఃఖపెడ్తా వనుకోలేదు. ఇదిగో చెప్తున్నా. ఆ అమ్మాయిని చేసుకుంటే సరి, లేకుంటే ఇదిగో ఒక్క దెబ్బతో చంపేస్తారా నిన్ను గాడిదా అని వేగంతో కఱ్ర ఎత్తాడు తండ్రి.

రామం సన్నిపాతరోగిలా వణికి పోయాడు. కొట్టకు నాన్నా, కొట్టకు. నీమాట వింటాను,' 'పెద్దగఅరచాడు.

నిద్ర పోతున్న రామం పెద్దగ అరుస్తున్నాడు, కొట్టకని, ప్రక్కనే వున్నకదిరివేలు, 'ఏమిరా? ఈవిధంగా అరుస్తావు' అన్నాడు, రామంను లేపి.

అన్ని విషయాలు తెలిపాడు రామం తన క్లాసుమేటు కదిరివేలుకు.

'చంపితివి; ఎవ్వడో నిన్ను దకొడ్తాడని అదిరి పడిద లేస్తిని, అవును గంటద, 4 అయింది' ఇక చదువుదామా! నాళికి దానే, ఇంగ్లీషు.........

సరే? అన్నాడు రామం.

కలలు కలలుగానే వున్నాయి.
రామం పరీక్ష కెళ్లాడు.
కథ బులిటన్ కొచ్చింది

* * *

వయోజనవిద్య

by

T. V. NARAYANA, P. U. C.

వయస్సు ముదిరినజనులకు విద్య గఱపుటకు 'వయోజన విద్య' యందురు. 'మొక్కై వంగనిది మానై వంగునా!' అని కొందరు ప్రశ్నించవచ్చును. 'శైశవేఽభ్యస్తవిద్యానాం'- అను కాళిదాసోక్తిని మరచితిరా! అని కొందఱు ఆశ్చర్యపడవచ్చును. 'విద్య నిగూఢగుప్త మగువిత్తము; విద్య యశస్సుభోగకరి' అను భర్తృహరి వాక్యార్థమును— పెడచెవిని బెట్టుటయా! యని కొందఱు అడుగవచ్చును.—కాని 'ధనమూల మిదం జగత్' అను మాటను వారు మరువ గూడదు. ధనము లేకయే, నిరక్షరాస్యులందరు విద్యాధనము నార్జింపలేకపోయిరి. విద్యాగంధము లేమిచే నిరక్షరకుక్షులు, సంకుచితబుద్ధులై, ప్రభుత్వవ్యవహారములను గమనించలేనివారలై దేశసౌభాగ్యక్షీణతకు ఆస్పదు లగుచున్నారు. అట్టివారు నూటిలో ఎనుబదినలుగురు మనహిందూదేశమున నున్నారని ప్రభుత్వము ప్రకటించి యున్నది. కావున భారతదేశమును నాగరికతాభివృద్ధికి మూల మగునట్లు చేసి శాంతికి నిలయ మగునట్లు చేయవలయు నన్న నిరక్షరాస్యులైనకర్షకులకు, కార్మికులకు విద్య గఱపవలయును. కావున వయోజనవిద్య భారతదేశ నాగరికతకు 'జీవగఱ్ఱ' యని చక్కగ నొక్కి వక్కాణింపక తప్పదుగదా!

ఏదేశమైన అంతర్జాతీయరంగమున తలమానికము వంటిదై యుండుటకు, ఆదేశము సారస్వతముగను, సాంస్కృతికముగను, వైజ్ఞానికముగను, ఆర్థికమును అభివృద్ధి చెందవలెను. అపుడే ఆదేశము 'రామరాజ్య' మనందగును. పై జెప్పిన విషయముల కన్నిటికిని ఆధారభూతమైనది దేశమున 'అక్షరాస్యత'. కావున ప్రభుత్వము అక్షరాస్యులమయముగ జేయుటకు కంకణము కట్టుకొనవలయును. 'విద్యావిహీనః పశుః', అనిగదా! ఆర్యోక్తి;

సూర్యునితో లేచి, హలమును బట్టి, పొలమున కేగి, బలమును బలి యిచ్చి, కర్షకులు, మఱియు కార్మికులు అస్తమయమునకు తమతమ నెలవులకు జేరుకొందురు. కావున వారలకు విద్య గరపవలయు నన్న రాత్రియే సరియైన సమయము. పాఠశాల, కళాశాల విద్యార్థులను రాత్రిసమయమున ఒక్కగంట వ్యవధి జేసికొని, విద్యాగంధ మెరుంగనివారికి విద్యాభిక్ష నొసంగవలయును. సమాజమున గురుస్థానమునకు తుల్య మగునట్టిది వేరొండు లేదు. 'గురుర్బ్రహ్మాగురుర్విష్ణుః' అనిగదా ప్రాచీన శిష్యఘోష!.కనుక ప్రతిపల్లెయందును వయోజనవిద్య వ్యాప్తి గావింపవలెను.

విద్యాలయములయందు 'నిర్గంధకుసుమము'లగునిరక్షరాస్యులకు మాతృభాషలలో చదువుటయు, వ్రాయుటయు నేర్పవలెను. ఇందుమూలముగ పౌరహక్కును నియోగించుకార్యములలోను, రాజకీయవ్యవహారములలోను, ఆస్తిఅప్పువిషయములలోను వారతిజాగరూకులై యుందురు. ప్రపంచరంగమున వెలయు ప్రముఖనాటకపాత్రధారులును, రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక పరిస్థితులను వారలకు 'పండు ఒలిచిపెట్టినట్లు,' చక్కగ విప్పి చెప్పవలెను. ప్రభుత్వపరిస్థితులను, ఆశయములను, విశదీకరించవలెను. దీనంజేసి నిరక్షరాస్యులైననిరక్షరాస్యులు గంభీరోపన్యాసమునకు వశులై పోక, యుక్తాయుక్తవిచక్షణజ్ఞానులై మెలగుదురు. కావున ఆ నిరుపేదలు తగవులకై న్యాయస్థానముల కగువ్యయమును తప్పించుకొనవచ్చును. సుఖముగ జీవితనౌకను ప్రశాంత మగునదియందు నడిపింపవచ్చును.

అంతియ కాదు. నిరుద్యోగముచే నీరసించిననిరక్షరాస్యులకు వృత్తివిద్యల నేర్పవలయును. కావున వృత్తివిద్యాలయముల నేర్పరుపవలెను. నూలు వడకుట, బుట్టలు అల్లుట, తేనెటీగలను పెంచి తేనె తీయుట, పశువులను పెంచి పాలు, వెన్న, నెయ్యి వ్యాపారములు చేయుట, నారపని ఇత్యాది వృత్తివిద్యల నలవరింపజేయవలయును. ఇవన్నియు చిన్న విషయములుగ గన్పట్టునే గాని, యవి యార్థికానందమునకు తెన్ను జూపు ననువిషయమును మరువగూడదు.

ఇక ప్రభుత్వము, రేడియోల మూలమునను, చలనచిత్రముల మూలమునను, నీతిబోధకము లగువిషయములను గఱపి నిరక్షరాస్యుల సాహాయ్యమున నైతికాభివృద్ధి చేయవలయును.

ఇట్లు నైతికముగను, ఆర్థికముగను, సాంస్కృతికముగను, సాంఘికముగను దేశమును సర్వతోముఖాభివృద్ధి జేసిన 'సస్యశ్యామల రత్నగర్భ' యని వన్నెకెక్కిన పవిత్రభారతదేశము, శాంతికి నిలయమై, సర్వమానవసౌభ్రాతృత్వమునకు హేతుభూతమై భోగభాగ్యముల కాకరమై, లోకకల్యాణమున కాస్పద మగును.

అల్లసానివాని యల్లిక జిగిబిగి

by

C. LAKSHMANA REDDI, I. B.A.

మనుజుల హృదయములు రుచులు కోరికలు భిన్నములు. ఇవి కాలము ననుసరించి మాఱుచునే యుండును. ఈ సత్య మభిమానకవుల ప్రస్తావనకుఁ గూడ వర్తించును.

ఇంతకు నా యభిమానమును చూఱగొన్న వా డాంధ్ర కవితాపితామహుడు, మనుచరిత్రకర్త, అల్లసాని పెద్దన.

ఆంధ్రకవితాఝురి కే మహాపురుషుడు శ్రీకారము చుట్టెనో కాని యది జనించినది మొదలు నేటివఱకు కొన్నిచోట్ల కృష్ణమ్మవలె నుఱుకలు వేయుచు, మఱికొన్ని చోట్ల గోదావరీమతల్లి వలె గంభీరముగ గదలుచు, గుణగ్రహణైక పారీణుల హృదయములలో నమృత మొలికించుచు ప్రవహించుచునే యున్నది. ఈ ఝురీ గమనములో వీణాగీతికలు వినిపించుచునే యుండును. వేణునాదములు వీనులకు విందు కావించుచునే యుండును. రస తరంగములు నృత్యము సల్పుచునే యుండును. మనుచరిత్ర మీసరిద్గమనమునుండి యుద్భవించినదే!

ఈ ప్రబంధమును దలచినంతనే మనస్స్మృతిపథములో ప్రప్రథమమున మెఱయువారు వరూధినీప్రవరులు. కవి తన బహుముఖ వైదుషిని బ్రదర్శించుట కను వగు కథనే యెన్నుకొన్నాడు. ఉత్తమగాథ నెన్నుకొనుట మహాకవి కుండవలసిన ప్రధానలక్షణములలో నొకటి!

అరుణాస్పదపుర వర్ణనతో కథ ప్రారంభమైనది. ప్రవరాఖ్యు డరుణాస్పదపురవాసి. అతడు మకరాంక శశాంక మనోజ్ఞమూర్తి. వివిధాధ్వర నిర్మల ధర్మకర్మ దీక్షాపరతంత్రుడు. అనారతాధ్యాపన తత్పరుండు- అలేఖ్యతనూ విలాసుడు.—వర్ణనలో నుత్తరకథా సంవిధానవిస్ఫూర్తి భావములు గలవు.

వేవురు వచ్చిరేని వండ నలయనిసోమిదమ్మ సహధర్మచారిణి కాగా, నత డభ్యాగతసేవాపరతంత్రుడై తీర్థసంవాసుల కెదురేగి తెచ్చి సద్భక్తి నాతిథ్య మిచ్చి వారివలన తీర్థమాహాత్మ్యముల దెలిసికొనుచుండెను. ఇట్లుండ నొకనా డాతని గృహము నౌషధసిద్ధు డొకడు పావనము సేసినాడు. విప్రు డాయోగీంద్రు నిష్టమృష్టాన్నకలన సంతృప్తు జేసి 'ఏయే దేశములన్ వసించితిరి, మీ రేయేగిరుల్ చూచినా రాయా చోటులఁగల్గు వింతల మహాత్మా! నా కెఱింగింపవే' యని కుతూహలమున బ్రశ్నించెను.

అందుల కాపరదేశి, 'ఈశ్వర సత్కృప గల్గిన పాదలేప ప్రభావంబునం జేసి పవమానమానస తిరస్కారిత్వరాహంకృతితో పటీరాచల పశ్చిమాచల హిమాచల పూర్వదిశాచనంబుల జరించితి' నని తీర్థయాత్రలవలన ధన్యాత్మగా చేయగోరిన గృహపతి పదయుగళి కొకపసరు రాచెను. తుహినభూధర శృంగశ్యామల కోమల కానన హేమాఢ్య దరీఝరీ నిరీక్షాపేక్ష గలభూమిసురుడు శీతశైలమున కరిగినాడు. ప్రథమాశ్వాసమంత మయినది.

ఈ కావ్యములోని రసవత్తర భాగముల కెల్ల తలమానిక మైనది ద్వితీయాశ్వాసపు గవితయే!

అవ్విప్రుడు హిమాచలదృశ్యముల తిలకింప దొడగినాడు. నిడుద పెన్నెఱిగుంపు జడగట్ట సగరు ముమ్మనుమండు తపము సైకొనినచోటును కాంచినాడు. పుచ్చడీకతనంబు పోబెట్టి గిరికన్య పతి గొల్వ నాయాసపడిన చోటును కనినాడు. తపసి యిల్లాండ్ర చెలువంబు దలచి తలచి మున్ను ముచ్చిచ్చును విరాళి గొన్నచోటును దర్శించినాడు. నలినీబాంధవ భానుతప్త రవికాంత స్యంది నీహారకందళీ చూత్కారపరంపరలు పయిపయిన్ మధ్యాహ్నమున్ దెల్పినవి.

ప్రవరుడు మదిలో 'ఈనగ మహత్త్వ మెన్న బ్రహ్మకునైన తలమే! నే నియ్యెడం గలచోద్యంబుల ఱేపు కన్గొనియెద నే డేగద' నని యనుకొన్నాడు. నీహారవారి బెరసి కరగిపోయిన పాదలేప విషయము నత డెఱుగడు.

పురమున కేగ సమకట్టినాడు. చరణద్వంద్వము రాలేదు. యోచించినాడు. పరిస్థితి యవగత మయినది. 'హా! దైవమా! సిద్ధాపదేశమున నన్నీ ఘోర వనప్రదేశమునకు దెచ్చితివా? తుహినాద్రి యెచ్చట? అరుణాస్పదపుర మెచ్చట? దైవము నను చేల! ఔషధమహత్త్వము నెఱిగిన నేను మాయాద్వారకల కేగక యిటకు రా నేల? బుద్ధిజాడ్యజనితోన్మాదుడను. నిముసము కాననిచో నూ రెల్ల నరయుజనకు డెంత దుఃఖించునో! మనసులో వర్తించుకులకాంత యెంత విలపించునో! నిత్యంబులైన కృత్యముల బాపి, దైవంబ! ; కినుక నిట్లు పారవైచితే మిన్నులు వడ్డచోట'!—ఇప్పట్టున ప్రవరునిపై సానుభూతి చూపనిపాఠకు డరుదు.

ఇట్లింతసేపు దుఃఖించినను నేమి లాభము? ఇలు సేరు నుపాయం బరయవలయును. అడుగులు కదల్చినాడు. పిక శారికాకీర కేకి భృంగ సారసధ్వని తనలోని చంద్రకాంత తరులు ప్రతిశబ్దమీన గంధర్వ యక్షగాన ఘూర్ణిత మగు నొక్కకోన కనుపట్టినది. కనుగొని యది మున్యాశ్రమముగ నుండ నోపు నని, చెంగట కేగి పూవుందీవెల నొప్పు నొక భవనంబును గాంచి, దాని జేర నేగెడువేళ నొక మారుత మొలసినది.

ఆ మృగమదసౌరభవిభవ
ద్విగుణితఘనసారసాంద్రవీటీగంధ
స్థగితేతరపరిమళమై
మగువపొలుపు దెలుపు... మారుతము...'

తెలుంగు పువుదోటలలో నిరతము వీచుచునే యుండును.

ఆ పరిమళముకతన నచ్చోటు జనాన్వితమని చేరబోయి కనెను. ఎవరిని? విద్యుల్లతావిగ్రహ, శతపత్రేక్షణ, చంచరీకచికుర, చంద్రాస్య, చక్రస్తని, నతనాభిని యైన యొక నారీశిరోరత్నమును. అన్నిలింపాబ్జముఖి యమలమణిమయ నిజమందిరాంగణస్థ తరుణసహకార మూలవితర్ది మీద శీతలానిల మొలయ నాసీనయై, తతనితంబాభోగధవళాంశుకములోని యంగదట్టపుకావి రంగువలన శశికాంతమణిపీఠి జాజువారగా, కాయలు తుంగకుచపాళి నత్తమిల్లగా, క్రమకరపంకరుహరత్న కటకఝుణఝుణ ధ్వనిస్ఫూర్తి తాళమానములు గొలుపగా నింపు దళుకొత్త వీణ వాయింపుచుండినది. అల్లసాని వాని వర్ణనల నేవి తప్పించుకొన్నను, తతనితంబములు, ఉత్తుంగకుచములు మాత్రము ధరించక తప్పవు. ఇంతయేల? నలువరాణి ఘనమైన 'రారాపుచనుదోయి,' కడకు వీరరుద్రగజరాట్ శుద్ధాంతముగ్ధాంగనలు గూడ నీకవిదృష్టిపథమును దాటి పోలేదు.

అధరామరుడు నలకూబరసన్నిభుడు. ఆమె కనుగొన్న సురగరుడోరగ నరఖేచర కిన్నర సిద్ధసాధ్య చారణ విద్యాధర గంధర్వకుమారుల చక్కదనంబున గెలువజాలినవాడు. అందుకే యతని నబ్బురపాటుతోడ నయనాంబుజముల్ వికసింప, గుబ్బమెఱుంగు చన్గవ గగుర్పొడువన్ మదిలోన కోరికల్ గుబ్బటిలంగ జూచినది. లేచి కుచంబులుం దురుము లేనడు మల్లలనాడ నయ్యెడం బూచిన యొక్కపోక నునుబోదియం జేరి విలోకనప్రభావీచికలం బరపినది. తరువాత నించుక సంకోచము కల్గినది. అట్టి సుందరుని గన్నందుకు మోదంబు నొందినది. కోర్కులు జనించినవి.

ఆ పంకజముఖికి శరీరమున పులకలంకురితములైనవి. అవి సామాన్యపుం బులకలా! కావు! ఆవిష్కృత మీనాంకానలసూచకధూమాంకురములు.

'నేరకేటియసల్ దెచ్చి నీరజాప్తు
సానఁ బట్టినరాపాడి చల్లి మెదిపి
పదను సుధ నిడి చేసెనో పద్మభవుడు
వీనిఁ గాకున్న కలదె యీమేనికాంతి...'

అని యామె యక్కజంపడినది. ప్రవరుని లోకోత్తర సౌందర్యము వరూధిని హృదయముపై నెంతటి గాఢముద్ర వైచినదో యీ వర్ణన స్పష్టపఱచినది.

అయ్యచ్చర యంఘ్రికటకంబులు మోయ నడ్డంబు నిల్చినది. ప్రవరుడు విభ్రాంతుడైనాడు.

'ఎవ్వతె వీవు భీతహరిణే
క్షణ యొంటిఁ జరించె దోట లే
కివ్వనభూమి భూసురుడ నే
బ్రవరాఖ్యుడ ద్రోవ తప్పితిం
గ్రొవ్వున నిన్నగాగ్రమునకుం
జనుదెంచి పురంబు జేర నిం
కెవ్విధి గాంతు దెల్పఁ గదవే
తెరువెద్ది శుభంబు నీకగున్.'

మిన్నులు వడ్డచోట పారవైవ బడినవాడు. కనబడిన యచ్చరతో నింతకంటె మఱే యేరీతిని భాషించి యుండినను సరిపోవునది కాదు. అల్లసానివాడు నిక్కముగ 'చతురవచోనిధి.'

వరూధిని యే మన్నది? తనకనుగవ మెఱుగు లుబ్బ తాటంకములుం జనుగవయు నడుకగ సెలవి వాఱ నవ్వి

'ఇంతలు కన్నులుండ దెరు
వెవ్వరి వేడెదు భూసురేంద్ర! యే
కాంతమునందు నున్న జవరాండ్ర
నెపం బిడి పల్కరించులా
గింతియ కాక నీ వెఱుగవే
మును వచ్చినత్రోవచొప్పు నీ
కింత భయంబు లే కడుగ
నెల్లిద మైతిమి మాట లేటికిన్.'

అని నర్మగర్భంబుగా బలికి, 'రహిపుట్ట జంత్రగాత్రముల రాల్ గరగించువిమలగాంధర్వంబు మావిద్య, మత్కాంతార సంతానములు నభోవాహినీలహరీశీతల గంధవాహ పరిఖేలన్మంజరీ సౌరభగ్రహణేందిందిర తుల్యంబులు. భూసుర కైతవకుసుమశరాసన! కైకొమ్మా సేదదేఱి యాతిథ్యంబున్? అని భావమును మఱికొంత తేటపఱచినది.

'పోవలయు నింటికి. ఇప్పుడేను రాకుండ నొకండు వచ్చి మఱి యొండునె? భక్తియ చాలు. తల్లీ! మీక సాధ్యముల్ కానము గాన యే నిలు సేరుట కుపాయంబు దెల్పుము' - ప్రవరుని పల్కులు.

భావము నెఱుగని యతనివర్తన లేతన వ్యానసీమను తోపజేసినది. ఇట్లనుటచే ప్రవరుడు శృంగారస్వరూపము నెఱుగనివా డనుట కాదు. కూరిమి సోమిదమ్మ శృంగార వీథుల నన్నింటిని గాకున్నను కొన్నింటి నైనను చూపి యుండును.

'ఎక్కడియూరు కాల్ నిలువ
కింటికి బోయెద నంచు బల్కె దీ
వక్కట! మీకుటీరనిల
యంబులకున్ సరి రాక పోయెనే
యిక్కడి రత్నకందరము
లిక్కడి యీలవలీనికుంజముల్.'

నిక్కము దాచి లాభము లే దనుకొన్నది. 'ధరణీసుర నందన నీపయిం జిక్కె మనంబు నాకు'

ప్రవరుడు వచించినాడు—'వ్రతులై దినముల గడ పెడు విప్రుల గామింప జనునే! మది విచారము వలదే? నేడు నే నిలు సేరకుండిన సమస్తధర్మములు తూలును.'

భావమును బాహిర మొనర్చినను కికురించినాడు. వద నంబున విన్నబా టొదవినది. 'ఓ భావజరూప! ఆవైదిక కర్మనిష్ఠలకు ఫలము మాకవుగిళ్ళ సుఖించుటే కదా! వెన్నవలె కరంగునలివేణుల గౌగిట జేర్చు భాగ్యము లెన్ని భవంబులకు కల్గును?

ఏకపత్నీవ్రతునికి కినుక గలిగినది. 'నీ వన్నయర్థ మెల్ల కాముకు డైనవానికి సరిపోవును. అకాము డిది గణింపడు. ఇంతకు నీ వెఱిగి యుండినచో నగరమార్గమును జూపి పుణ్యమున బొమ్ము.

అప్పలుకులకు వరూథిని యులికిపడినది. పతిత వన తరుకుసుమకేసరంబుల రాల్చునెపంబున పయ్యెద విదిల్చి చక్క సవరించుచు, యంతంతం బొలయుచెలులం దల చూపక యుండ జంకెన వారించుచు నిటు లన్నది. 'ఎందే డెందము కందళించురహిచే నేకాగ్రతన్, ఆయింపే పర బ్రహ్మము, ఆనందో బ్రహ్మ యటన్న ప్రాజదువు నంత ర్బుద్ధి నూహింపుమా!'

వివిధాధ్వర నిర్మలధర్మకర్మ దీక్షా పరతంత్రునికి సిగ్గుతోబాటు వెగటును బొడమినది. వైదికనిష్ఠ పరా కాష్ఠ నందుకొన్నది. నిస్పృహత చెల్వు నొక్కచిఱునవ్వు నవ్వి యనినాడు '— కామశాస్త్రోపాధ్యాయివి నా వ చించెదవు. తర్కము లేల? ఒడల్ తిరమే! చెప్పకు మిట్టి తుచ్ఛసుఖముల్ మీసాలపై తేనియల్.'

సంకోచము వీడి హృదయము నెఱిఁగించినది. కొంత తడవు వాదించినది. నిరసించినాడు. హృదయాబ్జము జల్లనినది. మోము వెల్లనైనది. గద్గదిక వొడమినది మాట లేకపోయినది. వనిత తనంత తా వలచి వచ్చిన చుల్కన గాదె యేరికిన్!

నిర్జరవధూరత్నము వెతలం బెట్టకు మింక నన్నని అనునయాలాపాతి దీనాస్య యై, నీవీబంధ మూడ, రయోద్ధతి నూర్పుల్ నిగుడ, వడిన్ విరులు చింద, కొప్పు వీడి తనూలలత తోడ్తో బులకింపగా, ప్రవరునిపై బడినది. ప్రాంచద్భూషణబాహుమూలరుచితో పాలిండ్లు పొంగార పై యంచుల్ మోవగ కౌగలించినది. అధరం బాసిం చినది.

ఆ ప్రతిసుకు చక్కలిగింతలు!!!

బ్రాహ్మణుడు 'శ్రీహరీ!' యంచు ఓరమో మిడి తదీ యాంసద్వయం బంటి పొమ్మంచు త్రోచినాడు. కలంచునే సతులమాయల్ ధీరచిత్తంబులన్.

త్రోపు వడినందున ఘనలజ్జాపరవశ యైనది. అతికరు ణముగా కన్నుగవన్ ధవళరుచులు కావిగొన నేడ్చి విప్ర కుమారు జూచి యలమటతో 'కృపారహితాత్మక! నీవు త్రోవ నిచ్చోట భవన్నఖాంకురము సోకె కను గొను' మంచు—చూపినది.

'దయావిహీనతం జేసిన పుణ్యము ఫలము నెందునా? భూతదయార్ద్రబుద్ధి లేని నీచదు వేల? మేనక చుట్టరికము జేసిన గాధిపట్టికి కులములో వన్నె తక్కువ యాయెనా? అహల్యాజారు డైనజంభాసురారిని సురలు రాజ్య మేల నీయలేదా?

ఆమె యింత సెప్పినను మనవాడు కిక్కురు మన్నవాడు కాడు. అవ్వనజగంధి మేని జవ్వాదిపసన్ గదంబించునొడ లును బహుశుద్ధిగ గడిగికొన్నాడు. గార్హపత్యవహ్నిని సంస్తుతించి యిలు సేరినాడు.

మనుచరిత్రమందలి మనోరమ వృత్తాంతము, యిందీవ రాక్షుని చరిత మొదలుగాగల తరువాతి కథాక్రమము గూడ తత్తదుచితరీతుల నలరారుచు మిక్కిలి మనో హరముగ నున్నది.

అల్లసానివాడు వరూథినీ ప్రవరుల సంభాషణా వైచి త్రిలో, యనుక్షణ సంభవ వర్ణనలో, కవితాశిల్పమును మూర్తీభవింప జేసినాడు. భారతీదేవి చిరకాలము కన్న కలలను సజీవములుగ జేసినాడు. ఎడనెడ నుచితరీతిని వేదాంతసూక్తుల గ్రుచ్చి శఠకోపయతి శిష్యు డనిపించు కొన్నాడు. ప్రప్రథమప్రబంధకర్త యయ్యు సుకవినిక రముచే సెహబా సనిపించుకొని తదనంతరకవితావాహి నికి మార్గదర్శకు డైనాడు. పెద్దన కవనమే కవనము! పెద్దనవలె కవి సెప్పిన పెద్దనవలె!! పెరవారలు ఎద్దులు, మొద్దులు గ్రద్ద లగుదురు కానీ పెద్దన లగుదురా!!!

తత్ఫలితముగ కోకటగ్రామాద్య నేకాగ్రహారముల బహుమతి వడసినాడు. కృష్ణరాయల స్వహస్తముచేత గండపెండెరము దొడిగించుకొని, తన పల్లకి నెత్తించు కొన్నాడు. ఇట్లుండియు నత డస్వతంత్రుడు కాడు. మను

జాధిపతితో 'ఊరక కృతుల్ రచియింపు మటన్న సాధ్యము కా' దన్న ఘనుడు !

మన మెఱిగినంతవఱ కీతని వ్యక్తిగతజీవితములో గూడ నపశ్రుతులు కానరావు. ఈయన రాయలతో వేటలకు, యుద్ధములకు బోయినధీరుడు. రాయమరణానంతరము గూడ 'జీవచ్ఛవంబ నగుచు బ్రదుకుచున్నాడ' నన్నకృతజ్ఞుడు: విజయనగరముపై దాడి సలిపిన యరిరాజును 'తెరచి నిలుసొచ్చుకుక్కై' యని నోరికొలది దూఱినయభిమానపరుడు. ఇంతియ కాదు. ఇరుకేల దాన మొనర్చిన దానకర్ణుడు. కొమ్ములు తిరిగినకవిచక్రవర్తి.

ఇట్టి సత్కవికంటె సుస్వభావుడు, భాగ్యశాలి మఱొక్కడు లేడన్నచో 'తప్పేమి? యొప్పే' యగును.

పితామహుని వాక్కులు
శిరీషకుసుమపేశలసుధామయోక్తులు
కడ లేనియమృతంపు నడబావిసిరులు.

వరూధినీ ప్రవరాఖ్యుల నెపమున
విద్యుల్లత లై, జిగిబిగిరుచు లై
కవితామోహిని నటనామాధురి
సరిత్తు లై ప్రవహించెను మదిలో
ఓ! అల్లసానివాడా!

ముద్దు లొలుకు నీ పద్దెపునడలను
భావోత్కర్షణ వొంపుసొంపులకు
వన్నెలు దిద్దినభాషారీతిని
తలచి తలచి మది పులకింపగ నిత్తును
నా నమస్సు లివిగోరా?

—By M. S. Swaminathan, P. U. C. Group-A.

भारत में शिक्षात्मक क्रांति

by

M. SURENDRANATH I B. A. BRANCH IV.

लोकतंत्र का ध्येय व्यक्ति का विकास करना है। जब तक लोकतंत्रात्मक समाज के लाखों बच्चे शिक्षा की सुविधा से वंचित रहेंगे और अधिकांश लोग अपढ़ रहेंगे, तब तक वह समाज प्रभावपूर्ण नहीं हो सकता । अगर लोग अपनी परिस्थितियों तथा समस्याओं को भी समझने में असमर्थ हों तो अभिव्यक्ति और उपासना की स्वतंत्रता और मतदान तथा देश की नीतियां निर्धारित करने का अधिकार बिल्कुल व्यर्थ है।

लोकतंत्रात्मक समाज के लोग अपने आधारभूत अधिकारों का ठीक तरह से उपयोग तभी कर सकते हैं जब वे पढ़े - लिखे हों और मिलकर विचार तथा निर्णय कर सकें । इस दृष्टि से शिक्षा की व्यवस्था अत्यंत आवश्यक तथा अनिवार्य है । पश्चिमी देशों के समान ही भारत को भी निःशुल्क तथा अनिवार्य शिक्षा की प्रणाली अपना कर शिक्षात्मक क्रान्ति के प्रथम चरण में प्रवेश करना होगा ।

दूसरी पंचवर्षीय योजना के अंत तक भी हम संविधान के निर्देश का पालन नहीं कर पाएंगे। दूसरी योजना के अंत तक हम ६ से ११ साल तक की उम्र के केवल ६२·७ प्रतिशत तथा ११ से १४ साल तक की उम्र के सिर्फ २२·९ प्रतिशत बच्चों को स्कूली शिक्षा की सुविधा दे सकेंगे। संविधान के निर्देश का पालन करने का दायित्व सरकार पर है । प्रारम्भिक शिक्षा की प्रगति की यह धीमी रफ्तार उसके लिए बड़ी चिन्ता की बात है। इस मामले में स्थानीय सामुदायिक प्रयत्न करने चाहिए और हमारे देशवासियों को शिक्षा विकास के कार्यक्रमों से सम्बद्ध रहना चाहिए । फिर भी प्रारम्भिक शिक्षा के विकास की अंतिम जिम्मेदारी सरकार की ही है, जिसमें केन्द्रीय तथा राज्य सरकारें दोनों आ जाती हैं। संविधान के निर्देश का पालन करने के लिए उन्हें अपने वित्तीय साधनों को जोड़ कर सम्मिलित रूप से कार्रवाई करनी चाहिए ।

स्थानीय निकाय या राज्य सरकारें, अपने सीमित साधनों से प्रारम्भिक शिक्षा का वांछित विस्तार नहीं कर सकतीं। कुछ सरकारें पहले ही अपने पूरे बजट की २० प्रतिशत से भी अधिक रकम शिक्षा पर खर्च कर रही हैं । नए स्कूल खोलने के लिए करों के जरिए और धन प्राप्त करने में उन्हें अवश्य ही बहुत कठिनाई होगी । इसके अलावा, कुछ राज्य आर्थिक दृष्टि से पिछड़े हुए हैं और उनके पास आमदनी बढ़ाने के लिए पर्याप्त प्राकृतिक साधन भी नहीं है। विभिन्न राज्यों में आर्थिक साधनों के अंतर होने के कारण उनके शिक्षा के स्तरों में भी वैसा ही अंतर रखना किसी भी हालत में उचित नहीं माना जा सकता । इसलिए संविधान के निर्देश के समान अवसर प्रदान करने का दायित्व केन्द्रीय सरकार को अपने ऊपर लेना होगा।

सरकार के सम्मुख एक और जटिल समस्या यह है कि हमारी शिक्षा - संस्थाओं में भाषाओं का क्या स्थान होना चाहिए । उचित दृष्टिकोण से कार्य करने से ही इस समस्या का समाधान हो सकता है। अब यह सामान्य तौर पर स्वीकार किया जा चुका है कि मातृभाषा या प्रादेशिक भाषा ही शिक्षा का माध्यम होनी चाहिए। सभी राज्यों ने अपने यहाँ प्रारम्भिक

या माध्यमिक शिक्षा के स्कूलों में मातृभाषा या प्रादेशिक भाषा को शिक्षा का माध्यम बना दिया है। इस मामले में सभी एकमत हैं।

हिन्दी और अंग्रेजी के संबंध में लोगों के मत एक से नहीं है। हिन्दी को राज्यभाषा स्वीकार करने का कारण यह नहीं है कि वह अन्य भारतीय भाषाओं से अधिक प्राचीन या समृद्ध है, बल्कि इसलिए कि अधिकांश देशवासी इसे बोलते और समझते हैं। हमें एक ऐसी भाषा का चुनाव करना है, जो न केवल सरकारी कामकाज में प्रयोग में आए बल्कि जो विभिन्न भाषा - भाषियों के बीच लिखा-पढ़ी और बोलचाल का माध्यम बने।

सर्वसाधारण के लिए शिक्षा का विस्तार होने पर विभिन्न भाषा-भाषी लोगों में परस्पर बोलचाल और लिखा-पढ़ी बढ़ेगी। लोकतंत्रात्मक संस्कृति के विकास केलिए लोगों में सामाजिक सम्पर्क होना अत्यंत आवश्यक है। विभिन्न भाषा-भाषी लोग एक दूसरे से अलग-अलग नहीं रह सकते। आपसी व्यवहार की एक ऐसी भाषा अवश्य होनी चाहिए जिसे सब समझ सकें।

अंग्रेजी भाषा इस आवश्यकता की पूर्ति नहीं कर सकती। बहुत कम लोग अंग्रेजी जानते हैं और उसमें काम कर सकते हैं। लोक-तंत्रात्मक समाज में सरकार के कामों तथा सांस्कृतिक विकास में लोगों का अधिक दखल रहता है। इसलिए यह जरूरी है कि यह कार्य ऐसी भाषा में हो, जिसे सब लोग समझें। इस दृष्टि से हम इसी निष्कर्ष पर पहुँचे हैं कि भारत में सभी बच्चों को हिन्दी पढ़ाई जानी चाहिए। इससे राष्ट्रीय एकता में बहुत वृद्धि होगी।

अंग्रेजी को माध्यमिक स्कूलों में कायम रखने के जोरदार कारण ये हैं:

(१) अंग्रेजी अब केवल एक देश की भाषा नहीं है। अब यह अंतरराष्ट्रीय भाषा बनती जा रही है। अपनी समृद्ध सांस्कृतिक विरासत और परम्पराओं के कारण भारत को अंतरराष्ट्रीय मामलों में बहुत कार्य करने हैं। विश्व-समाज तथा मानवीय सभ्यता के विकास में हम अंग्रेजी भाषा के माध्यम से ही योग दे सकते हैं।

(२) वैज्ञानिक तथा औद्योगिक साहित्य की दृष्टि से भी अंग्रेजी बहुत समृद्ध भाषा है। भारत में अपनी राष्ट्रीय प्रगति करने के लिए तथा देशवासियों के रहन-सहन का स्तर ऊँचा उठाने के लिए विज्ञान तथा औद्योगिक उन्नति का सहारा लेने का निश्चय किया है। हिन्दी या अन्य प्रादेशिक भाषाओं में इन विषयों पर जो साहित्य है, वह बिलकुल नगण्य-सा है। इसके लिए अंग्रेजी भाषा का ज्ञान आवश्यक है।

हाई स्कूल छोडने के समय तक विद्यार्थी को तीन भाषाओं - प्रादेशिक भाषा हिन्दी और अंग्रेजी का ज्ञान हो जाना चाहिए। जिन विद्यार्थियों की मातृ-भाषा हिन्दी है, उन्हें कोई दूसरी भारतीय भाषा सीखनी चाहिए। कई बार यह कहा जाता है कि अन्य विषयों के साथ-साथ तीन भाषाओं के अध्ययन से बच्चे पर पढ़ाई का बोझ बढ़ जायगा। यह डर है, क्योंकि हमारे सामने ऐसे कई देशों के उदाहरण मौजूद है, जहाँ माध्यमिक कक्षा में बच्चों को तीन भाषाएं सीखनी पड़ती हैं। जो भी हो, हमारे जैसे समाज के लिए तीन भाषाओं का ज्ञान आवश्यक है ताकि हम देश की विभिन्न परिस्तिथियों को भली-भाँति समझ सकें और देश की उन्नति में योग दे सकें।

अनुशासन

by

M. LALCHAND JAIN P.U.C. GR. E.

संसार में अनुशासन की सबसे ज्यादा महत्ता है। अगर हम संसार के तटस्थ होकर देखें तो मालूम होगा कि जिस देश में अनुशासन की महत्ता अधिक है वही देश आगे बढ़ा हुआ है। क्योंकि अनुशासन के बिना हम कोई भी कार्य नहीं कर सकते। भारत में अनुशासन की महत्ता कम है। इसी के कारण हम लोग अधिक उन्नति नहीं कर पाये हैं।

विद्यार्थी की पढ़ाई अनुशासन से ही चालू होनी चाहिए। अगर वह यह पाठ सीख लेता ह, तो दूसरे कार्य भी आसानी से कर सकता है। अनुवाशन वह कसौटी है, जिसके बिना मनुष्य पशु के समान है। विद्या, विवेक आदि मनुष्य के गुण हैं लेकिन इनके साथ साथ अगर अनुशासन न हो तो वे सब व्यर्थ हैं।

बहुत कडे अनुशासन का उदाहरण तो सेना में मिलता है। सिपाहियों को अनुशासन का पालन बहुत कड़े ढंग से करना पड़ता है। अगर उनमें अनुशासन न हो तो वह सेना बेकर हो जाती है।

मानव मंगल एवं मानव विकास का ध्यान करके बनाए गये आचरण के नियमों का पालन ही अनुशासन है। जीवन के प्रत्येक क्षेत्र में अनुशासन की आवश्यकता है। कुटुम्ब के प्रेम पूर्व तथा सुचारु-संचालन के लिए भी अनुशासन बहुत आवश्यक है। परिवार के प्रत्येक सदस्य का यह कर्तव्य है कि वह गृहस्वामी की आज्ञाओं का पालन करे। यदि ऐसा नहीं होता तो परिवार में शांति नहीं रह सकती। घर में ही बच्चों को यथार्थ अनुशासन की शिक्षा मिलनी चाहिए।

समाज एवं सभ्यता के विकास के लिए अनुशासन नितान्त अपेक्षित है। असत्यवस्था में भी मनुष्य अपने समुदाय के नियमों का पालन करता है। किसी भी संस्था के लिए अनुशासन की आवश्यकता है।

मनुष्य सामाजिक प्राणी है। समाज में रहकर वह अपने को अभिन्न करता है। उसे कुछ सिद्धान्तों को मानकर ही चलना पड़ेगा। सच बात तो यह है कि अनुशासन ही चरित्र की आधार शिला है। अनुशासन के बिना मनुष्य जीवन में कोई महत्वपूर्ण कार्य नहीं कर सकता। अतएव आरम्भ से ही अनुशासन का अभ्यास करना चाहिए। इसके लिए अपनी मनोवृत्तियों, अभिलाषाओं भावनाओं आदि पर बड़े कठोर नियन्त्रण की आवश्यकता होती है।

Old Students' Corner:

నమోవాకము

by

O. ANANDARAM

భారతావనియంతట బహువిధముల
శ్రేష్ఠతమ మని ప్రఖ్యాతి సెంది వివిధ
విద్యలకు నిలయ మ్మయి వెలయుచుండు
త్యాగరాయ కళాశాల యవని నెమ్మి!

అసమానమై పుణ్య మతిశయిల్లుచు నుండు
వాగ్ఝరీరవములు వఱలుచుండు
నవరసభరిత మాకవనంబు విలసిల్లు
కర్తృత్వగరిమతో ఖ్యాతి సెంది
జటిల మావిజ్ఞానశాస్త్రమం దత్యంత
కౌశల మార్జించి ఘనతతోడ
పాండితీపటిమతో పరిఢవిల్లుచు నొప్పు
పరిశోధనాప్రభావమ్ము మీఱి

యలరునాచార్యులఁ గలిగి వెలయుచుండు
నవని నలనాఁటినాలంద యౌర యిచట
వెలసెనా యనువిభ్రాంతి వెగడుకొనిరె
వేడ్క మీఱంగఁ గాంచినవిబుధు లకును!

విద్వాంసు డైనను బ్రియముగా మితముగా
చాతురితో పల్కు సాగుచుండు
గుణరాశి దీపితగురుమానసుండు నై
రాజిలు నెంతయు రాణ మిగుల
జిల్గుపసందుల వెల్గు సులలితక
వన మల్లు ప్రావీణ్యఫణితి మీఱ
నేర్పుమై దొసగుల నెమకి సూచించి పి
దప ద్రో[illegible]పును ధీరు డతడు

పండితోత్తమహృత్పద్మభానుమూర్తి
సహజమార్దవసౌశీల్యసాహితులను
నలరు నాచార్యషణ్ముఖు డహరహమును
బోలుపు మిగుల బ్రసాదించి ప్రోచుచుండు!

మార్దవంబున హాస్యమాధురి మాటాడి
కౌతుక మొనరించుఘను డతండు
ఎప్పుడు మెప్పించు నింపుగఁ బల్కుచు
మర్యాదభరితు డౌమాన్యు డతడు
అకలంకచరితచే నలరారుచు నతుల
సమ్మోద మొనరించుసరసు డతడు
అలరించు శ్రోతల నాంగ్లమున దన య
సామాన్యవాగ్విలాసమున నతడు

సాత్వికస్వరూపుండు విస్పష్టకోపి
యాత డాచార్యశ్రీరాము డనవరతము
వైవిధ్యముల గృషి యొనర్చ వేడ్కతోడ
వాణి విహరించు నిచటను వాసి గాఁగ!

కలువలజోడు సేయు తెలిగన్నుల
చల్లనిచూపు లెంతయుఁ
కలకలనాదము ల్వెలుగు
కమ్మని వాదరహాసచంద్రికల్
జిలుగుపసందు వెన్నెలలఁ జిందు
ప్రసన్నత నీదు వాక్కులుఁ
చెలువుగ నొప్పు నెంతయు
విశాలము లౌభవదీయభావముల్.

98605
N57.7.36 & 37

విద్య—విత్తము

by

A. MURALIMOHANA RAO.

తే. ధనము వచ్చును పోవును దానికొఱకు, నేడ్చినను రాదు నవ్విన నెగిరి పోదు
కాలమునుబట్టి భాగ్యంబు కల్గుచుండుఁ, గాన కాలంబు బండిచక్రంబుఁ బోలు.

తే. ధనముకొఱ కాశ పడరాదు ధరణియందు, ధనము కలవాఁడు గొప్పంచు ధరణియందు
మానవులు విలోకింతురు మనమునందు, విత్తమునకన్న విద్యయే వేయిరెట్లు.

తే. విద్య నార్జించుటవలన పేరు గాంచ, వచ్చు నున్నతస్థితిఁ బొంద వలను పడును
కాని విత్తముచే నేమి కలుగు మేలు?, దొంగ లెప్పుడో దానిని దోచుకొంద్రు.

Edited and Published by M. K. Shanmugam, M.A., L.T., Sir Theagaraya College, Madras-21.
and Printed by G. Bhavanarayana at the Weldun Press, 146, T. H. Road, Madras-21.